# ప్రాథమిక పాఠశాల విద్యార్థుల

# ప్రత్యామ్నాయ విద్యా కాలెండరు

## రెండవ భాగం

జాతీయ విద్యాపరిశోధన మరియు శిక్షణా సంస్థ

రమేశ్ పోఖ్రియాల్ 'నిశాంక్'

గౌరవ మంత్రివర్యులు
మానవ వనరుల అభివృద్ధి శాఖ
భారత ప్రభుత్వం



## సందేశం

ప్రస్తుతం భారతదేశంతో సహా ప్రపంచంలోని అనేక దేశాలు కోవిడ్ 19 వ్యాప్తిని ధైర్యంగా ఎదుర్కొంటున్నాయి. ఈ వైరస్ వ్యాప్తిని నివారించడానికి మన ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రస్తుతం ఇళ్ళల్లోనే ఉంటున్నారు. ఆన్‌లైన్ వనరుల ద్వారా ఇంటిలో కూడా విద్యార్థుల అభ్యసనాన్ని కొనసాగించడానికి మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అనేక ప్రయత్నాలు చేసింది. తరగతి వారీగా ఎలక్ట్రానిక్ వనరులు, ఎలక్ట్రానిక్ పాఠ్యపుస్తకాలు, వివిధ ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం ద్వారా అందుబాటులోకి తెచ్చాయి. ఉదా : e - పాఠశాల, NROER SWAYAM, దీక్ష. తద్వారా ఉన్నత తరగతుల విద్యార్థులు స్వీయ అభ్యసనం ద్వారా, ప్రాథమిక స్థాయి విద్యార్థులు వారి ఉపాధ్యాయుల, తల్లిదండ్రుల మార్గదర్శకత్వంలో నేర్చుకోగలరు. ఈ దృష్ట్యా మన పాఠశాల విద్యార్థుల కొరకు విద్యా విషయ కాలెండరును అభివృద్ధి చేయుటకు అంకురార్పణ చేయడమైనది. ఈ కాలెండరును అనుసరించి అన్ని తరగతుల విద్యార్థులు వారి పాఠశాలలు పునఃప్రారంభమయ్యే వరకు అందుబాటులో ఉన్న సాంకేతిక వనరులు, సామాజిక మధ్యమాల ద్వారా క్రమపద్ధతిలో పాఠశాల విద్యను ఉపాధ్యాయుల సహాయంతో ఇంటిలోనే పొందగలరు. ప్రాథమిక, ప్రాథమికోన్నత స్థాయి విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలతో కృత్యాలు చేయించుటకు చరవాణి, సంక్షిప్త సందేశాలు, రేడియో, దూరదర్శని మరియు సామాజిక మాధ్యమాల ద్వారా ఉపాధ్యాయుల నుండి మార్గదర్శకత్వం పొందుతారు. ఈ కృత్యాలన్నీ వారి పాఠ్యాంశాలు, అభ్యసన ఫలితాలకు సంబంధించినవి. ఉపాధ్యాయులు చరవాణి, సామాజిక మాధ్యమాల ద్వారా విద్యార్థులతో సంబంధం ఏర్పరచుకుని వారికి మార్గనిర్దేశం చేయగలరు. ఈ కాలెండరు రాష్ట్ర అవసరాలకు తగినట్లు మార్పులు చేసుకొనుటకు అనువుగా జాతీయ విద్యా పరిశోధనా శిక్షణా సంస్థచే అభివృద్ధి చేయబడింది.

అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు దీనిని అమలు పరుస్తాయనీ, పాఠశాల విద్యార్థుల అభ్యసనానికి కొత్త పద్ధతిని అందిస్తాయని ఆశిస్తున్నాం. ఈ కష్టకాలంలో మన ఉపాధ్యాయులు విద్యార్థుల ఒత్తిడిని, ఆందోళనలను తగ్గించడం మాత్రమే కాక వారి తల్లిదండ్రులు ఇంటిలో సృష్టించిన అనుకూల అభ్యసన వాతావరణంలో ఆసక్తిగా నేర్చుకొనుటకు, ప్రేరణ కలిగించుటలో కూడా విజయవంతం అవుతారని మరింత ఆశాభావంతో ఉన్నాము. అన్ని రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాలు దీనిని అమలుపరుస్తాయనీ, పాఠశాల విద్యార్థుల అభ్యసనానికి కొత్త పద్ధతిని అందిస్తాయనీ ఆశిస్తున్నాం.

(Ramesh Pokhriyal 'Nishank')

सबको शिक्षा, अच्छी शिक्षा

Room No. 3, 'C' Wing, 3rd Floor, Shastri Bhavan, New Delhi-110 115
Phone : 91-11-23782387, 23782698, Fax : 91-11-23382365
E-mail : minister.hrd@gov.in

# ముందుమాట

గ్లోబల్ మహమ్మారిగా ప్రకటింపబడిన ఈ కోవిడ్-19ను సమాజంలో వ్యాపింపచేయకుండా ఉండుటకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ఇంటిలోనే ఉండిపోవలసి వచ్చింది. ఈ పరిస్థితిలో పిల్లలు రకరకాల ఆసక్తికర కృత్యాల ద్వారా ఇంటిలోనే ఉండి నేర్చుకునే బహుళ ప్రత్యామ్నాయ అభ్యసన మార్గాలను అందించడం మన బాధ్యత. ప్రస్తుతం ఉన్న వాతావరణంలో పిల్లలు ఒత్తిడికి గురికాకుండా వారిని ఏదో ఒక పనిలో నిమగ్న మయేటట్లు చేయడం మాత్రమే కాక వారు పై తరగతిలో అభ్యసనం కొనసాగించ గలిగే టట్లు చూడడం కూడా ముఖ్యం. ఈ సందర్భంగా జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ పాఠశాలలోని అన్ని దశలకు ఒక ప్రత్యామ్నాయ కాలెండరును అభివృద్ధి చేసింది.

తొలుత ఈ కాలెండరు నాలుగు వారాలకు తయారుచేయబడింది. దీనిని తరువాత మరింత విస్తరింపచేయవచ్చు. ఈ కాలెండరులో ఇతివృత్తాలు/అంశాలు ప్రణాళికలోని విషయాంశాలనుండి సేకరించబడి వాటిని అభ్యసన ఫలితాలలో ముడి పెట్టబడ్డాయి. ఈ అభ్యసన ఫలితాల ఆధారంగా ఆసక్తికరమైన కృత్యాలను నిర్వహించుటకు మార్గదర్శకాలు అబివృద్ధి చేయబడ్డాయి. వాస్తవానికి ఎక్కువమంది ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు ఇళ్ళలో సాధారణ చరవాణిలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందరు ఉపాధ్యాయులకు, విద్యార్థులకు వర్చువల్ తరగతిగది సౌకర్యం లేదు. దీనిని దృష్టిలో ఉంచుకుని ఎక్కువ కృత్యాలు తల్లిదండ్రులు గానీ, విద్యార్థులు గానీ వారి ఉపాధ్యాయులతో ఫోన్‌లో మాట్లాడి స్వంతగా నిర్వహించుకోగలిగేటట్లు రూపొందించబడ్డాయి. ఈ కాలెండరులో ఇవ్వబడిన కృత్యాలు నిర్వహించుటకు ఉపాధ్యాయులు తల్లిదండ్రులను సాధారణ చరవాణి నుండి అంతర్జాల సహిత వివిధ సాంకేతిక సాధనాల వరకు దేనినైనా ఉపయోగించి సంప్రదించవచ్చు.

ప్రస్తుత పరిస్థితిలోని ఒత్తిడి, ఆందోళనలను తగ్గించుటకు ఈ కాలెండరులో సాధారణ మార్గదర్శకాలు, విషయ ప్రత్యేక కృత్యాలు మాత్రమే కాక వివిధ సాంకేతిక సాధనాలు, సామాజిక మాధ్యమ సాధనాలు మరియు వ్యూహాలు ఉపయోగించుట గురించిన సమాచారం వివరణాత్మకంగా ఇవ్వబడింది. కళావిద్య, శారీరక మరియు ఆరోగ్య విద్యకు సంబంధించిన కృత్యాల మీద కూడా మార్గదర్శకత్వం ఇవ్వబడింది. పాఠ్యపుస్తకాలతో పాటు వివిధ అభ్యసన వనరులను సూచించడమైనది.

ఈ కాలెండరు అనువైనది మరియు సూచనాత్మకమైనది. ఉపాధ్యాయుడు వారియొక్క రాష్ట్ర, కేంద్రపాలిత ప్రాంతాల పరిస్థితులను, అవసరాలను దృష్టిలో ఉంచుకుని దీనిని అమలు పరచవచ్చు. ఈ కాలెండరు జాతీయ విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ యొక్క వివిధ విభాగాల అధ్యాపకులచే (NIE, CIET, PSSCIVE మరియు ఐదు RIE లు) ఆన్‌లైన్ వేదికలైన వాట్సప్, గూగుల్ హ్యాంగ్ అవుట్, జూమ్ మొదలైన వాటిని చర్చ, సమాచారం సేకరించుటకు ఉపయోగించి అభివృద్ధి చేయబడింది. వీరి కృషి ప్రశంసనీయమైనది.

ఈ కాలెండరును అమలుపరచుటకు రాష్ట్రవిద్యా పరిశోధన శిక్షణా సంస్థ మరియు విద్యాశాఖ వారు, జిల్లా విద్యా శిక్షణా సంస్థ అధ్యాపకులు, పాఠశాల ప్రధానాధికారులచే బృందాలు ఏర్పరచాలి. వీరు చరవాణి, ఇతర అందుబాటులో ఉన్న సాంకేతిక సాధనాలు, సామాజిక మాధ్యమాలు ఉపయోగించి నిరంతరంగా సహాయ సహకారాలు అందించాలి.

ఈ కాలెండరు విద్యార్థులకు ఇంటివద్దే అభ్యసన వాతావరణాన్ని సృష్టించుటకు ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సహాయకారి కాగలదని ఆశిస్తున్నాను. దీని వలన వారు అర్థవంతంగా, ఆహ్లాదకరంగా నేర్చుకొనగలరు.

ఈ కాలెండరును మరింత అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారుల సలహాలు, సూచనలు ఆహ్వానిస్తున్నాం. సలహాలు, సూచనలు director.ncert.@nic.in మరియు cgncert2019@gmail.com. కు పంపగలరు.

న్యూఢిల్లీ
ఏప్రిల్ 2020.

హృషికేశ్ సేనాపతి
సంచాలకులు
జాతీయ విద్యాపరిశోధన శిక్షణాసంస్థ

# కృతజ్ఞతలు

ఈ విద్యాకాలెండరును మెరుగుపరచుటకు మార్గదర్శకత్వం, మద్దతు మరియు సూచనలు అందించినందుకు శ్రీ అమిత్ ఖరే, SE&L మరియు MHRD ఉన్నత విద్య కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి శాఖామంత్రివర్యులు, MHRD శ్రీమతి అనితా కార్వాల్, చైర్ పర్సన్, సి బి ఎస్ ఇ, శ్రీ రాకేష్ సన్వాల్, అదనపు కార్యదర్శి, MHRD, శ్రీమతి LS చాంగ్సన్, సంయుక్త కార్యదర్శి, MHRD, శ్రీ R.C. మీనా, సంయుక్త కార్యదర్శి, MHRD, శ్రీ సంతోష్ మాల్, కమిషనర్, కేంద్రియ విద్యాలయ సంఘటన్, శ్రీ బిశ్వజిత్ కుమార్ సింగ్, కమిషనర్, నవోదయ విద్యాలయ సమితి, ప్రొఫెసర్ చంద్ర భూషణ్ శర్మ, చైర్మన్, NIOS వార్లకు జాతీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ కృతజ్ఞతలు తెలియచేస్తుంది.

జాయింట్ డైరెక్టరు, CIET, జాయింట్ డైరెక్టరు, PSSCIVE, ఐదు RIE ల ప్రిన్సిపల్స్‌కు దాని అనుబంధ NIE విభాగాల అధిపతులు అనగా ప్రాథమిక విద్యా విభాగం, ఉపాధ్యాయ విద్యా విభాగం, ఎడ్యుకేషనల్ సైకాలజీ అండ్ ఫౌండేషన్స్ ఆఫ్ ఎడ్యుకేషన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఇన్ ఆర్ట్స్ మరియు ఈస్తటిక్స్, డీన్ (విద్యావిషయక)లకు ఈ సంస్థ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియచేస్తుంది. వీరి సమన్వయం, సహకారం వలననే ఈ పని పూర్తిచేయబడింది.

కవరు పేజీ మరియు లేఅవుట్ డిజైన్ స్టాక్ఎసార్ట్‌మెంట్, కాపీ హోల్డర్ లకు ధన్యవాదాలు. ముద్రణా విభాగం అధిపతులకు, వారి బృందానికి ఎడిటింగ్ మరియు డిజైనింగ్ చేసి ఈ కాలెండరుకు తుది ఆకారాన్ని ఇచ్చినందుకు కృతజ్ఞతలు.

# ముందుమాట



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2019-20 విద్యాసంవత్సరం నుండి మంచి సంస్కరణలతో విద్యాకార్యక్రమం ప్రారంభించబడినది. పిల్లలకు మంచి విద్య అందించడానికి ఆధునిక సాంకేతికతతో కూడిన వనరులను పాఠశాలలకు అందించి ఉత్తమ ఫలితాలు సాధించడం, అమ్మఒడి పథకం, నాడు - నేడు పథకం ద్వారా పాఠశాల మౌలిక వసతుల అభివృద్ధి, జగనన్న విద్యాకానుక పథకం వంటివి ప్రవేశపెట్టడం ద్వారా పిల్లలకు బడిపట్ల ఆసక్తి కలిగించడం, మంచి ప్రమాణాలతో విద్యాకార్యక్రమాలు రూపొందించుకోవాలని మంచి ప్రణాళికలు రూపొందించి అమలుపరుస్తున్నాం. 2020-21 విద్యాసంవత్సరానికి మంచి ఆహ్వానం పలుకుతూ విద్యాకార్యక్రమాలు ప్రారంభించాలని అనుకొని ప్రణాళికలు రచించాం.

దురదృష్టవశాత్తు కోవిడ్ - 19 భూతం ప్రపంచంలో అన్ని దేశాలకు విస్తరించి ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్తం చేసింది. పాఠశాలలకు పిల్లలను పంపించలేని, పిల్లలు పరీక్షలు రాయలేని, నిర్వహించలేని పరిస్థితిలోకి మనల్ని నెట్టింది. తరగతులు నిర్వహించలేని పరిస్థితుల్లో రాష్ట్రం మొత్తం విద్యాసంస్థలు ఉన్నాయి. ఇటువంటి సంకట స్థితిలో కూడా కోవిడ్ - 19 వ్యాప్తిని అరికడుతూ పిల్లలకు విద్యనేర్పవలసిన ఆవశ్యకత మనపైన ఉన్నది. అందుకోసమని "విద్యావారధి" కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి దూరదర్శన్ ద్వారా ప్రతీ తరగతి పిల్లలకు రోజుకు ఒక విషయంలో ఒక గంట పాఠాలు బోధించడం జరుగుతున్నది. తరగతిలో పాఠాలు నేర్చుకొనుటకు సంసిద్ధులను చేయడం జరుగుతున్నది. కానీ పిల్లలందరికీ ఇళ్ళలో టీ.వి. లాప్‌టాప్, స్మార్ట్ ఫోన్ సౌకర్యాలు లేవు. చాలా మంది సాధారణ చరవాణి మాత్రమే కలిగి ఉన్నారు. అటువంటి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులే ఫోన్‌చేసి పిల్లలు ఇంటిదగ్గరే స్వంతంగా విద్య నేర్చుకునేటట్లు చేయాలని NCERT వారి మార్గదర్శకాలను అనుసరిస్తూ ఒక నాలుగు వారాలపాటు పిల్లలు ఇంటిదగ్గర చదువుకొనుటకు ప్రత్యామ్నాయ విద్యాకేలండరును సమగ్రశిక్షా, ఆంధ్రప్రదేశ్, SIEMAT మరియు ఎస్.సి.ఇ.ఆర్.టి వారు రూపొందించడం జరిగింది.

వీటిలో కృత్యాలు పిల్లలు ఇంటివద్ద తల్లిదండ్రులు, పెద్దల సహకారంతో గానీ, ఉపాధ్యాయులకు ఫోన్‌చేసి అడిగి తెలుసుకొని చేయుటకు వీలుగా తయారుచేయబడ్డాయి. సాధారణ చరవాణితో పాటు ఎక్కువ వసతులున్న, యూట్యూబ్, వాట్సప్, ఇన్‌స్టాగ్రామ్ వంటి అంతర్జాల సేవలు అందుబాటులో గల పిల్లలు కూడా వీటిని వినియోగించుకోవచ్చును.

వివిధ సాంకేతిక వనరులను ఎలా ఉపయోగించుకోవాలనే వ్యూహాలనుకూడా ఇందులో పొందుపరచడం జరిగినది. భాష, గణితం, పరిసరాల విజ్ఞానం తో పాటుగా కళావిద్య, ఆరోగ్య వ్యాయామ విద్యలను కూడా ఈ ప్రణాళికలో కృత్యాలు రూపొందించి మార్గదర్శకత్వం చేయబడింది.

పిల్లలు సొంతంగా, పెద్దవారి సహకారంతో, ఉపాధ్యాయుల సూచనలతో కృత్యాలు ఎలా నిర్వహించాలనే అనుకూల వంతమైన క్యాలెండరు ఇది. ముందుగా నాలుగు వారాల ప్రణాళిక దీనితో ఇవ్వడమైనది.

దీనిని పిల్లలందరూ వినియోగించుకొని మంచి ఫలితాలు పొందుతారని, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు వారికి సరైన మార్గదర్శకత్వాన్ని ఇస్తారనీ కోరడమైనది. పిల్లలు అర్థవంతంగా, ఆహ్లాదవంతంగా, ఆనందంగా నేర్చుకొనుటకు తగిన సహాయసహకారాలు అందించగలరు.

అమరావతి

తేది :

**ఆదిమూలపు సురేశ్**

విద్యా శాఖ మంత్రి, ఆంధ్రప్రదేశ్.

## ముందుమాట



ప్రస్తుతం కోవిడ్ మహమ్మారి మన రాష్ట్రాన్ని కబళిస్తోంది. పాఠశాలలు మూతపడేలా చేసింది. పిల్లలను విద్యాకార్యక్రమాలకు కొంతవరకు దూరం చేసింది. ఈ పరిస్థితిలో తల్లిదండ్రులు ఒక ప్రక్క కోవిడ్ – 19 నుండి తమను తాము, తమ పిల్లలను రక్షించుకుంటునే తమ పిల్లలు చదువులో వెనుకబడకూడదు అనే ఆలోచనలో ఉన్నారు. అందుకొరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పిల్లలందరూ వారి ఇంటి వద్దనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహకారంతో వారికి అందుబాటులో గల ఏదైనా సామాజిక మాధ్యమాల ద్వారా చదువు నేర్వాలని ప్రభుత్వం సంకల్పించింది. విద్యావారధి లాంటి కార్యక్రమం. దీక్షా మొబైల్ అప్లికేషన్ ద్వారా విషయాలు తెలుసుకోవడం; ఎలక్ట్రానిక్ పరికరాలు స్మార్ట్‌ఫోన్‌లో యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, మొదలైన యాప్స్ ద్వారా తగిన వనరులు ఉంచింది. ఎపెక్స్ ద్వారా కూడా e నాలెడ్జ్‌ని పంచుతోంది. కానీ ఇటువంటి వనరులు గ్రామీణ, పట్టణ నిరుపేద కుటుంబీకులకు అందుబాటులో ఉండక పోవచ్చు. వారికి ఒక బేసిక్ మొబైల్ మాత్రమే అందుబాటులో ఉండవచ్చు.

అటువంటి పిల్లలకోసం కేంద్రమానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ మార్గదర్శకాలతో సమగ్రశిక్షా – ఆంధ్రప్రదేశ్ వారు ఒక నాలుగు వారాల పాటు పిల్లలు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సహాయసహకారాలతో ఇంటివద్దనే వారి స్థాయికి తగిన కృత్యాలను వారి సబ్జక్టులైన తెలుగు, గణితం, పరిసరాల విజ్ఞానం, ఆంగ్లంలో చేయుటకు వీలుగా ప్రత్యామ్నాయ విద్యాకేలండరు రూపొందించడం జరిగినది. ఉపాధ్యాయులు పిల్లలకు చరవాణిలో ఎస్ఎమ్ఎస్ ద్వారా గానీ, నేరుగా మాట్లాడడం ద్వారాగానీ మార్గదర్శకాలు ఇవ్వవచ్చు.

ఈ ప్రత్యామ్నాయ క్యాలెండరులో ఈ నాలుగు విషయాలతో పాటు ఆరోగ్య వ్యాయామ విద్యకు సంబంధించిన కృత్యములు ఎలా నిర్వహించాలో మార్గదర్శకత్వం చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఉపాధ్యాయులందరూ ఈ అంశాలను పిల్లలకు వారి తల్లిదండ్రులకు తెలియజేసి ఈ ప్రత్యామ్నాయ విద్యా విషయక క్యాలెండరులో ఉన్న అంశాలన్ని పిల్లలు ఇంటివద్దనే నిర్వహించేలా తగిన సూచనలు ఇవ్వాలనీ, వారి ఆరోగ్యం కాపాడు కుంటూ చదువుకునే అవకాశం పిల్లలకు కలిగించేలా ఉపాధ్యాయులు కృషిచేస్తారనీ, ఒత్తిడిలేని విద్యను ఇంటిదగ్గరే నేర్చుకొనుటకు సందేహం లేదు కానీ, అవకాశాలు కల్పిస్తారని కోరుకుంటూ ...

**బుడితి రాజశేఖర్,** ఐ.ఎ.ఎస్.

ప్రిన్సిపల్ సెక్రటరీ, పాఠశాల విద్యా శాఖ, ఆంధ్రప్రదేశ్.

# ముందుమాట

పాఠశాల కేవలం చదువుచెప్పే కేంద్రంగా  మాత్రమే కాకుండా ఒక విద్యార్థి జీవన ప్రయాణంలో వుండవలసిన మానవతా వాదం, విలువలు, క్రమశిక్షణ, సామాజిక స్పృహ మరియు పర్యావరణ రక్షణ నేర్పి వారిని సంపూర్ణ మానవునిగా తీర్చి దిద్దడంలో ముఖ్య భూమిక పోషిస్తుంది . కరోన అనే మహమ్మారి వలన ప్రపంచ దేశాల విద్యా ,వైద్య, సామాజిక మరియు ఆర్థిక వ్యవస్థలన్నీ చిన్నా భిన్నం అవడం మనం గమనిస్తూ వున్నాము . కరోనా నియంత్రణలో భాగంగా గత నాలుగు నెలలుగా ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలన్నీ మూసి వేయబడ్డాయి. వేగంగా వ్యాపిస్తూ భయపెడుతున్న కరోనా వలన పాఠశాలలు తెరవడంలో అందరూ సందిగ్ధంలో వున్నారు. ఈ నాలుగు నెలల విరామంలో ఆట పాటలతో ఆనందంగా గడిపిన విద్యార్థులను తిరిగి చదువుపై దృష్టి కేంద్రీకరించేలా చేయడం కష్టమైన పని. కానీ ఇంకా నిర్లక్ష్యం చేస్తే అది వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపెడుతుంది.

విద్యార్థుల భవిష్యత్తుకు ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా చూడటమే తమ కర్తవ్య బాధ్యత గా భావించిన మన ప్రభుత్వం, విద్యా వ్యవస్థలో వినూత్న విధానాలు అవలంభిస్తోంది . ఇది డిజిటల్ యుగం. ఇది ఈ తరం వారికి ఒక సువర్ణ అవకాశం. పిల్లలు తమ ఇంటి వద్దనే అభ్యసించే అవకాశం ప్రభుత్వం ఆన్ లైన్ తరగతుల ద్వారా అందిస్తోంది. వారి వయస్సు, తరగతి, నేపథ్యం ఇత్యాది విషయాలను దృష్టిలో వుంచుకుని, వారిలో కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే విధంగా ప్రణాళికను, మార్గ దర్శకాలను రూపొందించడం జరిగింది.

ఒక దేశ భవిష్యత్తు తరగతి గోడల మధ్య నిర్మించబడుతుంది అనడంలో సందేహం లేదు, కానీ ఈ కరోన మహమ్మారి నేపథ్యంలో, సరైన ప్రణాళిక తో విద్యార్థి ఉజ్వల భవిష్యత్తుకు వారి ఇంటి వద్దనే అవకాశం కల్పించే లక్ష్యంతో రూపొందించిన ఈ కార్యక్రమాన్ని ఒక సామాజిక బాధ్యతగానెంచి  ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు కృషి చేయాలని ఆశిస్తున్నాను.

**కె. వెట్రిసెల్వి ఐ.ఎ.ఎస్.**

ఆంగ్ల మాధ్యమ, ప్రత్యేక అధికారిణి, పాఠశాల విద్య, ఆంధ్రప్రదేశ్.

# ముందుమాట

విద్య ఒక సామాజిక అవసరం కాక విద్యార్థి తను కలల కన్న గమ్యాన్ని చేరడంలో ఉపయోగపడే సాధనం. ఆ దిశలో విద్యార్థిని ప్రేరేపించడం, దిశా నిర్దేశం చేయడం ప్రభుత్వం మరియు పాఠశాలల బాధ్యత. విద్యార్థి సంక్షేమం కోసం రూపొందించిన ప్రభుత్వ పథకాలను ఫలవంతమయ్యేలా చూడటం ఉపాధ్యాయుల బాధ్యత. విద్యార్థి సమగ్ర వికాసాభివృద్ధికి పాఠశాల అన్నది కేంద్ర బిందువు.

ప్రస్తుతం ప్రపంచాన్ని అల్లకల్లోలం చేసున్న కరోన వైరస్ వల్ల తీవ్ర ప్రభావానికి లోనై న రంగాలలో విద్యా రంగం అతి ప్రధాన మైనది . పాఠశాలల మూసివేత వల్ల అభ్యసనం కుంటుపడి, ఒక తరం నష్టపోయే దుష్పరిణామాలు ఎదుర్కొనే పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సంక్షోభాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనే వ్యూహాల్లో భాగంగా, పిల్లలకు తమ ఇంటి వద్దే విద్యను అభ్యసించే విధంగా కార్యక్రమాలను రూపొందించింది మన ప్రభుత్వం.

ప్రస్తుత సాంకేతిక సాధనాలను సరైన విధంగా ఉపయోగిస్తూ, పిల్లల మనో వికాసానికి అనుగుణంగా ఆన్ లైన్ తరగతుల నిర్వహణపై అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలు కృషి చేస్తున్నాయి. అందులో భాగంగా విద్యార్థుల స్థాయికి తగ్గ పాఠ్యాంశాల ఎంపిక, బోధనా విధానం, మూల్యాంకనం తదితర అంశాలపై ప్రణాళిక ను రూపొందించడం జరిగింది.

ఈ ప్రణాళికలకు అనుగుణంగా ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు సమిష్టిగా పిల్లలను అభ్యసన కార్యక్రమాల దిశగా ప్రేరేపిస్తూ, వారి బంగారు భవిష్యత్తుకు ఎలాంటి నష్టం మరియు కష్టం ఎదురవ్వకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటారని ఆశిస్తున్నాను మన భావి తరాన్ని కరోన వైరస్ వల్ల ఏర్పడ్డ ఇలాంటిక్లిష్టమైన పరిస్థితులనుండి రక్షించడం మన బాధ్యత అని గుర్తు చేస్తూ .....

డా. **బి. ప్రతాప్‌రెడ్డి** ఎమ్.ఎ., బి.ఇడి., పిహెచ్.డి.

సంచాలకులు, రాష్ట్ర విద్యాపరిశోధనా శిక్షణా సంస్థ, ఆంధ్రప్రదేశ్.

# అనువాదకులు

## ప్రాథమిక విద్య - ప్రాథమిక స్థాయి

**శ్రీమతి టి. ఎల్. శైలజ** (మార్గదర్శకాలు)
జి.ప.ఉ.పాఠశాల, మద్దూరు,
కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా.

**శ్రీ జి. శ్రీనివాసరావు** (గణితం)
జి.ప.ఉ.పాఠశాల, చెన్నూరు,
పెదన మండలం, కృష్ణాజిల్లా

**శ్రీ యెన్ సంపత్ కృష్ణ** (తెలుగు)
జి.ప.ఉ.పాఠశాల, ఒట్టూరు,
నెల్లూరు జిల్లా

**శ్రీమతి వి. శారదా దేవి,** (పరిసరాల విజ్ఞానం)
జి.ప.ఉ.పాఠశాల, నారాకోడూరు,
చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.

**శ్రీమతి టి. విజయలక్ష్మి** (కళావిద్య, ఆరోగ్య మరియు వ్యాయామవిద్య)
మం.ప.ప్రా.పాఠశాల (హెచ్.డబ్ల్యూ),
వీరుల పాడు, కృష్ణాజిల్లా

**శ్రీ బి. కోటేశ్వర రావు** (కళావిద్య, ఆరోగ్య మరియు వ్యాయామవిద్య)
జి.ప.ఉ.పాఠశాల (హెచ్.డబ్ల్యూ),
మంతెన, కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా.

## ప్రాథమిక విద్య - ద్వితీయ భాగం

**శ్రీమతి టి. ఎల్. శైలజ** (మార్గదర్శకాలు)
జి.ప.ఉ.పాఠశాల, మద్దూరు,
కంకిపాడు మండలం, కృష్ణాజిల్లా.

**శ్రీ పి.వి.ఎన్.గణేష్** (గణితం)
జి.ప.ఉ.పాఠశాల, పరిమెళ్ళ, పెంటపాడు
పెంటపాడు మండలం, ప.గో.జిల్లా

**శ్రీమతి డా.బి. మధుమతి** (తెలుగు)
జి.ప.ఉ.పాఠశాల, నారాకోడూరు,
చేబ్రోలు మండలం, గుంటూరు జిల్లా.

**శ్రీమతి యెన్.కుసుమ** (పరిసరాల విజ్ఞానం)
జి.డి.ఇ.టి. పురపాలక ప్రాథమిక పాఠశాల, విజయవాడ.

**శ్రీ కె.శ్రీదేవి** (కళావిద్య, ఆరోగ్య మరియు వ్యాయామవిద్య)
జి.ప.ఉ.పాఠశాల, వీరవల్లి, కృష్ణాజిల్లా

## సమన్వయం

**డా॥ ఎస్. ప్రసాదరావు**
లెక్చరర్ ఇన్ ఎడ్యుకేసన్ పాలసీ అండ్ ప్లానింగ్,
సీమాట్, ఎస్.ఎస్.ఎ.

**డా॥ వి. సతీష్‌రెడ్డి**
లెక్చరర్ ఇన్ ఎడ్యుకేసన్ మేనేజ్‌మెంట్
సీమాట్, ఎస్.ఎస్.ఎ.

## గౌరవ సలహాదారులు

**డా॥ వి. చినవీరభద్రుడు ఐ.ఎ.ఎస్.**
కమీషనర్, పాఠశాల విద్య, అమరావతి,
ఆంధ్రప్రదేశ్.

**కె. వెట్రిసెల్వి ఐ.ఎ.ఎస్.**
ఆంగ్ల మాధ్యమ, ప్రత్యేక అధికారిణి, పాఠశాల విద్య,
ఆంధ్రప్రదేశ్.

# విషయ సూచిక


| | |
|---|---|
| పరిచయ వాక్యాలు | 3-9 |
| ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన కొరకు వార్షికప్రణాళిక (నాలుగు వారాలకు) | |
| అమలుకు సాధారణ మార్గదర్శకాలు | 10-17 |
| విషయాల వారీ వారపు విద్యాకాలెండరు | 18 |
| **1వ తరగతి** | |
| గణితం | 19-26 |
| ఆంగ్లం | 27-28 |
| తెలుగు | 29-31 |
| ఉర్దూ | 32-33 |
| **2వ తరగతి** | |
| గణితం | 34-39 |
| ఆంగ్లం | 40-41 |
| తెలుగు | 42-44 |
| ఉర్దూ | 45-46 |
| **3వ తరగతి** | |
| గణితం | 47-54 |
| ఆంగ్లం | 55-56 |
| హిందీ | 57-58 |
| ఉర్దూ | 59-60 |
| పరిసరాల విజ్ఞానం | 61-62 |
| **4వ తరగతి** | |
| గణితం | 63-71 |
| ఆంగ్లం | 72-73 |
| హిందీ | 74-76 |
| ఉర్దూ | 77-78 |
| పరిసరాల విజ్ఞానం | 79-81 |

## 5వ తరగతి


| | |
|---|---|
| గణితం | 82-90 |
| ఆంగ్లం | 91-92 |
| హిందీ | 93-94 |
| ఉర్దూ | 95-96 |
| పరిసరాల విజ్ఞానం | 97-99 |
| ఆరోగ్య, శారీరక విద్య | 80-100 |
| (బాలలను ధృఢంగా, ఆరోగ్యంగా ఉంచుటకు) | |
| **కళావిద్య** | 101-128 |

ప్రాథమిక దశ – ఆరోగ్య–వ్యాయామ విద్య : (పిల్లలు ఆరోగ్యంగా, ధృడంగా ఉండే సమయం)

# ప్రాథమిక స్థాయి విద్యార్థుల కొరకు ప్రత్యమ్నాయ విద్యా కాలెండరు.

## ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పాఠశాల ప్రాధానాధికారులకు ఇంటి వద్దనే అధ్యయనం చేయుటకు మార్గదర్శకాలు

### పరిచయ వాక్యాలు

కోవిడ్ – 19 కారణంగా భారతదేశంతో సహా ప్రపంచం మొత్తం భారీ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం భారతదేశం, ప్రపంచంలోని చాలా నగరాలు మరియు రాష్ట్రాలు నిర్బంధంలో ఉన్నాయి. ఈ విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటూ వైద్య సంరక్షణ నిపుణులు, భద్రతా సిబ్బంది మరియు నిత్యావసర సేవల సిబ్బంది నిరంతరం పనిచేస్తున్నారు. పాఠశాలలు, విశ్వవిద్యాలయాలు మూసివేయబడ్డాయి. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తమ ఇళ్ళకే పరిమితమయ్యారు. ఇంతకు ముందెన్నడూ సంభవించని ఈ నిర్బంధంలో విద్యార్థులు ఇంటి వద్ద అర్థవంతమైన కార్యకలాపాలలో నిమగ్నమగుటకు ఉపాధ్యాయ అధ్యాపకులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పరిష్కార మార్గాలు కనుగొనాలి. మనం ఈ అంటువ్యాధి తీవ్రతను తగ్గించుటకు ప్రయత్నాలు చేస్తూ, విద్యార్థులు ఇంటివద్దనే అభ్యసనం కొనసాగించేటట్లు చేయవచ్చు. పిల్లల విద్యా రేఖ ఖచ్చితంగా అభివృద్ధి దశలోనే కొనసాగాలి.

ఇది ఎలా సాధ్యం ? ఈ ప్రశ్న ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల మనస్సులో పై స్థాయిలో ఉంది. వారి మొదటి ఆలోచన హోమ్ వర్క్ లేదా ఎసైన్‌మెంట్లు. ఇంటిపని యొక్క భావన విద్యార్థులు స్వంతంగా చేసేది అని. ఇది ఆనందకరమైన అభ్యాసనాన్ని కాకుండా పని పూర్తి చేయాలనే ఒత్తిడిని కలిగిస్తుంది. విద్యావేత్తలుగా చిన్న పిల్లలకు ఎక్కువ కాలం పాటు హోంవర్కు ఇవ్వడం సిఫార్సు చేయం. దీనికి ప్రత్యామ్నాయ పద్ధతులు ఆలోచించాలి.

ప్రస్తుతం పిల్లలు ఆహ్లాదకర, ఆసక్తికర మార్గాలలో ఇంటివద్దనే ఉండి విద్యను అభ్యసించడానికి వివిధ సాంకేతిక సాధనాలు, సామాజిక మాధ్యమాలు అందుబాటులో ఉన్నాయి. అయినప్పటికీ మీకోసం వీటికి ఒక రూపాన్ని ఇవ్వవలసిన అవసరం ఉంది. ఈ సాధనాలు వివిధ స్థాయిలలో వాటి ప్రాప్యతను, విషయ వైవిధ్యతను దృష్టిలో ఉంచుకొని NCERT ప్రాథమిక స్థాయి విద్యార్థుల అభ్యసన కొరకు వార ప్రణాళిక (నాలుగు వారాల)కు సాధారణ మార్గదర్శకాలను అభివృద్ధి చేసింది. ఇది చరవాణి లాగ అందరూ సాధారణంగా ఉపయోగించే సరళమైన పరికరం.

అదృష్టవశాత్తూ, దాదాపు ప్రతిఒక్కరూ చరవాణిని కలిగిఉన్నారు. అదనంగా చాలామంది వాటిని ఎస్.ఎమ్.ఎస్, వాట్సప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, టెలిగ్రాం, గూగుల్ మెయిల్, గూగుల్ హాంగ్ అవుట్ వంటి సామాజిక మాధ్యమాల కోసం ఉపయోగిస్తున్నారు. ఈ సాధనాలు మనం ఒకే సమయంలో ఒకరి కంటే ఎక్కువ మంది విద్యార్థుల, తల్లిదండ్రులతో మాట్లాడే అవకాసాన్ని కల్పిస్తాయి.

అయితే మనలో చాలామందికి చరవాణిలో అంతర్జాల సౌకర్యం లేకపోవచ్చు. పైన ఉదహరించిన సామాజిక మాధ్యమాలు ఉపయోగించ లేకపోవచ్చు. అలాంటి సందర్భంలో దీనికి పరిష్కారం చరవాణి నుండి సంక్షిప్త సమాచారాలు పంపడం, మాట్లాడడం, మరీ చిన్న పిల్లలైతే వారి తల్లిదండ్రుల సహాయంతో చేయవచ్చు.

ప్రాథమిక స్థాయి విద్యార్థులకు (1 నుండి 5 తరగతుల), వారి ఉపాధ్యాయులు ఉపయోగిస్తున్న సాధనాల లభ్యతను దృష్టిలో ఉంచుకుని వార ప్రణాళిక అభివృద్ధి చేయబడింది. ఈ ప్రణాళికలో సిలబస్ లేదా పాఠ్యపుస్తకం నుండి తీసుకున్న ఇతివృత్తం లేదా అధ్యాయం మీద చేయబడిన ఆసక్తికరమైన కృత్యాలు, సవాళ్ళు ఉంటాయి. మరి ముఖ్యంగా ఇది ఇతివృత్తాలను అభ్యసన ఫలితాలతో అనుసంధానిస్తుంది. ఈ కృత్యాలు సూచనప్రాయమైనవి. క్రమ పద్ధతిలో అనుసరించాల్సిన అవసరం లేదు. క్రమంతో సంబంధం లేకుండా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థుల ఆసక్తికి తగిన కృత్యాలు ఎంచుకోవచ్చు. ఒక కుటుంబంలోని పిల్లలు వివిధ తరగతుల్లో ఉండొచ్చు అయినా వారు వారి తోబుట్టువులతో కలసి ఒకే కృత్యంలో పాల్గొనవచ్చు. కృత్యాలు విభిన్న ప్రజ్ఞా స్థాయిలలో ఉంటే పెద్దపిల్లలు చిన్నవారికి మార్గనిర్దేశం చేయవచ్చు.

ఇతివృత్తాలను అభ్యసన ఫలితాలతో అనుసంధానించడం వల్ల ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు వారి పిల్లల అభ్యసన పురోగతిని అంచనా వేయడాన్ని సులభతరం చేస్తుంది. వివిధ పద్ధతుల ద్వారా వీటిని చేయవచ్చు. ఉదా. ప్రశ్నలు వేయడం, పరస్పర చర్చలను ప్రోత్సహించడం, అదే విధమైన మరొక కృత్యాన్ని సూచించడం, పిల్లల ఆసక్తి, కృత్యంలో పాల్గొనే విధానాన్ని పరిశీలించడం మొదలైనవి. అభ్యసన ఫలితాల ఆధారంగా ఉపాధ్యాయులు మరిన్ని ఇతివృత్తాలపై (అవసరమైతే) కృత్యాలను రూపొందించవచ్చు. ఇది విద్యార్థుల అభ్యసనంపై దృష్టి పెట్టుటకే కానీ విద్యార్థుల మార్కులు పరీక్షించుటకు కాదని పునరుద్ఘాటించడమైనది.

ఈ కృత్యాలతో పాటు ఎలక్ట్రానిక్ వనరుల లింకులు అందించడమైనది. విద్యార్థులు ఈ వనరులు ఉపయోగించుకోవడం సాధ్యం పడకపోతే ఉపాధ్యాయుడు. చరవాణి ద్వారా ఇతర వనరులైన డిక్షనరీ, అట్లాస్, వార్తాపత్రికలలోని ముఖ్యంశాలు, కథల పుస్తకాలను సూచించడం ద్వారా మార్గ నిర్దేశం చేయవచ్చు.

వాట్సప్, గూగుల్ హ్యాంగ్ అవుట్ మొదలగు సాధనాలు వాడేటట్లయితే, ఉపాధ్యాయులు ఆడియో లేదా వీడియో కాల్ ద్వారా విద్యార్థులందరితో చర్చించవచ్చు. ఈ సాధనాల ద్వారా ఉపాధ్యాయులు, విద్యార్థులకు జట్టు అభ్యసనం చేయుటకు మార్గనిర్దేశం చేయవచ్చు.

### వాట్సప్ గ్రూప్ కాల్

దీనిని ఉపయోగించుటకు మొదట తల్లిదండ్రులతో వాట్సప్ గ్రూప్‌ను తయారుచేయాలి. వారితో సంభాషించుటకు స్క్రీన్‌పై కుడిచేతి వైపు పైన ఉన్న ఫోన్ చిహ్నాన్ని నొక్కండి. అవతలి వ్యక్తి మీ ఫోన్ స్వీకరిస్తే, అప్పుడు సమూహాలను కలుపుటకు '+' చిహ్నాన్ని ఎంచుకోండి.

ఒక వేళ ఉపాధ్యాయులు చరవాణిని కాల్‌ను చేయుటకు, స్వీకరించుటకు, సందేశం ఇచ్చుటకు మాత్రమే ఉపయోగిస్తే ప్రతిరోజూ ప్రతి విద్యార్థితో, తల్లిదండ్రులతో సంప్రదించడం కష్టం కావచ్చు. ఉపాధ్యాయుడు దశలవారీగా విద్యార్థులతో, తల్లిదండ్రులతో మాట్లాడుటకు, వివరించుటకు, అంచనా వేయుటకు ఫోన్‌కాల్‌ను ఎంచుకోవచ్చు, దీనిని చిన్నసమూహాలకు చేయవచ్చని సూచించడమైనది. ఉదాహరణకు ఒక ఉపాధ్యాయురాలు మొదటి రోజు 15మంది తల్లిదండ్రుల వారి పిల్లల నుండి ఆశించిన పని గురించి వివరించగలదు. రెండవ రోజు ఆమె 15 మంది తల్లిదండ్రులకు 5 మందితో మాట్లాడి పిల్లల పురోగతిని నిర్ధారించవచ్చు. మిగిలిన పదిమంది పిల్లల పురోగతి మూడవ రోజు (5 గురు), 4వరోజు (5 గురు) నిర్ధారించవచ్చు. మిగిలిన పదిమంది తల్లిదండ్రులకు ఆశించిన పనిని గురించి వివరించవచ్చు. ఈ చక్రం ఇలా కొనసాగుతూ తరగతిలో ఉన్న 40 మంది విద్యార్థులకు 8 – 10 రోజులలో పూర్తి చేయవచ్చు. ఇదే విధంగా ఆమె ఇంకొక తరగతి విద్యార్థులకు కూడా చేయవచ్చు. ఉపాధ్యాయుడు అదే సమయంలో తల్లిదండ్రుల / విద్యార్థుల సమూహానికి సామూహిక సంక్షిప్త సమాచారాన్ని పంపవచ్చు. వాయిస్ / వీడియో రికార్డ్ చేసిన సందేశాలు కూడా పంపవచ్చు. తదనంతరం తల్లిదండ్రులు కూడా ఎస్.ఎమ్.ఎస్., వాయిస్ రికార్డెడ్ సందేశాల ద్వారా స్పందించగలరు. అందువలన ఇంటర్‌నెట్ అందుబాటులో లేని సమయంలో ఉపాధ్యాయుడు తల్లిదండ్రులకు విద్యార్థులకు అందుబాటులో ఉండుటకు సంక్షిప్త సమాచారాలు, వాయిస్ రికార్డెడ్ సందేశం అనేవి కొన్ని మార్గాలు.

అందుబాటులో ఉన్న వివిధ రకాల సామాజిక మాధ్యమాలను ఉపయోగించుటకు మార్గదర్శకాలు అనుబంధం – 1లో ఇవ్వబడ్డాయి.

## ఉపాధ్యాయులకు సూచనలు ః

- విద్యార్థులు తల్లిదండ్రులను ఫోన్ ద్వారా సంప్రదించి, సూచించిన కృత్యములు ఎంతవరకూ నిర్వహించబడ్డాయో అంచనా వేయవలసిందిగా ఉపాధ్యాయులకు సూచించడమైనది.
- విద్యార్థికి అంతర్జాల సదుపాయం లేని పక్షంలో ప్రతి కార్యాచరణనూ ఉపాధ్యాయులు ఫోన్ ద్వారా, సంక్షిప్త సమాచారం ద్వారా. వాయిస్ రికార్డెడ్ సందేశాల ద్వారా వివరించాలి. సదరు కార్యాచరణ ఫలవంతంగా నిర్వహించబడేలా ఉపాధ్యాయులు నిరంతరం పర్యవేక్షిస్తూవుండాలి.
- అంతర్జాలం లభ్యతను అనుసరించి వాట్సప్, ఫేస్ బుక్, గూగుల్ హ్యాంగ్ అవుట్, జీ మెయిల్, టెలిగ్రామ్ ల ద్వారా సంక్షిప్త వివరాలతో కూడిన మార్గదర్శకాలను ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు పంపవచ్చు.
- సూచించబడిన కృత్యాలు చేసితీరవలసిందేనని తల్లిదండ్రులు పిల్లలపై అవాంఛనీయ ఒత్తిడి తీసుకురాకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయులకు వుంది. దీనికి బదులుగా అభ్యసనకు అనుకూలమైన వాతావరణం సృష్టించాల్సిందిగా తల్లిదండ్రులకు సూచించాలి. ఉదాహరణకు, కథలు చెప్పడం ద్వారా, లేదా ఆటలు ఆడుకోవడానికి పిలవడం ద్వారా తల్లిదండ్రులు తాము కూడా ఆయా కృత్యాల నిర్వహణలో భాగస్వాములు కావడానికి ప్రయత్నించాలి.
- పూర్తి అభ్యసన ఫలితాలతో పాటు మార్గదర్శకాలలో కృత్యాలు వారాలవారీగా యివ్వబడ్డాయి. అభ్యసన ఫలితాలను సరళంగా, రేఖీయంగా విభజించకూడదు కాబట్టి, సాధ్యమైనచోట అభ్యసన వనరులను కూడా ప్రస్తావించడమైనది.
- అభ్యసనాఫలితాల ఆధారంగా పిల్లల ప్రవర్తనా మార్పులను పరిశీలించమని తల్లిదండ్రులను అడగవచ్చు. ముఖాముఖీ మాట్లాడుట, ప్రశ్నించుట తదితర కృత్యాల ద్వారా పిల్లల అభ్యసన అభివృద్ధిని తల్లిదండ్రులు నిర్ధారించుకోవచ్చు. కొన్ని ఉదాహరణలు కూడా పట్టికలో యివ్వబడ్డాయి.
- ఇవ్వబడిన కృత్యాలు సూచనప్రాయమైనవి. వనరుల లభ్యత, విద్యార్థుల పూర్వవిజ్ఞానం ఆధారంగా వాటిలో తగు మార్పులు చేసుకోవచ్చు.
- విద్యార్థులకు అనేక భావనలను పరిచయం చేయడానికీ, వారిలో పలురకాల నైపుణ్యాలను పెంపొందించడానికీ తోడ్పాటునందించే విధంగా ఈ కృత్యాలు రూపొందించబడ్డాయి. ఆయా భావనలకు సంబంధించిన సమగ్ర అవగాహన ఉపాధ్యాయులకూ, తల్లిదండ్రులకూ వుండడం అత్యంత ఆవశ్యకం.
- ప్రత్యేక సామర్థ్యాలు గల పిల్లలతో సహా అందరు పిల్లలూ తేలికగా అర్థం చేసుకొని, అనుసరించగలిగే విధంగా మనం అందించే సూచనలు (అవి మాటలరూపంలో వున్నా, లేక బొమ్మల రూపంలో వున్నా సరే) స్పష్టంగా, వివరంగా, సమగ్రంగా వుండితీరాలి.
- గణితం లేదా ఇతర సబ్జెక్టులలో వుండే కొన్ని క్లిష్టమైన భావనలను అర్థం చేసుకోవడంలో వుండే సమస్యలను పిల్లలు అధిగమించాలంటే వారు చేతితో తాకడానికి వీలుగా వుంటూ ఆకారం, లెక్కింపు మరియు జ్యామితీయ భావలనకు సంబంధించిన ప్రత్యేక సామాగ్రి అవసరపడుతుంది. కొందరికి సరళమైన భాష, మరికొందరికి ఎక్కువ చిత్రాలు అవసరం కావొచ్చు. వేరేవారికి గ్రాఫులు, పట్టికలు, బార్ ఛార్టుల ద్వారా అదనపు వివరణ కావాల్సిరావొచ్చు. మౌఖికంగా యిచ్చే సూచనలను అనుసరించడంలో, మనసులో గుణించుకోవడంలో కొందరికి అదనపు సహాయం అవసరం కావొచ్చు.

- భావవ్యక్తీకరణకి సంబంధించి పిల్లలలో తార్కిక ఆలోచనకీ, భాషాభివృద్ధికీ అవకాశాలు కల్పించితీరాలి. పిల్లలను మంచి మంచి ప్రశ్నలు వేయడం, వారిలో ఆలోచించే అలవాటును ప్రోత్సహించడం అనేది ఈ లక్ష్యాన్ని సాధించడానికి సహాయపడగలదు. పాఠ్యపుస్తకంలో యిచ్చిన కృత్యాలకు తోడుగా, అవే భావనలకూ నైపుణ్యాలకూ సంబంధించిన కృత్యపత్రాలు కూడా రూపొందించాలి.
- భారతప్రభుత్వానికి చెందిన E-PATHASALA , NROER, DIKSHA పోర్టల్స్ లో అంశాలవారీగా ఈ-కాంటెంట్ యివ్వబడింది. వీటిని కూడా వీలైనంతగా ఉపయోగించుకోవాలి.
- కొత్తగా ప్రతిపాదించబడుతున్న ప్రత్యామ్నాయ బోధనా విధానాన్ని ప్రారంభించడానికి ముందుగానే, ఒత్తిడినీ, ఆందోళననీ జయించడం ఎలా అనే విషయం పైన ఉపాధ్యాయులు తల్లిదండ్రులతో చర్చించాలి. ఇందుకుగానూ, ఒత్తిడినీ, ఆందోళననీ తగ్గించడం ఎలా అనే శీర్షికతో అనుబంధం -1లో ఇవ్వబడిన సమాచారాన్ని ఉపాధ్యాయులు క్షుణ్ణంగా చదివి, పిల్లలు మరియు తల్లిదండ్రులు అవగాహనా స్థాయిని బట్టి, వారికి ఎలా అర్థమవుతుందో ఆవిధంగా చెప్పడానికి తగిన అంశాలను సిద్ధంగా వుంచుకోవాలి. ఈ విషయాలపై వాట్సప్ లేదా గూగూల్ హేంగవుట్స్ ద్వారా సాధ్యమైనంత ఎక్కువమంది తల్లిదండ్రులతో మాట్లాడాలి.
- స్వయంగా పాల్గొనడం ద్వారా లేదా గమనించడం ద్వారా చేయడానికి వీలైన ఆర్ట్స మరియు వ్యాయామవిద్యలను కూడా భాష, గణితం మరియు పర్యావరణ శాస్త్రాలతో కలిపి మనం ఈ క్యాలెండర్ని రూపొందించుకోవడం జరుగుతుంది. విద్యార్థుల ఆసక్తినీ, అవసరాలనూ దృష్టిలో వుంచుకొని ఆర్ట్స మరియు వ్యాయామవిద్యలకు కూడా పాఠ్యప్రణాళికలో ప్రత్యేకస్థానం యివ్వడం జరిగింది.
- 1 నుండీ 4 తరగతులకు సంబంధించినంతవరకూ ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో తల్లిదండ్రులే స్వయంగా పిల్లలచే ఆయా కృత్యాలు నిర్వహింపచేయవచ్చు. 5 వ తరగతి విద్యార్థుల విషయంలో, తల్లిదండ్రుల పర్యవేక్షణలో, నేరుగా ఉపాధ్యాయులే ఫోన్ కాల్ లేదా వాట్సప్ ద్వారా విద్యార్థులతో సంభాషించి, కృత్యాలు నిర్వహించేలా చూస్తారు.
- ఈ కాలెండరు ఉపయోగించడానికి దారితీసిన పరిస్థితులు, కొత్త విధానం వలన కలిగే ప్రయోజనాల గురించి ప్రత్యామ్నాయ బోధనా విధానాన్ని ప్రారంభించడానికి ముందే ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు పూర్తిగా వివరించాలి.

## విషయాల వారీ వారపు విద్యా కాలెండరు

విషయాల వారీ వారపు విద్యా కాలెండరు అభ్యసన ఫలితాలతో ప్రారంభమవుతుంది. అభ్యసన ఫలితాలను విద్యార్థుల ప్రవర్తనలో మార్పులు అని అర్థం చేసుకోవచ్చు. ఈ అభ్యసన ప్రక్రియలలో విద్యార్థులు ప్రశ్నించుట, వాక్యనిర్మాణం, కథలు రాయుట, సమస్య సాధనకు వినూత్న పద్ధతులు ఆలోచించుట చేయగలరు. అభ్యసన ప్రక్రియలో వారి ప్రతి స్పందనలు/మార్పులు వారిలోని సామర్థ్యాలు, నైపుణ్యాలు అభివృద్ధి చెందడానికి దారితీస్తాయి. ఈ ప్రతిస్పందనలు, మార్పులు అనేవి ఉపాధ్యాయుడు ఉపయోగించే బోధనా పద్ధతిపై ఆధారపడి ఉంటాయి. అయినప్పటికీ అవి సహజంగా ఒక దానితో ఒకటి ముడిపడి ఉన్నవి, సంచితమైనవి. వాటిని కొలవ వలసిన అవసరం లేదు. అయినా వాటిని గమనించాలి. అవసరమైన చోట అభ్యసన లోపం ఉంటే తోడ్పాటునందించాలి. ఇవి పాఠ్యపుస్తకంపై ఆధారపడవని పునరుద్ఘాటించడమైనది. విద్యార్థి యొక్క దైనందిన అనుభవాలపై దృష్టి అవసరం. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభ్యసన ఫలితాలను గురించి తెలుసుకోవాలి. దాని వలన వారు విద్యార్థుల అభ్యసన ప్రక్రియలోని పురోగతిని గమనించగలరు అభ్యసన అనేది ఒక ఉత్పత్తిగా భావించకుండా పిల్లలను మార్కుల కోసం ఒత్తిడి చేయకుండా ఉండగలరు.

తదుపరి అంశం 'వనరులు' ఈ కాలమ్‌లో ఉపాధ్యాయుడు సందర్భోచిత కృత్యాలు రూపొందించుటకు పాఠ్యపుస్తకాలు, అధ్యాయాలు, ఇతివృత్తాలు, e – వనరులు, కొన్ని వెబ్ లింకులు మొదలైన వివరాలు సూచించబడ్డాయి. ఇవి తల్లిదండ్రులకు వారి పిల్లలతో చేయబోయే కృత్యాలను గురించి అర్థంచేసుకోవడానికి ఉపయోగపడతాయి. కృత్యాలు, అభ్యసన ఫలితాలు ఒకదానితో ఒకటి అనుసంధానించ లేదని పేర్కొనబడినది. అయినప్పటికీ తల్లిదండ్రులు/ ఉపాధ్యాయులు, ఈ కృత్యాలను నిర్వహించేటప్పుడు విద్యార్థుల యొక్క ప్రశ్నలు, చర్చ, వస్తువుల వర్గీకరణలవంటి చర్యల ద్వారా వారిలోని మార్పులను గమనించవచ్చు. ఈ మార్పులు అభ్యసన ఫలితాలకు సంబంధించినవి. విద్యార్థి అభ్యసిస్తున్నాడని నిర్ధారించుకోవచ్చు. ఇక్కడ ఇవ్వబడిన కృత్యాలు ఉదాహరణ కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అదనంగా వారి స్వంత కృత్యాలను అభ్యసన ఫలితాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించుకోవచ్చు.

ఈ కాలెండరులో తరగతివారీ, విషయాలవారీ కృత్యాలు పట్టిక రూపంలో ఇవ్వబడ్డాయి. ఏ కృత్యం ఎంపిక చేసుకోవాలి అనేది ఉపాధ్యాయులు, విద్యార్థులువారి సౌకర్యం, అందుబాటులో ఉన్న సాధనలను బట్టి ఎంపిక చేసుకోవచ్చు. దీనిని హోమ్‌వర్క్ అని భావించ కూడదు. ప్రత్నామ్నాయ కాలెండరును అనుసరించి విద్యార్థులు ఉపాధ్యాయుల వారి తల్లిదండ్రుల సమక్షంలో ఇంటి వద్దనే చదువుతున్నారు.

**గమనిక –** కింద ఇవ్వబడిన పట్టికలో NCERT పాఠ్యపుస్తకం లోని, కొన్ని ప్రత్యేక పటాలు, కృత్యాలు, ఉదాహరణ కోసం సూచనాత్మకంగా ఇవ్వబడ్డాయి. రాష్ట్రప్రభుత్వం చే అభివృద్ధి చేయబడిన పాఠ్యపుస్తకాలను ఉపయోగించే పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఆ పుస్తకాలలోని ఉదాహరణలు తీసుకోవాలి.

## విషయం : గణితం (1వ తరగతి)

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయుని సాయంతో తల్లిదండ్రుల మార్గదర్శనం చెయ్యాలి) |
|---|---|---|
| **విద్యార్థి** | | **5వ వారం** |
| ı 1 నుంచి 20 వరకు సంఖ్యలతో పనిచేస్తాడు.<br>ı 20 వరకు ఉన్న సంఖ్యలను పోల్చుతాడు.<br>ı 'సున్నా' భావనను అభివృద్ధి చేయును.<br>ı 1 నుంచి 20 వరకు సంఖ్యలు కూడిక మరియు తీసివేత లను రోజువారీ జీవితంలో అనువర్తించును. మూర్త వస్తువులను ఉపయోగించడం ద్వారా 9 వరకు సంకలన సత్యాలను నిర్మించును. ఉదాహరణకు, 3+3 ను కనుగొనడానికి 3 నుంచి మొదలు పెట్టి, 3 అడుగులు ముందుకు వేసి 3 + 3 = 6 అని తెలుపును. | NCERT/SCERT పాఠ్యపుస్తకం<br>అధ్యాయం 1 – స్థలం మరియు ఆకారాలు,<br>అధ్యాయం 2 – అంకెలు ఒకటి నుండి తొమ్మిది<br>అధ్యాయం 3 – కూడిక<br>అధ్యాయం 4 – తీసివేత<br>అధ్యాయం 5 – సంఖ్యలు పది నుండి ఇరవై వరకు,<br>ఒక వైపు అంకెలు మరియు మరొక వైపు అదే సంఖ్యలో చుక్కలు గల కాగితం కార్డులు. ప్రతి భాగంలో తొమ్మిది కంటే తక్కువ చుక్కలు గలిగి రెండు భాగాలుగా విభజించబడిన డొమినో కార్డులు, పేపర్ కార్డులు ఉంటాయి.<br> | ı 1 నుంచి 9 వరకు అంకెలను పిల్లలు చదవడానికి మరియు రాయడానికి ప్రయత్నించడానికి ముందు, తొమ్మిది వరకు లెక్కించడంలో వారు ప్రావిణ్యం పొందేలా కలిగిఉండేలా ఉపాధ్యాయులు /తల్లి/తండ్రి చూడాలి.<br>ı సంఖ్యలను పరిచయం చేయడం కొరకు నెంబరు కార్డులను ఉపయోగించి, అంకెలు బాగా తెలిసిన తరువాత రాయడానికి ప్రోత్సహించాలి.<br>ı పిల్లలకు 9 కార్డుల సెట్ ఇవ్వవలెను. ప్రతి కార్డుకు ఒక వైపు 1 నుండి 9 వరకు ఒక సంఖ్య ఉంటుంది మరోవైపు అదే సంఖ్యలో చుక్కలు ఉంటాయి. పిల్లలు చుక్కలు సులభంగా లెక్కించి, కార్డుమీద ఉండే సంఖ్యను గుర్తించగలుగుతారు. సంఖ్యను గుర్తించి, చదవడంలో దీనిని కీలకంగా ఉపయోగించవచ్చు.<br>ı కార్డు యొక్క వెనక వైపున ఉండే చుక్కలను లెక్కించడం ద్వారా పిల్లలు అంకెలను చదవడాన్ని పరిశీలిస్తూ శిక్షణ ఈయవచ్చు.<br>ı పిల్లలు ఈ కార్డులను సంఖ్యలు రాయడం అభ్యాసము చేయడానికి బాగా ఉపయోగించవచ్చు.<br>ı విద్యార్థి సంఖ్యలు గుర్తించడంలో ఆత్మవిశ్వాసాన్ని పొందిన తరువాత 1 నుంచి 5 వరకు అంకెలను రాయడం అభ్యాసం చేయించాలి. ఇసుక లేదా మట్టి గుంటలో వేలు పెట్టి రాయించడం వంటి అనేక విధాలుగా ఈ అభ్యాసం చేయవచ్చు.<br>ı పిల్లలకు బొమ్మల దుకాణాల్లో లభించే సంఖ్యల కట్ అవుట్ లను ఇవ్వవచ్చు లేదా కార్డ్ బోర్డ్ లేదా థర్మోకోల్ షీట్ తో స్వంతంగా తయారు చేసినవి ఇవ్వవచ్చు. 1 నుంచి 9 వరకు అంకెలను పిల్లలు చదవడానికి మరియు రాయడానికి ప్రయత్నించడానికి ముందు, తొమ్మిది వరకు లెక్కించడంలో వారు ప్రావిణ్యం పొందేలా ఉపాధ్యాయుడు/తల్లి/తండ్రి చూడాలి. |

| | | |
|---|---|---|
| ı 1 నుంచి 9 వరకు సంఖ్యలు ఉపయోగించి వ్యవకలనం చేయును. ఉదాహరణకు విద్యార్థి 9 వస్తువుల సమూహం నుండి 3 వస్తువులను బయటకు తీసి, మిగిలిన వస్తువులను 6 గా లెక్కించి , తద్వారా 9–3=6 అని తెలుపును. 9 వరకు సంఖ్యల యొక్క కూడిక మరియు తీసివేతకు సంబంధించిన నిజ జీవిత సమస్యలను పరిష్కరించును.<br>ı 20 వరకు ఉన్న సంఖ్యలను గుర్తించి, రాయును. తన భాషలో వివిధ ఘనాలు/ ఆకారాల యొక్క భౌతిక లక్షణాలను వివరించును. ఉదాహరణకు, బంతి దొర్లుట, పెట్టె జారుట మొదలైనవి | | ı సంఖ్యలను పరిచయం చేయడం కొరకు నెంబరు కార్డులను ఉపయోగించి, అంకెలు బాగా తెలిసిన తరువాత రాయడానికి ప్రోత్సహించాలి.<br>ı పిల్లలకు 9 కార్డుల సెట్ ఇవ్వవలెను. ప్రతి కార్డుకు ఒక వైపు 1 నుండి 9 వరకు ఒక సంఖ్య ఉంటుంది మరోవైపు అదే సంఖ్యలో చుక్కలు ఉంటాయి. పిల్లలు చుక్కలు సులభంగా లెక్కించి, కార్డుమీద ఉండే సంఖ్యను గుర్తించగలుగుతారు. సంఖ్యను గుర్తించి, చదవడంలో దీనిని కీలకంగా ఉపయోగించవచ్చు.<br>ı కార్డు యొక్క వెనక వైపున ఉండే చుక్కలను లెక్కించడం ద్వారా పిల్లలు అంకెలను చదవడాన్ని పరిశీలిస్తూ శిక్షణ ఈయవచ్చు.<br>ı పిల్లలు ఈ కార్డులను సంఖ్యలు రాయడం అభ్యాసము చేయడానికి బాగా ఉపయోగించ వచ్చు.<br>ı విద్యార్థి సంఖ్యలు గుర్తించడంలో ప్రావీణ్యం పొందిన తరువాత 1 నుంచి 5 వరకు అంకెలను రాయడం అభ్యాసం చేయించాలి. ఇసుక లేదా మట్టి గుంటలో వేలు పెట్టి రాయించడం అనేక విధాలుగా ఈ అభ్యాసం చేయవచ్చు.<br>ı పిల్లలకు బొమ్మల దుకాణాల్లో లభించే సంఖ్యల కట్ అవుట్ లను ఇవ్వవచ్చు లేదా కార్డ్ బోర్డ్ లేదా థర్మోకోల్ షీట్ తో స్వంతంగా తయారు చేసినవి ఇవ్వవచ్చు.<br>e -content 1. https://diksha.gov.in/play/collection/ do_3129 697450 9282 09 92438? contentType=Text Book&contentId=do_31 293 6473250 848768165 2.<br>https://d iksha.gov.inpl ay /collection/ do_3130 02 6152 73250816145? con tent Type= TextBook& contentI d=do_3127 6668517999 411 213642<br>**6వ వారం**<br>**నేపథ్యం (థీమ్) :** 6, 7, 8, 9 అంకెలను చదవడం, రాయడం మరియు 'సున్న' భావన.<br>ı గత వారంలో 1–5 అంకెల కొరకు చేసిన విధంగా 6 నుంచి 9 అంకెల కొరకు అదే విధమైన కార్యకలాపాలను రూపొందించు కోవాలి. |

| | | |
|---|---|---|
| | | - "సున్నా" పరిచయం చేయడం కోసం, మీ టేబుల్ మీద ఏవైనా ఐదు వస్తువులను ఉంచి, అవి ఎన్నో పిల్లలను అడగాలి. తరువాత ఒకదానిని తొలగించి, "ఒకటి బయటకు వెళ్ళిపోయింది" లేదా అదే అర్థం వచ్చే మరో మాట చెప్పి, " ఇపుడు ఎన్ని మిగిలాయి?" అని అడగాలి. ఈ ప్రక్రియ కొనసాగిస్తూ చివరి వస్తువును తొలగించినప్పుడు, తరగతిలో కొంతమంది పిల్లలు మిగిలిన వస్తువులు "సున్నా" అని అనవచ్చు, చాలామంది "ఏమీ లేదు" అని చెప్పే అవకాశం కూడా ఉంది. సున్నా అనే భావనను ఇక్కడ ఒక సంఖ్యగా ఉపాధ్యాయులు పరిచయం చేయవచ్చు, ఇది " ఏమీ లేకపోవడం" ను సూచిస్తుంది. ఉదాహరణకు, "టేబుల్ పై సున్నా కలములు ఉన్నవి " అని అంటే టేబుల్ మీద పెన్నులు లేకపోవడాన్ని తెలియజేస్తుంది.<br>- పిల్లలకు సున్నా అనే భావన బాగా పరిచయం అయిన తరువాత, కార్డుల సెట్ లో సున్నాతో మరో కార్డును పరిచయం చేయవలెను. ఈ కార్డు వెనక వైపున ఖాళీగా ఉండును.<br>- విద్యార్థికి సున్న యొక్క గుర్తింపు బాగా వచ్చాక, సున్నా ను రాయడం అభ్యాసం చేయించాలి.<br>- ర్యాపర్‌లు, బిల్లులు, క్యాలెండర్, ఛార్టులు మొదలైన వాటిలో రాయబడ్డ 'సున్నా' అంకెని గుర్తించమని విద్యార్థులను అడగవలెను.<br><br>e-content https://diksha.gov.in/play/collection/do_313002615273250816 145?contentType=Text-Book& contentId=do_312 76668534544793 613644 |
| | | **7వ వారం** |
| | | **నేపథ్యం (థీమ్) :** సంఖ్యలు మరియు సంకలనం భావనల అభివృద్ధి చేయడం.<br>- సంఖ్యలను పోల్చడం, సంఖ్యల తరువాత, ముందు, మధ్యలో ఏ సంఖ్య వస్తుంది, జతపరచడం చేయించవలెను.<br>- రెండు సమూహాలలో గల సంఖ్యలలో ఏక-ఏక సాదృశ్యం ద్వారా తక్కువ లేదా ఎక్కువ లేదా సమానము వంటి పదాలను ఉపయోగించేలా చూడాలి. |

- రెండు సమూహాలను కలపడం మరియు కొత్త సమూహం లోని వస్తువుల సంఖ్యను లెక్కించడం వంటివి చేయించడం ద్వారా అనుభవం మరియు అవగాహనలను అందించవచ్చు. రెండు సమూహాలలోని వస్తువులను కలపడం కొరకు వివిధ రకాల మూర్త వస్తువులను హ్యాండిల్ చేయడానికి విద్యార్థులకు తగినన్ని అవకాశాలు కల్పించాలి. ఉదాహరణకు, ఆకులు, గులకరాళ్ళు, విత్తనాలు మొదలైన కొన్ని వస్తువులను సేకరించవలెను. వాటిని రెండు వేరువేరు సమూహాలలో ఉంచి, రెండు సమూహాలలోను కలిపి ఎన్ని వస్తువులుఉన్నాయని విద్యార్థులను అడగవలెను.
- విభిన్న సంఖ్యలలో గల వస్తువుల చిత్రాలు ఉన్న రెండు కార్డులను తీసుకొని (ఒకే రకానికి చెందినవి) రెంటిలోనూ కలిపి మొత్తం ఎన్ని వస్తువులుఉన్నాయని విద్యార్థులను అడగవలెను.
- ఒక డొమినో 4-3 డొమినో తీసుకొని, రెండు భాగాలపై గల రంధ్రాలను లెక్కించమని విద్యార్థిని అడగవలెను. తరువాత డొమినోలో మొత్తం రంధ్రాల సంఖ్యను చెప్పమనాలి.[ఈ రకమైన మరేదైనా ఉపయోగించవచ్చు]
- ప్రతి ఒక్కరి రోజువారీ జీవితంలో సంఖ్యలను కూడే అనేక సందర్భాలు ఉంటాయి. ఒక అరలో నాలుగు ప్లేట్లు, మరో అరలో మూడు ప్లేట్లు ఉంటే రెండు అరలలో మొత్తం ఎన్ని ప్లేట్లు ఉన్నాయో అడగవచ్చు.

## 8వ వారం

**నేపథ్యం (థీమ్) : సంఖ్యల సంకలనం (కొనసాగింపు)**

- సంకలన ధర్మాలు : వీలైనన్ని వస్తువులను తీసుకోవాలి. వాటిలో 5 వస్తువులతో ఒక సమూహాన్ని ఏర్పాటు చేయమని అడగాలి. నోట్ బుక్ లో 7 అంకె రాసి, పై సమూహానికి ఇంకా ఎన్ని వస్తువులు కలిపితే 7 అవుతుందో సమాధానం ఇవ్వమని అడగాలి. ఇంకా ఏ యె అంకెలకు ఏ యె అంకెలు కూడితే 7 వస్తుందో అడిగి, అన్ని సమాధానాలు రాయించాలి.
- సంకలన వినిమయ ధర్మం: మూర్త వస్తువులను ఉపయోగించి, తరువాత డొమినోస్ సాయంతో సంకలనం యొక్క స్థిత్యంతర (వినిమయ) భావనను నేర్చుకోవడానికి విద్యార్థులకు

| | | |
|---|---|---|
| | | సహాయపడాలి. 4 పెన్సిళ్లు మరియు 2 పెన్సిళ్లు కలిపి మొత్తం ఎన్ని పెన్సిళ్లు? అని అడగాలి. 2 పెన్సిళ్లు మరియు 4పెన్సిళ్లు కలిపి మొత్తం ఎన్ని పెన్సిళ్లు? అని అడగాలి. ఇటువంటి ఎన్నో ఉదాహరణలను ఇవ్వడం ద్వారా విద్యార్థులు కూడిక యొక్క వినిమయ ధర్మాన్ని గ్రహించగలుగుతారు. వినిమయ ధర్మం అనే పదాన్ని పరిచయం చేయడంగాని, దానిపై అమూర్త ప్రశ్నలు అడగడం గాని చేయవలసిన అవసరం లేదు. ఒక వ్యక్తి మొదట 2 తీసుకుని, తరువాత 4 లేదా మరో విధంగా ముందు 4, తరువాత 2 తీసుకొని జతచేసినా సమాధానం ఒకేవిధంగా ఉంటుంది అనే భావన విద్యార్థులలో కలిగించాలి. దీని తరువాత, 2 మరియు 17 లను కూడేటపుడు ముందు 2 తీసుకొని తరువాత 17 లెక్కించడం కంటే, 17 ముందు తీసుకొని తరువాత 2 లెక్కించడం సులువు అని గ్రహించేలా చేయాలి.<br>• కూడిక పై ఇప్పటికే తెలిసిన అదనపు సత్యాలను ఉపయోగించి 9 వరకు సంఖ్యలను కూడటం కొరకు విభిన్న వ్యూహాలను అన్వేషించేలా విద్యార్థిని ప్రోత్సహించాలి.<br><br>e-content https://diksha.gov.in/play/collection/do_312969745092 8209 921438?-contentType=Text Book&contentId =- do_31293647328 9162752165 |
| | | **9వ వారం** |
| | | **నేపథ్యం (థీమ్) : వ్యవకలనం**<br>• ఆకులు, గులకరాళ్ళు, విత్తనాలు మొదలైన వాటిని సేకరించాలి. ముందుగా అవి ఎన్ని ఉన్నాయో అడగాలి. వాటిలో కొన్ని వస్తువులను బయటకు తీసి, ఎన్ని తీసామో లెక్కించమని విద్యార్థులను అడగాలి. ఇప్పుడు సమూహంలో ఎన్ని మిగిలి ఉన్నాయో లెక్కించమని అడగాలి.<br>• 2 విభిన్న రంగుల్లో ఉండే బాల్స్/పెన్సిళ్లు సేకరించాలి. అవి ఎన్ని ఉన్నాయి? అని విద్యార్థులను అడగాలి. ఎరుపు రంగువి ఎన్ని?, ఎరుపు రంగు కానివి ఎన్ని? అని అడగాలి.<br>• డొమినో కార్డు తీసుకొని, కార్డుమీద ఉండే అన్ని రంధ్రాలను లెక్కించమని విద్యార్థులను అడగాలి. రెండు భాగాల్లో ఒకదానిని దాచిపెట్టి, దాగి ఉన్న భాగంలో ఎన్ని రంధ్రాలు ఉన్నాయని విద్యార్థులను అడగాలి. ఈ ప్రక్రియ విభిన్న డొమినో కార్డులతో పునరావృతం చేయాలి. |

| | | |
|---|---|---|
| | | • విద్యార్థులు మూర్త వస్తువులు మరియు చిత్రాలతో తీసివేతలో తగినంత అనుభవం పొందిన తరువాత, ఒక సంఖ్యను మరో సంఖ్య నుండి తీసివేయమని అడగాలి.<br>• 4−2 = ? వంటి అమూర్త సమస్యలను పరిష్కరించడం తరువాత దశ.<br>e-content https://diksha.gov.in/play/collec - tion/do_3129697450928209921438?-contentType=TextBook &contentId=-do_312936473329664000168 |
| | | **10వ వారం** |
| | | **నేపథ్యం (థీమ్) : కూడిక మరియు తీసివేతను ఉపయోగించి సమస్యా సాధన**<br>• విద్యార్థులను మౌఖికంగా కొన్ని ప్రశ్నలు అడిగి, సమాధానం రాబట్టాలి. కొన్ని ఉదాహరణలు దిగువ ఇవ్వబడ్డాయి. ఈ సమస్యలను మనస్సులోనే ఆలోచించి పరిష్కరించమని విద్యార్థులను అడగాలి. దాని ఆధారంగా అనేక సమస్యలను అభివృద్ధి చేయాల్సి ఉంటుంది.<br>• సమస్యలకు ఉదాహరణలు:<br>1. నూరీ వద్ద 6 ఎరుపు పెన్సిళ్లు మరియు 2 నలుపు పెన్సిళ్లు ఉన్నాయి. మొత్తం బాక్సులో ఎన్ని పెన్సిళ్లు ఉన్నాయి?<br>2. ఒక తోటలో 4 మామిడి చెట్లు, 3 నారింజ చెట్లు ఉన్నాయి. మొత్తంగా తోటలో ఎన్ని చెట్లు ఉన్నాయి?<br>• చిన్న చిన్న పదాల సమస్యలను తీసివేయడం (లేదా విభజన) ఆధారంగా పెద్ద సంఖ్యలో సరళ పద సమస్యలను అభివృద్ధి చేసి, వాటిని మౌఖికంగా విద్యార్థులచే బాగా అభ్యాసం చేయించాలి.<br>• మూర్త వస్తువులు ఉపయోగించకుండా, ఈ సమస్యలకు సమాధానం ఇవ్వడానికి విద్యార్థులను ప్రోత్సహించాలి. ఉదాహరణకు కొన్ని సమస్యలు దిగువ ఇవ్వబడ్డాయి:<br>1. రీనావద్ద 4 యాపిల్స్ ఉన్నాయి. ఆమె తన స్నేహితురాలు అంజుకు 2 ఇస్తే, రీనా వద్ద ఎన్ని యాపిల్స్ మిగిలి ఉంటాయి?<br>2. మూడు పక్షులు ఒక చెట్టుమీద కూర్చుని ఉన్నాయి. 1 పక్షి ఎగిరిపోతుంది. చెట్టుమీద ఎన్ని పక్షులు మిగిలి ఉన్నాయి? |

| | | |
|---|---|---|
| | | ı మీరు ఇచ్చిన ఉదాహరణలు మరియు పరిసరాల ఆధారంగా వారి స్వంత పద సమస్యలను రూపొందించుకోవడానికి మరియు వాటిని మౌఖికంగా పరిష్కరించడానికి విద్యార్థులను ప్రోత్సహించాలి. |
| | | **11వ వారం** |
| | | **నేపథ్యం (థీమ్) : 10 నుండి 20 వరకు సంఖ్యలు**<br>ı ₹ 20 వరకు మొత్తాలను తయారు చేయడం కొరకు ఆట సొమ్మును ఉపయోగించాలి.<br>ı వివిధ రకాల కార్యకలాపాలు, ప్రయోగాత్మక అనుభవం మరియు మూర్త వస్తువుల ఉపయోగం ద్వారా 20 వరకు లెక్కించడం పిల్లలకు నేర్పించాలి.<br>ı సుమారు ఐదు సెంటీమీటర్ల పొడవు గల 20 చిన్న కర్రలను (అగ్గిపుల్లలు లేదా చీపురుపుల్లలు) సేకరించమని ఒక విద్యార్థిని అడగాలి. 10 పుల్లలను దారం లేదా రబ్బరు బ్యాండ్ సాయంతో ఒక కట్టగా కట్టాలి. మిగిలిన పది పుల్లలను విడివిడిగా ఉంచాలి.<br>ı కట్టను తెరవకుండానే 14 పుల్లలు ఇవ్వమని విద్యార్థిని అడగాలి.<br>ı ఒకవేళ విద్యార్థి చేయలేకపోయినట్లయితే, ఉపాధ్యాయులు ఒక కట్టను (పది) మరియు నాలుగు వదులుగా ఉండే పుల్లలను చూపించి ఇవి 14 కదా అని చెప్పాలి. అదే విధంగా 16,18 ,13,15,17,19,20 మొదలైన వాటిని ఇవ్వమని విద్యార్థులను అడగవచ్చును.<br>ı 19 వరకు సంఖ్యలను కట్టలు, కర్రల రూపంలో నిర్వహించడంలో విద్యార్థి ప్రావీణ్యం పొందితే, ఒక కట్ట, ఏడు కర్రలను నోటు పుస్తకంలో రాసి, విద్యార్థులను వాటిని సూచించే సంఖ్యలను వ్రాయమని అడగాలి. చాలామంది పిల్లలు దీనిని ఒక రోజులో లేదా అంత కంటే ఎక్కువ సమయంలో పూర్తి చేయగలగాలి.<br>ı ఆ తరువాత రెండు అంకెల సంఖ్యల మాదిరిగా విద్యార్థి పదులు మరియు ఒకట్ల కింద ఉండే కట్టలను, కర్రలను వ్రాయమని ప్రోత్సహించాలి.<br>e-content https://diksha.gov.in/play/collection/do_3129697450928209921438?content Type=Text Book&-conten tId=do_312936473371713536166 |

| | | |
|---|---|---|
| | | **12వ వారం**<br><br>**నేపథ్యం (థీమ్) : ఆకారాలు**<br><br>• తమ స్పర్శ, పరిశీలనల ద్వారా వస్తువులను వాటి మధ్యగల పోలికలు, తేడాల ఆధారంగా విభజించమని విద్యార్థులను అడగాలి.<br>• ఘనవస్తువులు/ఆకారాలను వర్గీకరించడానికి వాటి ధర్మాలకు వాడే పదాలను అర్థం చేసుకోవడానికి విద్యార్థులకు సహకరించాలి.<br>• ఇంతకు ముందు కృత్యం కొరకు చేసిన సేకరణ నుంచి, ఒక బంతిని లేదా గోళీని ఒక వాలు తలంపై ఉంచి, అది కిందకు ఎలాకదులుతుంది అనే విషయాన్ని గమనించమని విద్యార్థులను అడగాలి.<br>• వాలుతలం పై వస్తువ్వుల కదలిక ఆధారంగా వాటిని విభజించమని అడగాలి. వాలుతలం పై దొర్లడం లేదా జారటం చేసే అటువంటి మరికొన్ని వస్తువుల పేర్లు చెప్పమని అడగాలి.<br>• విద్యార్థి కళ్లకు గంతలు కట్టి, ఆమె/అతడికి ఒక వస్తువును ఇవ్వాలి. దానిని తాకి, అనుభూతి చెందిన తరువాత అది దొర్లుతుందో, జారుతుందో ఊహించమనాలి.<br>• త్రిభుజాలు, చతురస్రాలు మరియు వృత్తాలు వంటి విభిన్న ఆకారాలను కత్తిరించి, ఆకారాల కిట్ ని రూపొందించడానికి విద్యార్థికి సహాయపడాలి. చిత్రాలు/బొమ్మలు/డిజైన్ లు/ దృశ్యచిత్రాలను రూపొందించడం కొరకు ఈ ఆకారాలను ఉపయోగించమని వారిని అడగాలి.<br>• తమ ఆకారాల కిట్ లో వివిధ ఆకారాలను విభజించమని, ఒకే విధమైన ఆకృతులను జత చేయమని విద్యార్థులను అడగాలి.<br>e-content https://diksha.gov.in/play/collection/do_3129 697450928209921438?contentType=TextBook&contentId= do_312936473201401856164 |

## విషయం : తెలుగు (1వ తరగతి)

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు (ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| **పిల్లలు :**<br>• విన్న విషయం, ఉదా : కథ, గేయం, రకరకాల విషయములను గూర్చి మాట్లడతారు. తమ అభిప్రాయాలను గూర్చి మాట్లడతారు, తమ అభిప్రాయాలను చెప్తారు. ప్రశ్నలను అడుగుతారు.<br>• భాషలోని ధ్వనులు మరియు శబ్దాలతో ఆడుకుంటూ ఆనందాన్ని పొందుతారు.<br>**ఉదా :** అక్క, చెక్క, ముక్క, లక్క<br>• చిత్రంలోని సూక్ష్మ మరియు ప్రత్యక్ష కారకాలను నిశితంగా అవలోకనం చేసుకుంటారు.<br>• చిత్రంలో క్రమపద్ధతిలో అమర్చిన బొమ్మలను చిత్రం ద్వారా ఉండే వివిధ సంఘటన క్రమాలను, విధి విధానాలను పాత్రలను ఒక సందర్భానికి లేదా ఒక కథను అనుగుణంగా మలచుకొని అర్థం చేసుకుంటారు. మెచ్చుకుంటారు.<br>• రాత నేర్చుకొనే ప్రక్రియలో భాగంగా తమ అభివృద్ధి స్థాయిని అనుసరించి బొమ్మలను, అడ్డం, నిలువు | • NCERT లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముద్రించబడ్డ పాఠ్య పుస్తకాలు<br>• ఇంటిలో లభించే వివిధ రకాల చదువుకొనే రాసే సామాగ్రి.<br>• మిగిలిన దృశ్య - శ్రవ్య పరికరాలు.<br>**ఉదా :**<br>ఇంటర్నెట్, వెబ్‌సైట్, రేడియో, టీవి మొదలైనవి. | **5వ వారం**<br>**విషయం : మాట్లాడడం / రాయటం**<br>• పిల్లల మనసుకు నచ్చిన పాటలను, గేయాలను వారితో కలసి పాడటం. ఘటనాక్రమంలో కథను అభినయం ద్వారా చూపటం.<br>• పాటలలో, పద్యాలలో వచ్చిన పదాల ఆధారంగా (తుకాంత్) ప్రాస పదాలను తయారు చేయించటం. అమ్మ, బొమ్మ, కొమ్మ, రెమ్మ.<br>• పిల్లలతో శుభ్రత-పరిశుభ్రత స్వచ్ఛంగా, పరిశుభ్రంగా ఉండే విధివిధానాలను గూర్చి మాట్లాడటం. కరోనా గురించి కూడా చర్చించవచ్చు. పిల్లలతో సంభాషిస్తూ కరోనా గురించి వారికి అవగాహన పెంపొందించవచ్చు.<br>• కరోనా ఎలా వ్యాపిస్తుంది. వ్యాప్తి చెందే ఏవైనా రెండు కారణాలు, వాటికి చేయవలసిన ఉపచారాలను గూర్చి మాట్లాడుతూ పిల్లలలో అవగాహనశక్తిని పెంపొందించాలి. బొమ్మలను వేయమని నిర్దేశించుట.<br>• కరోనా గూర్చి మాట్లాడిన అంశాలను దృష్టిలో ఉంచుకుని పిల్లలను కరోనాను గూర్చిన బొమ్మ గీసిన తరువాత దాని క్రింద తమ పేరును వ్రాసుకోమని చెప్పాలి.<br>• కథ/గేయం వినుట మరియు వినిపించుట తమ కుటుంబంలోని పెద్దవారు అనగా తాత-నానమ్మ అన్నయ్య, అక్కయ్య, అమ్మ- నానమ్మలతో మాట్లాడుతూ వారిచేత మీకు నచ్చిన కథలను గేయాలను చెప్పించుకుని వినాలి.<br>**6వ వారం**<br>• దినపత్రికలు, పత్రికలు, దూరదర్శన్‌లో ప్రసారమయ్యే, లేదా ప్రచురితం అయ్యే వాటిని చూసేందుకు పిల్లలకు అవకాశం ఇవ్వాలి.<br>• తమరు వారితో ఎన్నోరకాల ముఖ్యమైన విషయాల వరుసక్రమం గూర్చి చర్చించవచ్చు.<br>• పిల్లలకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలి. వారి మాటలను శ్రద్ధగా వినాలి. ప్రతి నిత్యం జరుగుతున్న ముఖ్యమైన విషయాల సమాచారాన్ని వారిని చేయమని పిల్లలకు నిర్దేశించాలి.<br>• ప్రతిరోజు సాయంకాలం పిల్లల ద్వారా సేకరించబడిన విషయాలను వారితో చెప్పిస్తూ మాట్లాడాలి.<br>**7వ వారం**<br>• చిత్రాల ఆధారంగా వివిధ రకాలైన కథలను, కవితలను ఊహించి చదవగలిగే అవకాశాన్ని పిల్లలకు ఇవ్వాలి. (చందమామ, బొమ్మరిల్లు, బుజ్జాయి, బాలభారతం, వంటి పిల్లల పుస్తకాలు ఈ పనికి ఉపయోగపడతాయి.)<br>• ఈ పత్రికలు సహాయంతో చిన్న-చిన్న, కొత్త కొత్త కథలు, గేయాలను చదవడానికి అవకాశం ఇవ్వాలి. (పిల్లలకు స్వేచ్ఛాపూరిత వాతావరణాన్ని కలగజేయాలి. దాని వలన వారు కథ/గేయాలను గూర్చి తమ అభిప్రాయాలను సహజంగా వ్యక్తపరుస్తారు.) |

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు (ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| గీతలను, అక్షరాలను, ఆకృతులను, స్వంత పదాలతో దస్తూరి, తమచేత కనుక్కోబడిన పదాలను వ్రాయడం, స్వయం నియంత్రిత దస్తూరి, (సాంప్రదాయ బద్ధమైన వ్రాత) ఆధారంగా విన్న లేక తన మనసుకు తోచిన విషయాన్ని వ్రాసే ప్రయత్నం చేస్తారు. | | **8వ వారం**<br>l వర్ణమాల నుండి ఏదైనా ఒక అక్షరం ఎన్నుకొని దానితో ఒక పదం తయారుచేసి ఒక బొమ్మను రూపొందించేలా ప్రణాళికను రూపొందించండి.<br>l బొమ్మలను గీయడం పిల్లలకు ఎంతో సరదా. వారితో ఈ పనిని వివిధ సమయాలలో చేయించండి.<br>**9వ వారం**<br>l విభిన్నమైన పదాలు గల శబ్ద సూచికలను పిల్లల ఎదురుగుండా ప్రదర్శించండి. పిల్లలు వీటిని శ్రద్ధగా చూస్తారు.<br>l ఆ పట్టికలోని పదాలకు సంబంధించిన వస్తువులను ఇంట్లో వెతకమని పిల్లలకు అవకాశం ఇవ్వండి.<br>l ఇంట్లో ఏ ఏ ప్రదేశాలలో వస్తువులు ఉన్నాయో ఆ ప్రదేశాల పట్టికను తయారు చేయమనండి. |
| 2۔ ان امور پر اپنی رائے ظاہر کیجیے کہ اسکول میں صفائی کیسے کی جائے؟ اسکول کی لائبریری کو کس طرح مزید بہتر بنایا جائے؟ اسکول میں درخت لگانے کا طریقہ کیا ہو؟ وغیرہ۔ ان امور پر اپنے اساتذہ یا گھر کے افراد کے ساتھ گفتگو کیجیے۔<br>**ہفتہ-9**<br>موضوع: کہانی/نظم لکھنا<br>1۔ بچے اپنی پسند کے موضوع ، تجربے اور سطح کے مطابق کہانی، نظم، گیت وغیرہ کی تخلیق کرسکتے ہیں۔ اپنی کہانیوں کا انتخاب مرتب کرسکتے ہیں۔ بچوں کی تخلیقات جمع کر کے اپنے اسکول کے لیے بچوں کا رسالہ، دیوار میگزین وغیرہ بھی تیار کیا جا سکتا ہے۔<br>2۔اپنی پسند کے موضوع پر پوسٹر، اشتہار یا اطلاع لکھ سکتے ہیں جیسے کورونا کی روک تھام کے لیے گھر میں رہنے کے لیے صلاح دینا، اس سے متعلق ضروری باتوں کی فہرست تیار کرنا، اسکول کے بچوں کے لیے لاک ڈاؤن میں توسیع کیے جانے کی اطلاع دینا وغیرہ۔<br>**ہفتہ -10**<br>موضوع : آس پڑوس کی چیزوں کے بارے میں گفتگو کرنا<br>1۔ اپنے آس پاس پائے جانے والے پودوں کی فہرست بنائیے۔<br>2۔ پودوں اور درختوں کی درجہ بندی کیجیے اور درختوں کے مختلف پودوں کو اچھی طرح سے بڑا ہونے کے لیے کیا کیا چاہیے۔ اپنے گھر کے افراد کے ساتھ اس کے بارے میں بات چیت کیجیے۔<br>3۔یہ معلوم کیجیے کہ کون کون سے پودے ایسے ہیں جن کا استعمال دواؤں کے طور پر کیا جاتا ہے۔ یہ معلوم کرنے کے لیے آپ انٹر نیٹ کی مدد لے سکتے ہیں۔<br>**ہفتہ -11**<br>موضوع: انٹر ویو کے لیے سوال نامہ تیار کرنا<br>1۔ ایک سوال نامہ تیار کیجیے جس میں درج ذیل سوالات بھی شامل ہوں :<br>آپ کورونا وبا کے بارے میں کیا جانتے ہیں؟<br>کیا پہلے بھی کبھی ایسا ہوا ہے؟<br>کیا کبھی انھیں گھر میں بند رہنا پڑا ہے؟<br>اس وبا کو روکنے کے لیے کیا کیا جاسکتا ہے؟<br>اس بیماری کے ہونے پر کیا کیا نہیں کیا جاسکتا ہے؟وغیرہ۔<br>2۔ اپنے سوال نامہ کی بنیاد پر کنبہ کے افراد سے انٹرویو کیجیے اور اسے تحریری شکل دیجیے۔<br>3۔ اسی طرح دوسرے کسی موضوع پر انٹرویو کے لیے سوال نامہ تیار کیا جاسکتا ہے۔ اس ضمن میں فون پر اپنے دوستوں کی مدد لی جا سکتی ہے۔<br>**ہفتہ -12**<br>موضوع : زبانی اور تحریری اظہار کرنا<br>1۔آس پاس رونما ہونے والے واقعات کے بارے میں گھر والوں سے گفتگو کیجیے۔گذشتہ دنوں کے اخبارات میں شائع خبروں/مضامین کی روشنی میں اپنے خیالات کا زبانی اور تحریری اظہار کیجیے۔<br>2۔ کورونا وبا پھیلنے کے دوران استعمال ہونے والی نئی لفظیات کو اپنی کاپی میں لکھیے اور اسے گھر کے افراد کے ساتھ یا دوستوں کے ساتھ شیئر کیجیے جیسے لاک ڈاؤن، ماسک، سینیٹائزر، کوارینٹائین وغیرہ۔ ممکن ہو تو ان الفاظ کے اردو متبادل بھی تلاش کر کے لکھیے۔ | | |

## విషయం : పరిసరాల విజ్ఞానం (4వ తరగతి)

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| **విద్యార్థి** | | **5వ వారం** |
| ı తన పరిశీలనలు/ అనుభవాలు/వస్తువులు, కృత్యాల సమాచారం దృగ్విషయాలు, సందర్శించిన స్థలాల (జాతర, పండుగ, చారిత్రక ప్రదేశం) సమాచారాన్ని వివిధ పద్ధతుల్లో నమోదు చేస్తారు. కృత్యాలు/ దృగ్విషయాలలో నమూనాలను అంచనా వేస్తాడు.<br>ı ఆకారం, రుచి, రంగు, ఆకృతి, ధ్వని, వైవిధ్యాలు మొదలైన లక్షణాలు గల వస్తువులు, పదార్థాలు, కృత్యాలను సమూహ పరుస్తాడు.<br>ı తమ కుటుంబం/ పాఠశాల ఇరుగుపొరుగులో వారు చేసే ఎంపికలు, తీసుకునే నిర్ణయాలు, సమస్యలు పరిష్కారాలు, బహిరంగ ప్రదేశాలలో కులం వివక్షత కార్యాలు, నీటివాడకం, మధ్యాహ్న భోజనం, సహపంక్తి భోజనాలు, బాలల హక్కులు (చదువు, లైంగిక వేధింపులు, శిక్ష, బాలకార్మిక వ్యవస్థ ) | Samay Badal Gaya https:// nroer.gov. in/ 55ab34ff81fcc baf1d806025/ file/5d1f14ec1 6b51c016477294b<br><br>Kilometer ya Meter | ı ఇంట్లో ఉపయోగించబడుతున్న వివిధ ఇంధనాల నమోదు, వీటి ఉపయోగం, ఖర్చు, లభ్యత, కాలుష్య ఉద్గార అంశాలను మధ్య పోలికలను చెప్పించవచ్చు.<br>ı పిల్లలు గత ఐదేళ్ళుగా పెట్రోల్, డీజిల్ ధరలు మరియు వినియోగంపై డేటాను గ్రాఫికల్‌గా ప్రదర్శించవచ్చు.<br>**6వ వారం**<br>ı నోట్‌బుక్, పుస్తకం, పెన్సిల్, పెన్సిల్ బాక్స్, రబ్బరు, మొదలైన వాటిని గుర్తించి వాటిని వివిధ పద్ధతులలో కొలిపించవచ్చు? వారి చుట్టుపక్కల ఉన్న టేబుల్/బల్ల, తలుపు, కిటకీలు మొదలగు వాటిని కొలిచి మీ పరిశీలనలను నమోదు చేయించవచ్చు.<br>ı వంటగదిలో లభ్యమయ్యే వివిధ ఆహార పదార్థాలను గుర్తించి వాటి ఖరీదును కనుక్కొని, వాటిని ఎలా తూకం వేస్తారో, (ఉదా : పావు, శేరు, గ్రాము, కిలోగ్రాము, లీటరు, మిల్లీలీటరు మొదలైనవి) నేర్పించవచ్చు. స్థానిక కొల ప్రమాణాలు ఏవి? స్థానిక కొలప్రమాణాలకు ప్రామాణిక కొల ప్రమాణాలకు మధ్యగల సంబంధాన్ని కనుక్కోండి.<br>ı FSSAI సైటును సందర్శించి ఇంట్లో కల్తీ ఆహార పదార్థాన్ని ఎలా తనిఖీ చేయవచ్చో తెలుసుకోండి. దీన్ని పిల్లలే చేయడానికి ప్రయత్నించండి.<br>**7వ వారం**<br>ı పిల్లలు తమ తోబుట్టువులు, తల్లిదండ్రులు లేదా పెద్దలతో తగిన ఆధారాలు మరియు ఆదేశాలతో వస్తువులను కనుగొనటానికి నియమాలు అనుసరిస్తూ 'నిధివేట' వంటి విభిన్న ఆటలను ఆడవచ్చు.<br>ı పిల్లలు వారి ఇల్లు లేదా బజారు యొక్క లే అవుట్‌ను గీసి వేర్వేరు ప్రాంతాలను గుర్తించవచ్చు. పిల్లలకు దిక్కుల పట్ల అవగాహన కల్పించడానికి తల్లిదండ్రులు వారిని ప్రశ్నలు అడగవచ్చు.<br>ı మీ పేరును బ్రెయిలీ లిపిలో రాయండి. బ్రెయిలీ లిపిలో కొన్ని అక్షరాలను నేర్చుకుని మీ స్నేహితునికి, రహస్య సందేశాన్ని పంపడానికి ప్రయత్నించండి. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| మొదలగు అంశాలపై వారి అభిప్రాయాలను వ్యక్తపరుస్తారు.)<br>• పరిశుభ్రత, ఆరోగ్యం, వ్యర్థాలను నిర్వహించడం, విపత్తు/అత్యవసర పరిస్థితులను మరియు వనరులను (భూమి, ఇంధనాలు, అడవులు మొదలైనవి) రక్షించడం/ ఆదా చేయగల మార్గాలను సూచిస్తారు.వెనుకబడికోల్పోయిన వారి పట్ల సున్నితత్వాన్ని ప్రదర్శిస్తారు. | | **8వ వారం**<br>• 'వంటింటి భద్రత' నేపథ్యంలో పిల్లలు పాత్రాభినయం చేయవచ్చు.<br>• భద్రతా చర్యలను గమనించడానికి, ఏదైనా అత్యవసర పరిస్థితులను పరిష్కరించడానికి మార్గదర్శకాల జాబితాను సిద్ధం చేయండి.<br>**9వ వారం**<br>• కోవిడ్ – 19 వంటి విపత్కర పరిస్థితుల్లో మీకు తెలిసినవారు ఎవరైన వారి జీవనోపాధి కోల్పోయారా ? వారు ఎలా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారో తెలుసుకోండి.<br>• ఇలాంటి అభాగ్యుల గురించిన వార్తలను సేకరించి వారికి ఏ విధంగా సహాయం చేయవచ్చో కొన్ని సలహాలు, సూచనలు రాయండి.<br>**10వ వారం**<br>• పిల్లలు వివిధ వస్తువులు, టార్చిలైటు ఉపయోగించి నీడలను ఏర్పరచవచ్చు. బంతి, గ్లాసు, బౌలు, స్పూను, ప్లేటు, పెన్సిల్‌బాక్స్, నోటుబుక్కు మొదలైన వస్తువుల నీడలను చీకటి గదిలో టార్చిలైటు కాంతి గోడ మీద పడేలా చేసి మధ్యలో వస్తువులను ఉంచి నీడలను ఏర్పరచవచ్చు. పరిశీలనలను నమోదు చేయవచ్చు.<br>1. వస్తువు దూరంగా ఉన్నప్పుడు<br>2. వస్తువు దగ్గరగా ఉన్నప్పుడు<br>3. వస్తువుకు కుడివైపున కాంతి పడినప్పుడు<br>4. వస్తువుకు ఎడమవైపున కాంతి పడినప్పుడు<br>5. వస్తువు పరిమాణం, టార్చిలైటు వస్తువు మధ్యదూరం, వస్తువు గోడ మధ్యదూరం వలన నీడలు మారతాయా ?<br>• మీ ప్రకారం, నీడ ఏ పరిస్థితులలో ఏర్పడడం జరుగుతుంది ?<br>• పిల్లలు పైన చెప్పినట్లుగా తమచేతివేళ్ళు, చేతులు, టార్చిలైటు ఉపయోగించి అనేక ఆకారాలలో నీడలను ఏర్పరచవచ్చు. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| - తన పరిశీలనలు/ అనుభవాలు/వస్తువులు, కృత్యాల సమాచారం, దృగ్విషయాలు, సందర్శించిన స్థలాల (జాతర, పండుగ, చారిత్రక ప్రదేశం) సమాచారాన్ని వివిధ పద్ధతులలో నమోదు చేస్తారు. కృత్యాలు/ దృగ్విషయాలలో నమూనాలను అంచనా వేస్తాడు.<br>- పక్షులు మరియు జంతువుల విభిన్న లక్షణాలను (ముక్కు / దంతాలు, పంజాలు, చెవులు, బొచ్చు, గూళ్ళు/ నివాసాలు మొదలైనవి గుర్తిస్తారు.)<br>- విస్తరించిన కుటుంబంలో వారి మధ్య ఉండే సంబంధాలను గుర్తిస్తారు. | | **11వ వారం**<br>- పిల్లలు జంతువుల చెవులు ఆధారంగా (పెద్దచెవులు, చిన్నచెవులు, కనిపించని చెవులు) చిత్రాలను చార్టుపై అతికించవచ్చు లేదా గీయవచ్చు.<br>- జంతువులను పోల్చి వాటిలో సారూప్యతలను, అసమానతలను నమోదు చేస్తారు.<br>**12వ వారం**<br>- తల్లిదండ్రులు తాము చిన్నప్పటి అనుభవాలను మొబైల్‌ఫోన్, కంప్యూటర్ లేకుండా సమయం ఎలా గడిపారనే అంశాలను పిల్లలతో పంచుకోవచ్చు.<br>- పిల్లలు వారు పుట్టక పూర్వం, వారి కుటుంబ సభ్యుల ఫోటోలను చూడవచ్చు.<br>- వారి పూర్వీకులు నివశించే ప్రదేశాలలో కాకుండా వేరే ప్రదేశాలలో వారి కుటుంబం ఎందుకు ఉందనే విషయాలను తెలుసుకోవాలి.<br>- అమ్మ తరుపున బంధువులు, నాన్న తరుపున బంధువుల వివరాలు తెలుసుకొని వంశవృక్షాన్ని తయారు చేయవచ్చు.<br>- ఇది చేయడానికి వారు మొబైల్ నుండి ఫోటోలను సేకరించవచ్చు. |

## విషయం : గణితం (5వ తరగతి)

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయుని సాయంతో తల్లిదండ్రుల మార్గదర్శనం చెయ్యాలి) |
|---|---|---|
| | | నేపథ్యం (థీమ్) సంఖ్యా భావన |
| **విద్యార్థి** | | **5వ వారం** |
| ı కోణాలు మరియు ఆకారాలు గురించి అవగాహన పొందును.<br>ı కోణాలను లంబకోణం, అల్ప కోణం, అధిక కోణాలుగా వర్గీకరించి, వాటి పటాలు గీయును.<br>ı తన పరిసరాలలో గల భ్రమణ మరియు పరావర్తన సౌష్టవాన్ని కలిగి ఉన్న వర్ణమాల మరియు ఇతర ఆకారాలను గుర్తించును.<br>ı భిన్నాల గురించి అవగాహన పొందును – మొత్తంలో కొంత భాగాన్ని సూచించే భిన్న సంఖ్యను కనుగొనును – ఇవ్వబడ్డ భిన్నానికి సమాన భిన్నాలను గుర్తించడం, కొత్త భిన్నాలను ఏర్పరచును. | NCERT/SCERT<br>పాఠ్యపుస్తకం: తరగతి 5<br>అవసరమైన బోధనోపకరణ సామగ్రి<br>ı అగ్గిపుల్లలు/పన్ను పుల్లలు(టూత్ పిక్స్)<br>ı అగ్గిపుల్లల చివర్లను కలిపే రబ్బర్ ట్యూబ్ లు (సైకిల్ వాల్వ్ ట్యూబ్).<br>అధ్యాయం 2 – ఆకారాలు మరియు కోణాలు<br>అధ్యాయం 3 – ఎన్ని చతురస్రాలు?<br>అధ్యాయం 4 – మొత్తాలు – భాగాలు<br>అధ్యాయం 5 – ఇది కూడా అదే విధంగా ఉందా?<br>అధ్యాయం 7 – నమూనాను చూడగలరా?<br>ఈ అధ్యాయములకు సంబంధించిన – QR కోడ్ లు NROER పై లభించును.<br>https://diksha. gov.in/ play/ collection /do312 937 22988 6611456142 ? content Type=Text Book&co ntentId=do_ 312 93 65168602 6444 81129 | నేపథ్యం (థీమ్): ఆకారాలు మరియు కోణాలు<br>ı పిల్లవానికి ఒక ఆకారం ఇచ్చి దానిని గమనించమని చెప్పి, ఆ ఆకారం మూసి ఉన్నదా లేక తెరిచి ఉన్నదా అని అడగాలి. కాగితం పై గీసిన ఆకారాలు గాని, పేపర్ కటింగ్స్ గాని దీనికి ఉపయోగించవచ్చు.<br>ı ఏదైనా ఆకారం పిల్లలకు చూపించి అది ఎన్ని భుజాలుకలిగి ఉందో అడగాలి.<br>ı నిర్దిష్ట సంఖ్యలో భుజాలు గల ఆకారాన్ని గీయమని పిల్లవాడిని అడగాలి. ఉదాహరణకు, నాలుగు భుజాలుగల ఆకారం. ఈ సందర్భంలో పిల్లవాడు చతురస్రం, దీర్ఘచతురస్రం మొదలైన వాటిని గీయగలడు.<br>ı కృత్యం 1 : మూడు లేదా అంతకంటే ఎక్కువ పుల్లముక్కలు తీసుకొని రబ్బరు ట్యూబ్ లతో వాటిని కొనలవద్ద జతచేయమని పిల్లవాడికి చెప్పాలి. ఈదిగువ చూపిన ఆకారాలు (మరియు ఇతర ఆకారాలు) పైన పేర్కొన్న ప్రయోజనం కొరకు ఉపయోగించవచ్చు.<br><br>పై ఆకారాలకు సంబంధించి ఈవిధంగా చర్చను నిర్వహించాలి. ఏ ఆకారాలు మూసి ఉన్నాయి? ఏవి తెరిచి ఉన్నాయి? ప్రతి ఆకారానికి ఎన్ని భుజాలున్నాయి?<br>ı కృత్యం 2 : ఏదైనా ఒక ఆకృతిని కాగితం పై గీసి లేదా పేపర్ కటింగ్ ఇచ్చి, ఆ ఆకారంలో ఉన్న అన్ని కోణాలను గుర్తించమని పిల్లవాడిని అడగాలి. తలుపులు తెరిచేటప్పుడు/మూసేటప్పుడు, గడియారం లోని ముళ్ళు, మోచేయి, వ్యాయామం/యోగా చేసేటప్పుడు శరీర భంగిమలు మొదలైన వాటిలో ఏర్పడే కోణాలను పిల్లల చే గమనింప చేయాలి. |

| | | |
|---|---|---|
| • ఇచ్చిన 1/2, 1/4, 1/5 భిన్నాలను దశాంశ రూపం లోను, దశాంశ సంఖ్యలను భిన్న రూపం లోను వ్యక్తపరచును. పొడవు, డబ్బు మొదలైన వాటిలో భాగాలను లెక్కించును. ఉదాహరణకు, ₹ 10 లో (½) సగం ₹ 5.<br>• త్రిభుజాకార సంఖ్య మరియు చతురస్ర సంఖ్యల్లోని క్రమాన్ని గుర్తించును. | | • కృత్యం 3 : పిల్లలకు కొన్ని అగ్గిపుల్లలు ఇచ్చి, నిర్దిష్ట సంఖ్యలో అగ్గిపుల్లలను ఉపయోగించి ఒక నిర్దిష్ట ఆకారం తయారు చేయమని అడగాలి. ఉదాహరణకు, 6 అగ్గిపుల్లలను మాత్రం ఉపయోగించి 8 త్రిభుజాలను తయారు చేయడం, 12 అగ్గిపుల్లలు మాత్రం ఉపయోగించి 5 చతురస్రాలను తయారు చేయడం.<br>e-content https://diksha.gov.in/play/collection / do_3129813388248023041207contenType= Text Book&contentId=do_312976 8014220574721693<br>**వారం 6**<br>నేపథ్యం (థీమ్): కోణాల ను కొలవటం<br>• కృత్యం 1: అగ్గిపుల్లలు/టూత్ పిక్ లు మరియు రబ్బర్ ట్యూబ్ లు ఉపయోగించి పలు ఆకారాలు తయారుచేయాలి. ఇప్పుడు ప్రతీ రెండు పుల్లలు మధ్య ఏర్పడిన కోణాలను పరిశీలించమని పిల్లవాడికి చెప్పాలి. త్రిభుజాకారంలో ఎన్ని కోణాలున్నాయి? ఆరు పుల్లలతో తయారు చేయబడ్డ మూసిఉన్న ఆకారంలో ఎన్ని కోణాలు ఉంటాయి? అని ముందుగా ఒక అంచనా వేసి, తరువాత ఆ ఆకారాన్ని వాస్తవంగా రూపొందించడం ద్వారా సరిచూసేలా చూడాలి.<br>• తలుపులు తెరవడం/మూయడం చేసినపుడు ఏర్పడే కోణాలు, గది మిద్దెతో గోడ చేయు కోణాలను గమనించమని పిల్లవాడికి చెప్పాలి.<br>• పిల్లవాడికి ఒక కోణాన్ని చూపించి అది అల్ప కొణమా, అధిక కొణమా లేక లంబకోణమా అని అడగాలి.<br>• కృత్యం 2 : కోణమానిని తయారు చేయడం<br>అట్ట నుండి సుమారు ఒక అంగుళం వెడల్పుగల రెండు పట్టీలు కత్తిరించి, అవి తేలికగా ఒకదానిపై మరొకటి కదిలేవిధంగా వాటిని కలిపి డ్రాయింగ్ పిన్ ను ఒక మూల గుచ్చాలి. కోణములు కొలవడానికి ఈ పరికరం ఉపయోగించవచ్చు.<br><br> |

| | | |
|---|---|---|
| | | • కోణాల కొలతను ఊహించడంలో పిల్లవాడిని నిమగ్నం చేయాలి. |
| | | • కోణ కొలతపై అతడి అంచనా సరైనదా కాదా అని సరిచూడటానికి కోణమానిని ఉపయోగించమని చెప్పాలి. |
| | | • చేతులతోను, యోగా భంగిమలతోను లంబకోణం, అల్ప కోణం, అధిక కోణం మొదలైనవి చేయమని పిల్లవాడికి చెప్పాలి. |
| | | • తరువాత, తన చేతే వ్రేళ్ళతో చతురస్రం, దీర్ఘచతురస్రం, వృత్తం మొదలైన వాటిని రూపొందించమని, ఆకారాన్ని సరిచూడమని పిల్లవాడికి చెప్పాలి. |
| | | https://diksha.gov.in/play/collection/do_3129813388248023041 20?contentType= Text Book&contentId=do_31297680142 20574 721693 |
| | | **వారం 7** |
| | | నేపథ్యం (థీమ్): చుట్టుకొలత |
| | | • ఒక కాగితంపై డాట్ గ్రిడ్ తయారు చేసి, దానిపై గల బిందువు (డాట్) లను ఉపయోగించి సాధ్యమైనన్ని దీర్ఘచతురస్రాలను రూపొందించమని పిల్లవాడిని అడగాలి. |
| | | • తదుపరి, గ్రిడ్ లో అతడు చేసిన అతి పెద్ద దీర్ఘచతురస్రాన్ని షేడ్ చేయమని చెప్పాలి. ఒక నిర్దిష్ట దీర్ఘచతురస్రం ఎందుకు పెద్దదిగా ఉన్నదో చెప్పమని పిల్లవాడిని అడగాలి. (గమనిక: చతురస్రం కూడా దీర్ఘచతురస్రమే) |
| | | • ఇప్పుడు అతిపెద్ద చుట్టుకొలత ఉన్న దీర్ఘచతురస్రాన్ని షేడ్ చేయమని పిల్లవాడికి చెప్పాలి. |
| | | • దారంతో గాని, సరిహద్దు వద్ద ఉన్న చతురస్రాల భుజాలను లెక్కించడం ద్వారా గాని చుట్టుకొలత కనుగొనమని పిల్లవాడికి చెప్పాలి. |
| | | • మూసిఉన్న ఆకారం యొక్క సరిహద్దును దాని చుట్టుకొలత అని పిల్లలు అర్థం చేసుకోనేలా చూడాలి. |
| | | • దారం ఉపయోగించి కూడా ఏదైనా వస్తువు యొక్క చుట్టుకొలతను కనుగొనమని పిల్లవాడిని అడగవచ్చు. ఉదాహరణకు, తన నోట్ బుక్ కవర్ పేజీ చుట్టుకొలతను కనుగొనమని పిల్లవాడిని అడగాలి. |

| | | |
|---|---|---|
| | | • మంచం, గది మరియు తన పరిసరాలలో గల ఇతర వస్తువుల చుట్టుకొలతలు కనుగొనడంలో పిల్లవాడిని నిమగ్నం చేయాలి. ఈ వస్తువులలో స్కేలు తో కొలవలేని తిన్నని అంచు లేని వాటిని కూడా చేర్చాలి.<br>• 7 చతురస్రాలను విభిన్న రీతుల్లో అమర్చమని పిల్లవాడికి చెప్పి, తరువాత, ఏ అమరిక కనిష్ఠ చుట్టుకొలతను కలిగిఉందో, ఏ అమరిక గరిష్ఠ చుట్టుకొలతను కలిగిఉందో పరిశీలన చేయించాలి. |
| | | **8 వ వారం** |
| | | నేపథ్యం (థీమ్): వైశ్యాల్యము<br>• కృత్యం 1: ఒక కాగితంపై డాట్ గ్రిడ్ తయారు చేసి, దానిపై గల బిందువు (డాట్) లను ఉపయోగించి సాధ్యమైనన్ని దీర్ఘచతురస్రాలను పిల్లవాడు రూపొందించేలా చేయాలి. (గమనిక: చతురస్రం కూడా దీర్ఘచతురస్రమే)<br>• గ్రిడ్ లో అతడు చేసిన అతి పెద్ద దీర్ఘచతురస్రాన్ని షేడ్ చేయమని చెప్పాలి. ఇపుడు, పెద్ద దీర్ఘచతురస్రంలో ఆవరించి ఉన్న చిన్న చతురస్రాల సంఖ్యను లెక్కించమని చెప్పాలి. ఇక్కడి నుండి వైశాల్య భావన పిల్లవానికి పరిచయం చేయబడుతుంది. ఒక ఉపరితలంపై మూసిఉన్న ఆకారంయొక్క సరిహద్దు ప్రాంత కొలతే ఆ ఆకార వైశాల్యము అవుతుంది అని వారు గ్రహించేలా చేయాలి.<br>• కృత్యం 2 : ఒక గ్రాఫ్ పేపర్ తీసుకొని దానిపై ఏవైనా వస్తువులు, కుటుంబ సభ్యుల హస్తం మొదలైన వాటిని ఉంచి, వాటి అంచుల వెంబడి పెన్సిల్ తో గీయాలి. తరువాత గ్రిడ్ కాగితంపై గీసిన పటం హద్దులలో ఉన్న చిన్న చతురస్రాలను లెక్కించడం ద్వారా ఆ ఆకారం యొక్క వైశాల్యాన్ని అంచనా వేయమని పిల్లవాడికి చెప్పాలి.<br>• కృత్యం 3 : ఒక కాగితం పై చతురస్రాకార గ్రిడ్ తయారు చేసి, దానిలో సరిగ్గా 7 చతురస్రాలు ఉండేలా వీలైనన్ని ఆకారాలు షేడ్ చేయమని చెప్పాలి. తరువాత ప్రతి ఆకారం యొక్క చుట్టుకొలతను కనుగొనమని చెప్పాలి. అన్నిపటాలు ఆవరించిన ప్రాంతం సమానంగా ఉంటుంది, అయితే వాటి చుట్టుకొలత మారవచ్చు. ఒకే వైశాల్యంతో గీయబడ్డ ఆకారాలలో ఏ ఆకారం అన్నిటికన్న ఎక్కువ చుట్టుకొలత కలిగి ఉన్నదో కనుగొనమనాలి. |

- ముందుగా వివిధ రూపాయి నోట్ల వైశాల్యాన్ని అంచనా వేయమని, తరువాత గ్రాఫ్ పేపర్ లేదా 1 × 1 స్క్వేర్ గ్రిడ్ కాగితం ఉపయోగించి వాటి వైశాల్యాలు లెక్కించేలా చూడాలి. పిల్లల అంచనా మరియు నిజ వైశాల్యాలు సరిపోల్చమని చెప్పాలి.

%https://diksha.gov.in/play/collection/do_31298133882480230412 0?contentType=Text -Book&contentId=do_3129365289364439 04189

https://diksha.gov.in/play/collection/do_31298133882480230412 0?contentType=Text -Book&contentId=do_3129365291898388 481129

**వారం 9**

నేపథ్యం (థీమ్) : ఆకృతులు మరియు నేలపలకల అమరిక ( ప్యాటర్న్ మరయు టైలింగ్)

- గది నేల, గోడలు, వరండా, కాలి బాట మొదలైన వాటిపై కనిపించే ఆకృతుల గురించి పిల్లవాడికి ఇప్పటికే ఒక అవగాహన ఉంది.
- వారు ఇంతకు ముందు తరగతులలో కూడా వివిధ పటాలు మరియు వాటి కలయికల ఆకృతులు గురించి అధ్యయనం చేశారు. వీటిని నేలపై నిర్ణీత ప్రాంతాన్ని ఖాళీలు లేకుండా పూర్తిగా పూరించడానికి టైల్స్ లో ఉపయోగిస్తాము. క్రమరహిత అమరికలతో కూడిన ఆకృతులను రూపొందించడానికి పిల్లలను ప్రోత్సహించాలి.

కృత్యం : మీ స్వంత పలక (టైల్) రూపొందించడం.



- పిల్లలు అర్ధ భ్రమణం, పావు భ్రమణం, పూర్తి భ్రమణం మొదలైన విభిన్న కోణాలలో, సవ్యదిశలో లేదా అపసవ్యదిశలో తిప్పడం ద్వారా కళాకృతులు /వస్తు ఆకృతులు /డిజైన్ లు/అక్షరాలను ఉపయోగించి వివిధ అమరికలను (ప్యాట్రన్) రూపొందించేలా చూడాలి.

- పిల్లలకు కొన్ని నమూనాలు ఇచ్చి, వాటిని కొనసాగించమని కోరాలి. ఇలాంటి ఉదాహరణలు ఎన్నో పాఠ్యపుస్తకాల్లో ఉన్నాయి.
- నిబంధనల ప్రకారం కొత్త నమూనాలు రూపొందించాలని, ఇచ్చిన అమరికలకు కొనసాగింపు చేయాలనీ చెప్పాలి.
- భ్రమణ సౌష్టవం యొక్క డిగ్రీని పరిచయం చేయడం కోసం కూడా ఈ అమరిక లను ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఒక ఆకారం ఇచ్చినట్లయితే, మళ్లీ అదే ఆకారాన్ని పొందేంత వరకు ప్రతిసారి 45 డిగ్రీల (పావు వంతు వంతులో సగం) చొప్పున తిప్పాల్సి ఉంటుంది.
- నియమాన్ని ఉల్లంఘించే అమరిక లకు కూడా ఉదాహరణలను ఇవ్వాలి. అటువంటి వాటిని గుర్తించమని పిల్లలను అడగాలి. ఉదాహరణకు 4, 9, 16, 25, 50, 64 అమరిక లో తప్పుగా రాయబడ్డ సంఖ్యను కనుగొనుట.
- అమరికలతో ఆడడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం పిల్లల్లో సాధారణీకరణ నైపుణ్యం పెంపొందించడం. పిల్లవాడు ఇచ్చిన ఏదైనా అమరికలో 50వ స్థానం లేదా 115వ స్థానం లో ఏమి రాగలదో ఊహించగలగాలి.

https://diksha.gov.in/play/collection/do_3129 8133 8824802304120?contentType=TextBook& content Id=do_312969703196008448110

**వారం 10**

నేపథ్యం (థీమ్) : భిన్నాలు

- పిల్లవానిచే వివిధ దేశాల జెండాల రంగుల పటాలు గీయించాలి. జెండాలో ఒక నిర్దిష్ట రంగు ఆవరించిన ప్రాంత వైశాల్యాన్ని సూచించే భిన్నాన్ని అంచనా వేయమని అతడిని అడగాలి. జెండా మొత్తం ఎన్ని భాగాలుగా విభజించబడిందో గమనించమని చెప్పి, అన్ని భాగాలు సమానంగా ఉన్నవా? అని అడిగి, ఆ జెండాలో ఉన్న అన్ని భాగాలనూ పిల్లవానిచే రాయించాలి.
- కృత్యం: మ్యాజిక్ బొంగరం తయారీ
- ఒక అట్టముక్క తీసుకొని, 3 సెం.మీ. వ్యాసార్థం గల వృత్తాన్ని గీసి, కత్తిరించాలి. ఇపుడు వృత్తాన్ని 8 సమాన భాగాలుగా విభజిస్తే ప్రతి భాగం వృత్తంలో 1/8వంతు. 2/8 వంతు ఎరుపు, 1/8 వంతు నారింజ, 1/8 వంతు పసుపు, మొదలైన 7 రంగులు వేయాలి. పటంలో చూపించిన విధంగా ఒక అగ్గిపుల్లను వృత్తం యొక్క మధ్యలో కి నెట్టి, దానిని బొంగరంలా తిప్పాలి.

- విభిన్న ఆకారాలను వివిధ రకాలుగా సమాన భాగాలుగా విభజించి, ప్రతి భాగానికి అది ఎన్నోవంతో పేరు పెట్టాలి. ఉదాహరణకు, ఆకారాన్ని ఆరు సమాన భాగాలుగా విభజించి నట్లయితే, ప్రతి భాగాన్ని మొత్తం ఆకారంలో ఆరో వంతు గా పేర్కొంటారు. ఆరు భాగాలలో నాలుగు భాగాలు షేడ్ చేస్తే, అది మొత్తం ఆకారంలో నాలుగు ఆరోవంతులుగా చెప్పబడుతుంది.
- పిల్లవానికి 4 × 4 గ్రిడ్ కాగితం ఇచ్చి, లేదా విభిన్న క్రమ ఆకారాలను గీయించి, వాటిలో 2/8వ తెలుపు, 1/8వ నలుపు, 1/8వ ఎరుపు రంగు వేయమని చెప్పాలి.
- విభిన్న సందర్భాల్లో సంఖ్యల పై భిన్నాలను ఉపయోగించడం – 16 మంది వ్యక్తుల సమూహంలో 1/8వ వంతు, మీటర్ లో సగం కత్తిరించటం, టోపి లో 1/3 వ వంతు ఎరుపు రంగు, అర కిలో టొమేటోలను లెక్కించడం.

https://diksha.gov.in/play/collection/ do_3129 81338824802304120?contentType=Text-Book &contentId=do_3129365289751511041 90

**11 వ వారం**

నేపథ్యం (థీమ్): సమాన భిన్నాలు

- కృత్యం : సమాన భిన్నాల చార్టు తయారీ

1. నాలుగు ఓరిగామి కాగితాలను తీసుకోవాలి. (అవి అన్నీ ఒకే పరిమాణం లో ఉండాలి).
2. మొదటి కాగితాన్ని రెండు సమాన భాగాలుగా మడిచి, దాని మీద మడత చేయాలి.
3. ఈ కాగితపు 1/2 భాగాన్ని షేడ్ చేయమని పిల్లవాడికి చెప్పాలి.
4. రెండో కాగితం మీద 4 సమాన భాగాలుగా విభజించబడే విధంగా మడతలు చేయాలి. ఈ కాగితం యొక్క 2/4 భాగాన్ని షేడ్ చేయమని పిల్లవాడికి చెప్పాలి.
5. మూడో కాగితం మీద 8 సమాన భాగాలుగా విభజించబడే విధంగా మడతలు చేయాలి. ఈ కాగితం యొక్క 4/8 భాగాన్ని షేడ్ చేయమని పిల్లవాడికి చెప్పాలి.
6. నాలుగో కాగితం మీద 9 సమాన భాగాలుగా విభజించబడే విధంగా మడతలు చేయాలి. ఈ కాగితం యొక్క 3/9 భాగాన్ని షేడ్ చేయమని పిల్లవాడికి చెప్పాలి.

7. ఇప్పుడు నాలుగు కాగితాలు ఒకదానితో మరొకటి ఎకీభవించేలా ఉంచి, ప్రతి దానిలోనూ షేడ్ చేయబడ్డ భాగం ఒకేవిధంగా ఉన్నదా అని అడగాలి. వాటిలో సమానంగా ఉన్న భాగాలు వేరు వేరు విభిన్నాలుగా పేరు పెట్టబడి ఉన్నవి. ఈ విధంగా ఒకే భాగాన్ని చూపించే భిన్నాలను సమాన భిన్నాలు అని అంటారు. ఇక్కడ మొదటి మూడు కాగితాలు ఒకే విధంగా కనిపిస్తాయి ఎందుకంటే అవి సమాన భిన్నాలు. నాలుగో కాగితం మాత్రం వేరేగా కనిపిస్తుంది. ఎందుకంటే ఇది విభిన్న భిన్నానికి ప్రాతినిధ్యం వహిస్తుంది (అంటే, 3/9 = 1/3 ఇది 1/2 = 2/4 = 4/8 కు సమానం కాదు).

అదేవిధంగా చపాతీని మడిచి సమాన భిన్నాలతో సంబంధాలను నిర్మించవచ్చు. ఉదాహరణకు ఒక చపాతీని రెండు సమాన భాగాలుగా విభజిస్తే (ప్రతిదీ 1/2). వాటిలో ఒక భాగాన్ని తీసుకొని, దానిని మరలా రెండు సమాన భాగాలుగా విభజిస్తే (1/4 వ వంతు) పొందుతాం. ఇప్పుడు ఎన్ని 1/4 వ వంతులు సగం చపాతీ తయారు చేస్తాయి, ఎన్ని 1/4 వ వంతులు పూర్తి చపాతీ తయారు చేస్తాయి అని పిల్లవాడిని అడగాలి. తద్వారా 1/2 = 2 /4 అని అర్థం చేసుకోవచ్చు.

- సమాన భిన్నాలను అర్థం చేసుకున్న తరువాత, సమాన భిన్నాలను పొందడం కొరకు ఒక నియమాన్ని రూపొందించడానికి పిల్లలను ప్రోత్సహించాలి.

## 12 వ వారం

నేపథ్యం (థీమ్): భ్రమణ సౌష్టవం

- కృత్యం : ఓరిగామి ( పేపర్ ఫోల్డింగ్)
- ఓరిగామి కాగితం ఉపయోగించి వివిధ ఆకారాలు గాలిమర, కుక్క, పిల్లి, పడవ మొదలైన ఏవైనా ఆకారాలు తయారు చేయాలి. ఎలా తయారు చేయవచ్చో అంతర్జాలంలో చూసి తెలుసుకోవచ్చు. పోల్చడం కొరకు ఒకే పరిమాణం, ఆకృతి గల రెండు ఆకారాలు తయారు చేయాలి.
- ఇప్పుడు వాటిలో ఒకదానిని ఎడమ వైపున, మరో దానిని కుడివైపున ఉంచాలి.

| | | |
|---|---|---|
| | | • ఎడమ ఆకారాన్ని స్థిరంగా ఉంచి, కుడి ఆకారాన్ని మాత్రం తిప్పాలి.<br>• కుడి ఆకారాన్ని విభిన్న కోణాల్లో తిప్పాలి- 90 డిగ్రీలు, 120 డిగ్రీలు, 180 డిగ్రీలు.<br>• కుడి ఆకారం తిప్పేటప్పుడు, ప్రతి కోణంవద్ద ఎడమ మరియు కుడి ఆకారాలు ఒకేవిధంగా కనిపిస్తున్నాయా అని అడగాలి.<br>• అంకెలు మరియు అక్షరాల కటౌట్ లతో కూడా ఈ కృత్యం పునరావృతం చేయవచ్చు.<br>• సీలింగ్ ఫ్యాన్ బ్లేడ్ లను గమనిస్తే అవి మూడు సార్లు దాని కేంద్రం చుట్టూ తిరుగుతున్నసమయంలో ఒకే విధంగా కనిపిస్తాయి. తమ కేంద్రాల చుట్టూ భ్రమణం చేసేటప్పుడు ఒకే విధంగా కనిపించే ఇటువంటివి అనేక ఆకారాలు ఉన్నాయి. ఇటువంటి ఆకారాలలో భ్రమణ సౌష్టవం ఉంటుందని చెబుతాము.<br>• ఒక వస్తువును గుండ్రంగా తిప్పేటప్పుడు ఒక పూర్తి భ్రమణం లో ఎన్నిసార్లు అది ఒకే విధంగా ఉంటుందో ఆ సంఖ్యను భ్రమణ సౌష్టవ పరిమాణం అంటాము. ఉదాహరణకు సీలింగ్ ఫ్యాన్ భ్రమణ సౌష్టవ పరిమాణం మూడు.<br>• అక్షరాలు, త్రిభుజాలు, చతురస్రాలు, దీర్ఘచతురస్రాలు, వృత్తం మొదలైన వాటి యొక్క భ్రమణ సౌష్టవాన్ని పరిశీలించమని పిల్లవాడికి చెప్పాలి. ఇంటిలో ప్లేట్, టేబుల్ పై భాగం, బుక్ కవర్ మొదలైన వస్తువుల భ్రమణ సౌష్టవ పరిమాణం కనుగొనేలా చేయాలి.<br><br>https://diksha.gov.in/play/collection/do312981338824802304120?contentType=TextBook&contentId=do_3 129802773862318081 1 |

## విషయం : తెలుగు (5వ తరగతి)

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు (ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| **పిల్లలు :**<br>ı తమ ద్వారా విన్న, మరియు చదివిన రచనలను (పద్య, సాహస, సామాజిక, మున్నగు విషయాల మీద ఆధారపడిన కథలు, పాటలు మున్నగునవి) ఘటనలను, పాత్రలను చిత్రాలను, శీర్షికలు మొదలైన వాటిని గూర్చి ప్రశ్నలు అడగవచ్చు/ తమ స్వంత అభిప్రాయాలను తెలుపవచ్చు.<br>ı నిశ్చిత అభిప్రాయాన్ని వెలిబుచ్చవచ్చు.<br>ı తమ పరిసరాలలో జరిగే విభిన్నమైన సంఘటనలలోని సూక్ష్మమైన అంశాల పట్ల శ్రద్ధ చూపుతూ వాటిపై మౌఖింగా తమ స్పందనలను తెలియజేస్తారు/ ప్రశ్నలను అడుగుతారు.<br>ı భాషలోని మెళుకువలు తెలుసుకుని చక్కని భాషను నిర్మించుకుంటారు.<br>ı రకరకాలైన పరిస్థితులను అర్థం చేసుకుంటూ అధికార నివేదికలతో వచ్చే సూచనలు, కార్యక్రమానికి సంబంధించిన ఆదేశాలు, మొదలైనవి తెలుసుకొనుట కొరకు చదువుతారు. రాస్తారు.<br>ı తమ పాఠ్యపుస్తకం కాకుండా ఇతర పఠన సామాగ్రి వార్తాపత్రికలు, బాల పత్రికలు, పెద్దపెద్ద ప్రకటనలు ఉన్న హోర్డింగ్స్ మున్నగునవి. | ı NCERT లేదా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ముద్రించబడ్డ పాఠ్య పుస్తకాలు<br>ı ఇంటిలో లభించే వివిధ రకాల చదువుకొనే వ్రాసే సామాగ్రి.<br>ı మిగిలిన దృశ్య – శ్రవ్య పరికరాలు.<br>**ఉదా :**<br>ఇంటర్నెట్, వెబ్‌సైట్, రేడియో, టీవి మొదలైనవి. | **5వ వారం**<br>ı ఏదైనా ఒక పాటను ఎన్నో భాషలలో నేర్చుకుని పాడమని పిల్లలకు తెలుపవచ్చు.<br>ı తమ పక పక్కన ఉన్న రాష్ట్రాలలో ఈ కరోనా మహమ్మారి వ్యాప్తిని రికార్డు చేయవచ్చు. మిగతా రకాల మహమ్మారులను గురించి కూడా తల్లిదండ్రులు, పిల్లలతో చర్చించవచ్చు.<br>ı ప్రభుత్వం ద్వారా కరోనా నివారణకు తీసుకోబడ్డ చర్యలను గురించి కూడా పిల్లలతో చర్చించవచ్చు.<br>**6వ వారం**<br>ı లాక్‌డౌన్ సమయంలో పాఠశాలలు ఎక్కువ కాలం మూసి వేయబడ్డ కారణంగా ఏ ఏ మార్పులు రావచ్చు. ఈ విషయాలు పిల్లలతో చర్చించాలి.<br>ı లాక్‌డౌన్ సందర్భంలో రకరకాల వ్యక్తుల వల్ల ఏర్పడిన సాధక, బాధకాలను పిల్లలు మౌఖింకగానూ, రాతపూర్వకంగా తెలుపగలుగుతారు.<br>**7వ వారం**<br>ı పిల్లలు తమకు నచ్చిన విషయం, అనుభవం ఆధారంగా గేయాలను, పాటలను, కథలను రచించగలరు.<br>ı పిల్లలు రాసిన చిట్టి పొట్టి కథలను, కవితలను బాల భారతం, బుజ్జాయి, తెలుగు–వెలుగు, బుడుగు వంటి పిల్లల పత్రికలతో ప్రచురించింప జేయగలరు.<br>**8వ వారం**<br>ı వివిధ సందర్భాలలో పిల్లల అనుభవాలను తల్లిదండ్రులు మౌఖికంగా, రాతపూర్వకంగా తీసుకొనవచ్చు.<br>ı మీరు మీ పాఠశాలలో ఏ మార్పును కోరుకుంటున్నారు.<br>ı నలుగురు ఆటగాళ్ళతో క్రికెట్ ఎలా ఆడకోవచ్చు.<br>ı వివిధ దేశాలలో కరోనా మహమ్మారి నుండి రక్షణ కోసం తీసుకున్న చర్యలు ఏవో చర్చించాలి.<br>ı జనాభా సంఖ్య ఎక్కువ ఉండుట వలన ఎటువంటి నష్టాలు ఉన్నాయి. ఈ విషయంపై పిల్లలతో చర్చించవచ్చు. ఇదే విధంగా విభిన్నమైన అంశాలను పిల్లలతో చర్చించవచ్చు. ఎన్నో ప్రశ్నలను సంధించవచ్చు. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు (ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| చదివి అర్థం చేసుకుంటారు. వాటిని గూర్చి తమ మాటలలో చేప్తారు.<br>• స్వేచ్ఛగా గాని, లేదా ఉపాధ్యాయులు విధి విధానాలకు లోబడి, అత్యంత సమర్థవంతంగా, చక్కని నైపుణ్యంతో తమ ద్వారా రాసిన వాటిని పరీక్షించుకుంటారు. మరియు, రాసే ఉద్దేశ్యం, చదివే పాఠకులను దృష్టిలో ఉంచుకుని రాయటం, పాఠశాలలోని కుడ్య పత్రిక, (గోడ పత్రిక) కొరకు రాయటం. మున్నగునవి చేయగలుగుతారు.<br>• భాషలోని మెళుకువలను తెలుసుకుని శ్రద్ధగా పదాలను ప్రయోగిస్తూ, తమ భాషతో జోడించుకుంటూ, తమ రచనలో ప్రయోగిస్తారు.<br>• తమ పరిసరాలలో, తమ చుట్టుప్రక్కల జరిగే వివిధ రకాల సంఘటనలలోని సూక్ష్మాన్ని అర్థం చేసుకుంటూ ఆయా సంఘటనల పై తమ ప్రతి స్పందనలను వ్యక్తపరుస్తారు.<br>• సందర్భానుసారంగా, విషయాన్ని అనుసరించి వాక్యంలో విరామ చిహ్నాలను, అనుగుణంగా ప్రయోగిస్తూ రాస్తారు. | | **9వ వారం**<br>• నాలుగు లేదా అయిదు పదాల సూచికను తల్లిదండ్రులు తయారు చేసి, పిల్లలకు ఇవ్వవచ్చు. పిల్లలు ఆ పదాలను కలుపుతూ వాటితో ఒక కథను తయారు చేస్తారు.<br>• రకరకాల విషయాల పైన కవితలు అల్లమని కూడా పిల్లలను నిర్దేశించవచ్చు.<br>**10వ వారం**<br>• గడిచిన రోజులలో చదివిన ఒక ఆంగ్ల కథను తెలుగులోకి అనువదించవలసిందిగా కోరవచ్చు.<br>• తమ ద్వారా రాసిన కథలో, తాము ఏ ఏ మార్పులు చేయదలుచుకున్నాడో ఆ మార్పును రాయవలసిందిగా కోరవచ్చు.<br>**11వ వారం**<br>• తమ పరిసర ప్రాంతాలలోని విభిన్న కళలను గూర్చి కుటుంబ సభ్యులతో చర్చించవచ్చు.<br>• రక రకాల జంతువుల బొమ్మలను పిల్లలు తమకు వచ్చిన స్వదేశీ శైలిలో గీస్తారు.<br>• మీకు బొమ్మలు గీయటంలో ఏ శైలి అంటే ఇష్టం ?<br>• బొమ్మలు గీయటంలో మీకు నచ్చిన శైలిని గూర్చి సమాచారం సేకరించి, మీ కుటుంబం సభ్యులతో ఈ విషయాన్ని చర్చించండి.<br>**12వ వారం**<br>• ప్రతిరోజు, మీ పాఠ్యపుస్తకం నుండి ఐదు పదాలను ఎంపిక చేసుకోండి. ఈ పదాల అర్థాలను శబ్దకోశంలో వెతకండి.<br>• ప్రతిరోజు తాము చేసే పనులను పిల్లలు ఒక డైరీలో రాస్తారు.<br>• ఒక్కొక్క పదానికి అర్థం రాస్తూ, పిల్లలు స్వయంగా ఒక శబ్దకోశం తయారు చేసేటట్లుగా తల్లిదండ్రులు, వారికి సహకరించాలి.<br>• కావాలనుకుంటే ఈ శబ్దకోశంలో బొమ్మలు కూడా గీయవచ్చు. |

## Subject: Languages – English (Class V)

| *Learning Outcomes* | *Resource(s)* | *Week-wise Suggestive Activities (to be guided by Parents with the help of teachers)* |
|---|---|---|
| ***The learner*** <br>• answers coherently in English to questions based on an unfamiliar story <br>• connects ideas that he/she has inferred through reading and interaction <br>• conducts short interviews of grandparents / elders <br>• uses meaningful grammatically correct sentences to describe and narrate events from dayto-day life <br>• takes dictation to make a list <br>• uses synonyms and antonyms <br>• shares English proverbs <br>• reads independently news headlines <br>• answers coherently in English to questions based on an unfamiliar story/ event <br>• uses dictionary | **NCERT/State Textbook of English Language for Class 5** <br>or other resources – Story Books, Links as given, different objects available at home | **Week 5** <br>**Theme:** Co-operation and team work The parent grand-parent narrates the Panchtantra story of how trapped birds flew away in a group from the net and escaped the hunter. The learner may be asked questions in between to ensure that he/ she has understood. The parent facilitates the learner to connect the idea of the importance of co-operation and team work with the prevailing situation. <br>**Week 6** <br>**Theme:** Professions The learner prepares for and conducts short interviews of parents/ grandparents at home/ over the phone to understand in detail the profession they follow. The learner is asked to talk about the various professions involved in building a house. The learner takes dictation to make a list of various the people involved in the above professions (some may be new words for the learner). <br>**Week 7** <br>**Theme:** The World of words The learner is asked to an anthill or a beehive, and the parent asks questions to elicit responses involving synonyms and antonyms. The learner is asked to talk about three English proverbs. The learner is ncouraged to read independently news headlines and express his/ her understanding of them. <br>**Week 8** <br>**Theme:** Adventure The parent interacts with the learner on any person (real or imaginary) related to adventure |

<table>
<tr>
<td rowspan="9">for reference<br>• uses synonyms and antonyms<br>• acts (including role play, dia-logue) according to instructions given in English<br>• Attempts to write creatively<br>• uses meaningful grammatically correct sentences to describe and narrate events<br>• writes informal letters/ emails<br>• connects ideas that he/ she has inferred through reading and interaction<br>• writes a para-graph in English from verbal and visual clues, with appropriate punctuation and linkers<br>• takes dictation for various purposes<br>• appreciates either verbally/ in writing the variety in food as read/ heard in day-to-day life</td>
<td rowspan="9"></td>
<td>and asks questions in between to ascertain the learner’s understanding. The learner may be encouraged to look up new words linked to the above activity. The parent may re-tell the story, pausing at places to ask the learner for a synonym/ antonym.</td>
</tr>
<tr><td>Week 9</td></tr>
<tr><td>Theme: Imagination The parent asks the learner to enact the role of a hunter who finds a footprint in the jungle. The parent asks the learner to imagine that his/ her favourite toy has come to life. The learner has to continue this in the form of a story.</td></tr>
<tr><td>Week 10</td></tr>
<tr><td>Theme: Overcoming fears The parent initiates a discussion on the prevailing situation and encourages the learner to describe it, also in the process expressing his/ her fears, even unreasonable ones. The learner is facilitated to write informal letters/ emails to family members who live elsewhere, ending on a positive note that they will meet after a few months.</td></tr>
<tr><td>Week 11</td></tr>
<tr><td>Theme: Linguistic Diversity The parent interacts with the learner on any Indian literary figure, from any lan-guage. The learner connects with stories/ serials / news. The parent provides verbal clues, on the basis of which the learner writes a paragraph on the literary figure.</td></tr>
<tr><td>Week 12</td></tr>
<tr><td>Theme: Cultural diversity The learner takes dictation of a recipe that has rice as the main ingredient. The learner finds out from friends and relatives how rice is cooked in their cultures, and can appreciate the variety in food in our country.</td></tr>
</table>

## Subject: Language-Urdu (Class V)

| ہفتہ وار مجوزہ سر گرمیاں<br>**Week-wise suggestive activities** | ماخذ<br>**Resource(s)** | آموزشی ماحصل<br>**Learning outcomes** |
|---|---|---|
| ہفتہ-5<br>موضوع : گفتگو کرنا اور لکھنا<br>1۔ کسی گیت یا نغمے کا انتخاب کیجیے اور یہ معلوم کیجیے کہ وہ گیت /نغمہ اور کس زبان/زبانوں میں گایا گیا ہے۔ اس گیت کو الگ الگ زبانوں میں بغور سنیے اور گنگنائیے / گائیے۔<br>2۔ اخبار/ ٹیلی ویژن پر نشر خبروں کی بنا پر پڑوسی ریاستوں میں کورونا کی وبا پھیلنے کے ریکارڈ کو نوٹ کیجیے اور اپنے گھر کے افراد کے ساتھ اس کے بارے میں بات چیت کیجیے۔<br>3۔ آپ دیگر وبائی امراض کے بارے میں بھی تبادلۂ خیال کر سکتے ہیں۔<br>4۔ حکومت کی جانب سے اس قسم کے وبائی امراض سے بچنے کے لیے کیے گئے اقدامات پر اپنے الفاظ میں ایک نوٹ درج کیجیے۔ اسے گھر کے افراد کے سامنے پیش کیجیےاور اس پر گفتگو کیجیے۔<br>ہفتہ-6<br>موضوع: اپنی رائے ظاہر کرنا<br>1۔ لاک ڈاؤن میں طویل عرصے تک اسکول بند رہنے سے کیا کیا تبدیلیاں ممکن ہیں۔اپنے خیالات گھر کے لوگوں کے ساتھ شیئر کیجیے۔ آپ فون کے ذریعے بھی اپنے اساتذہ یا دوستوں کے ساتھ اس سے متعلق گفتگو کر سکتے ہیں۔<br>2۔لاک ڈاؤن کے دوران لوگوں کو پیش آنے والی پریشانیوں کو اپنے الفاظ میں لکھیے اور اپنے گھر کے بڑوں کے سامنے پڑھ کر سنائیے۔<br>موضوع: کہانی/ نظم/گیت سننا اور پڑھنا<br>1۔ اپنی پسند کے موضوع پر کہانی، نظم یا گیت وغیرہ لکھیے ۔ اس میں آپ اپنے والدین یا اپنے بڑوں کی مدد لے سکتے ہیں۔<br>2۔اپنی لکھی کہانی یا نظم کو کسی رسالے جیسے پیام تعلیم، بچوں کی دنیا، امنگ، گل بوٹے وغیرہ میں شائع ہونے کے لیے ای میل کے ذریعے بھیجد یجیے۔<br>ہفتہ-7<br>موضوع: کہانی/ نظم/گیت سننا اور پڑھنا<br>1۔ اپنی پسند کے موضوع پر کہانی، نظم یا گیت وغیرہ لکھیے ۔ اس میں آپ اپنے والدین یا اپنے بڑوں کی مدد لے سکتے ہیں۔<br>2۔اپنی لکھی کہانی یا نظم کو کسی رسالے جیسے پیام تعلیم، بچوں کی دنیا، امنگ، گل بوٹے وغیرہ میں شائع ہونے کے لیے ای میل کے ذریعے بھیجد یجیے۔<br>ہفتہ-8<br>موضوع: تحریری اظہار کرنا<br>1۔ ان موضوعات پر اپنے والدین کے ساتھ گفتگو کیجیے اور ان کے خیالات معلوم کیجیے۔ | این سی ای آر ٹی/ ریاست کی درسی کتب | 1۔ اپنی تخلیقی صلاحیت کا اظہار کہانی، نظم ، گیت وغیرہ کی شکل میں کرتے ہیں۔<br>2۔ درسی کتب کے علاوہ معیار کے مطابق دوسری تحریروں کو پڑھتے ہیں اور اپنی رائے ظاہر کرتے ہیں۔<br>3۔ رسمی اور غیر رسمی گفتگو کرتے ہیں۔<br>4۔ تحریریں لکھتے ہیں اور دیے گئے موضوع پر اظہار خیال کرتے ہیں۔ |

| | | |
|---|---|---|
| وہ اسکول میں کیا تبدیلی چاہتے ہیں؟<br>کیا پانچ کھلاڑیوں کے ساتھ کرکٹ کا میچ کھیلنا ممکن ہوسکتا ہے؟<br>مختلف ممالک کورونا کی وبا کو روکنے کے لیے کیا اقدام کر رہے ہیں؟<br>آبادی کی بڑھتی شرح کو کم کرنے کے لیے کیا تدابیر کی جاسکتی ہیں ؟<br>آپ اسی نوعیت کے دوسرے سوالات بھی اس میں شامل کرسکتے ہیں۔جوابات کی روشنی میں ایک مختصر مضمون لکھیے۔<br><br>**ہفتہ-9**<br>موضوع : کہانی /نظم لکھنا اور سنانا<br>1۔ اپنی پسند کے کوئی پانچ الفاظ اپنی کاپی پر لکھیے۔ان الفاظ کا استعمال کرتے ہوئے ایک کہانی لکھیے۔ اس کہانی کو ایک دو مرتبہ خود پڑھیے اور اس میں ترمیم و اضافہ کرتے ہوئے حتمی شکل دیجیے۔<br>2۔ اپنی تخلیق کو گھر کے افراد کے سامنے پڑھ کر سنائیے۔ ان کے مشوروں کی روشنی میں اس کو مزید بہتر بنائیے۔<br>3۔اسی طرح مختلف موضوعات پر نظم کہنے کی بھی کوشش کیجیے۔<br><br>**ہفتہ-10**<br>موضوع: ترجمہ کرنا<br>1۔ کسی دوسری زبان میں لکھی کہانی کا انتخاب کیجیے۔ یہ کہانی آپ کی درسی کتاب میں بھی شامل ہو سکتی ہے۔اس کہانی کااردو میں ترجمہ کیجیے۔<br>2۔کیا آپ اس کہانی میں کوئی تبدیلی کرنا چاہتے ہیں ؟ اگر ہاں ، تو ان تبدیلیوں کو اپنی نوٹ بک میں درج کیجیے۔<br><br>**ہفتہ -11**<br>موضوع : ڈائری لکھنا<br>1۔ اپنی ڈائری میں روزانہ لکھیں آپ نے پورے دن کون کون سے خاص کام کیے، آپ کو کیا اچھا لگا، آپ نے اپنے بڑوں کے کام میں کس طرح حصہ لیا۔<br>2۔ اپنے ارد گرد موجود مختلف فنون کے بارے میں گھر کے لوگوں کے ساتھ گفتگو کیجیے۔<br>3۔ کسی ایک چیز یا جاندار کی مختلف انداز میں تصاویر بنائیے اور ان میں رنگ بھریے۔<br>4۔ آپ کو کون سی تصویرسب سے زیادہ پسند آئی ؟ اس کے بارے میں بات چیت کیجیے۔<br><br>**ہفتہ-12**<br>موضوع: لغت تیار کرنا<br>1۔ درسی کتاب سے روزانہ پانچ الفاظ منتخب کیجیے اور لغت کی مدد سے ان الفاظ کا انگریزی متبادل تلاش کیجیے۔<br>2۔اپنے گھر کے بڑوں سے لغت /فرہنگ کے بارے میں معلوم کیجیے اور ان کی مدد سے ایک ایک لفظ کے معنی لکھ کر اپنی خود کی چھوٹی سی لغت/فرہنگ تیار کیجیے۔آپ اس میں تصاویر بھی شامل کر سکتے ہیں۔ | | |

## విషయం : పరిసరాల విజ్ఞానం (5వ తరగతి)

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| **విద్యార్థి** | | **5వ వారం** |
| l సాంకేతిక పరిజ్ఞానం యొక్క ఉపయోగం, తమ దైనందిన జీవితంలో ప్రాథమిక అవసరాల (ఆహారం, నీరు మొ॥) లభ్యతను వివరిస్తారు. (**ఉదా:**పొలంనుండి కంచంలోనికి, గింజనుండి రోటీకి, సంరక్షణ పద్ధతులు, నీటి వనరుల నిల్వ మరియు జాడ) | Jadon ka Jadoo https :// www.youtube.com/ | l పిల్లలు మూడు పాత్రలు తీసుకుని ప్రతిదాంట్లో కొన్ని శనగలు వేయాలి. మొదటి పాత్రలో శనగలు మునిగేలా నీరు పోయాలి. రెండవ పాత్రలోని శనగలను తడిదూదిలో/ తడిబట్టతో కప్పి ఉంచాలి. మూడవ పాత్రలో నీరు లేకుండా అలాగే ఉంచాలి. ప్రతిరోజూ మూడు పాత్రల్లో వచ్చే మార్పులను గమనించి పట్టికలో నమోదు చేయాలి.<br>1. ఎన్ని రోజులలో శనగలు మొలకెత్తాయి ?<br>2. ఏ పాత్రలో శనగలు మొదట మొలకెత్తాయి ?<br>3. ఏ పాత్రలో శనగలు మొలకెత్తలేదు? ఎందుకు ?<br>4. లింకులో ఇచ్చిన వీడియోను చూడండి. |
| | | **6వ వారం** |
| l పరిశీలనలు, అనుభవాలు, సమాచారాన్ని వ్యవస్థీకృత పద్ధతిలో నమోదు చేస్తారు. (పట్టికలు/స్కెచ్‌లు/ బార్‌గ్రాఫ్‌లు/ పై చార్ట్‌లు) కారణాలు, ప్రభావాల మధ్య సంబంధాన్ని స్థాపించడానికి కృత్యాలలో నమూనాలను ఊహించి చెప్తారు. | Blow Hot Blow Cold https://www.youtube.com/watch?v=nhwLy17Nq1g watch?v=IyBrcRrlVBo | l మనకు చలిగా అనిపించినప్పుడు వెచ్చదనం కోసం అరచేతుల్లోకి వేడిగాలిని ఊదుతాము కానీ కప్పులోని వేడిపాలు చల్లబడడానికి కూడా అదే వేడిగాలిని ఊదుతాము. ఈ విషయం అర్థం చేసుకోవడానికి లింకులో ఇచ్చిన వీడియో చూసి అందులో చెప్పిన/ చూపిన కృత్యాలను చేయండి. |
| | | **7వ వారం** |
| l వివిధ లక్షణాలను దృగ్విషయ పరిస్థితులను అంచనా వేస్తారు. ప్రాదేశిక పరిమాణాలను (దూరం, ప్రాంతం, పరిమాణం, బరువు, కాలం) సాధారణ సాధనాలను ఉపయోగించి దృవీకరిస్తారు. (**ఉదా :** తేలడం, మునగడం, కలపడం, ఆవిరైపోవడం, | | l కలప, లోహం, ప్లాస్టిక్, గాజుతో తయారు చేయబడిన వస్తువులను సేకరించి అవి నీటితో నిండిన బకెట్‌లో తేలుతున్నాయో, మునుగు తున్నాయో పరీక్షించడానికి పిల్లలకు సహాయం చేయండి.<br>l వివిధ ఆకారాలలో ఉన్న వస్తువులను సేకరించండి.<br>ప్లాస్టిక్ – బౌలు, స్పూను<br>చెక్క – చెక్కదిమ్మ, ఐస్‌క్రీమ్ పుల్ల<br>గాజు – (బౌలు) గిన్నె, ప్లేటు (కంచం)<br>స్టీలు – పిన్ను, స్పూను, గిన్నె<br>అల్యూమినియం రేకుముక్క – చుట్టిన అల్యూమినియం రేకు.<br>కాగితం – విడికాగితం, పడవ, బంతి తేలే వస్తువును ముంచడానికి, మునిగే వస్తువును తేల్చడానికి ప్రయత్నించండి.<br>l పిల్లలు గ్లాసులో నీరు తీసుకుని అందులో ఒక స్పూను ఉప్పు, పంచదార, కాఫీపొడి, చాక్‌పీసుపొడి, పాలపొడి మొదలైనవి ఒకటొకటిగా కలిపి వారు గమనించిన పరిశీలనలను నమోదు చేయవచ్చు. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు<br>(ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| మొలకెత్తడం, పాడైపోవడం శ్వాస, రుచి, మొదలగునవి)<br>• పరిశుభ్రత, ఆరోగ్యం, వ్యర్థాల నిర్వహణ, విపత్తు/అత్యవసర పరిస్థితులను మరియు వనరుల రక్షణ లేదా ఆదా చేసే పద్ధతులను సూచిస్తారు. వెనుకబడిన లేదా కోల్పోయిన వారి పట్ల సున్నితత్వాన్ని ప్రదర్శిస్తారు.<br>• వివిధ వస్తువుల చిహ్నాలు, దిక్కులు, స్థానాలను గుర్తిస్తారు. ప్రాంతం యొక్క మైలురాళ్ళు/ మ్యాప్‌లో సందర్శించిన ప్రదేశాలను గుర్తిస్తారు. ఒక ప్రాంతానికి చేరే దిక్కులను, దిశలను అంచనా వేస్తారు.<br>• జంతువులు, మొక్కలు, మానవులలో ఆధారపడటాన్ని వివరిస్తారు.<br>(**ఉదా :** జంతువుల నుండి జీవనోపాధి పొందుతున్న వారు, విత్తన వ్యాప్తి మొదలగునవి)<br>• వివిధ పద్ధతులు, ఆచారాలలో వచ్చిన మార్పులు, నాణేలు చిత్రపటాలు, స్మారక చిహ్నాలు, మ్యూజియంల ద్వారా గత మరియు ప్రస్తుత పద్ధతులను కనుగొంటారు. | | కరిగిన పదార్థాలు, కరగని పదార్థాలను తెలుసుకోవచ్చు.<br>• విద్యార్థులు పైన చేసిన కృత్యానికి సంబంధించి ప్రశ్నలను వాటికి సరియైన సమాధానాలను రాయవచ్చు. తరువాత తరగతిలో ఉపాధ్యాయునితో చర్చించవచ్చు. |
| | | **8వ వారం** |
| | | • మీ ఇంట్లో, మీ చుట్టుప్రక్కల వివిధ వృత్తుల వారిని, వారి కార్యకలాపాలను పట్టిక రూపంలో వ్రాయవచ్చు.<br>(వ్యవసాయం, పారిశుధ్య కార్మికులు, వైద్యం, సెక్యూరిటీ, బోధన, బ్యాంకు, డిజైన్‌పని, టైలరింగ్, భవన నిర్మాణం, ఫొటోగ్రఫీ, పాడటం, నాట్యం, వంట మొదలైనవి)<br>• పై వాటిని జీవన మనుగడకు అవసరమైన మరియు అవసరంలేని వాటిగా వర్గీకరిస్తారు.<br>• చాలామంది ప్రజలు ఇంట్లోనే ఉన్నప్పుడు ఇప్పటికీ పనులు చేస్తున్న వారి గురించి ఏమనుకుంటున్నారో పిల్లలు వారి మాటల్లో చెబుతారు. |
| | | **9వ వారం** |
| | | • పిల్లలు తమ జనన ధృవీకరణ పత్రాన్ని పరిశీలించి వారి తల్లిదండ్రులు/ ఉపాధ్యాయులు/ పెద్దలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెబుతారు. పిల్లలు జనన ధృవీకరణ పత్రానికి సంబంధించి ప్రశ్నలను కూడా తయారుచేయవచ్చు. 'మేరా జనమ్ కార్డ్' అనే వీడియో ఇందుకు సహకరిస్తుంది.<br>• పిల్లలు వివిధ టీకాలు, సంబంధిత వ్యాధులు మరియు ఇతర సమాచారం గురించి తెలుసుకోవడానికి టీకా కార్డును చదవవచ్చు. |
| | | **10వ వారం** |
| | | • వీడియోను చూసి దారం నుండి దుస్తుల దాకా జరిగే దారపు ప్రయాణాన్ని అర్థం చేసుకుని వర్ణిస్తారు. చిత్రాల రూపంలో తగు శీర్షికతో వాటిని వర్ణించవచ్చు. |
| | | **11వ వారం** |
| | | • మీరు మీ స్నేహితులతో కలిసి ఏయే ఆటలు ఆడతారు ?<br>• ఏ ఆట గురించి నీవు విన్నావు కానీ ఇప్పటి వరకు ఆడలేదు ?<br>• నువ్వు ఏ ఆటను ఆడడానికి ఇష్టపడతావు కానీ ఆడలేకున్నావు ? ఎందుకు ? |

| అభ్యసన ఫలితాలు | వనరులు | వారం వారీగా సూచించే కృత్యాలు (ఉపాధ్యాయ సహకారంతో తల్లిదండ్రుల మార్గదర్శకత్వంతో) |
|---|---|---|
| పెద్దలతో మాట్లాడడం ద్వారా విషయాలను కనుగొంటారు. (**ఉదా :** వ్యవసాయం, సహజ వనరుల సంరక్షణ, పండుగలు, దుస్తులు, రవాణా, పనిముట్లు, వృత్తులు, ఇళ్ళు కట్టడాలు, వంటచేయడం, తినడం, పనిచేయడంలో పద్ధతులు)<br>• దైనందిన జీవితంలో వివిధ సంస్థల పాత్ర మరియు విధులను వివరిస్తారు. (బ్యాంకు, పంచాయితీ, సహకార సంస్థలు, పోలీస్‌స్టేషన్ మొదలగునవి) | | • వయస్సు, కులం, లింగం మొదలైన వాటితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ అన్ని ఆటలను ఆడవచ్చని మీరు అనుకుంటున్నారా ?<br>**12వ వారం**<br>• సైట్‌ను సందర్శించి విపత్తులు/ అత్యవసర పరిస్థితుల్లో అనుసరించాల్సిన భద్రతా చర్యల గురించి తెలుసుకోండి. మీరు నివసించే ప్రాంతానికి అత్యంత సంబంధితమైన కిట్‌ను సమీకరించటానికి ప్రయత్నించండి. |

# కళావిద్య

## I - V తరగతులు :

కళావిద్య అనునది 'దృశ్యకళ' మరియు 'ప్రదర్శనాకళ' అను విషయములు కలిగి ఉండును. దృశ్యకళలో చిత్రలేఖనము, రంగులు వేయడం, ముద్రణ, కాగితపు నమూనాలు, గోడలపై రంగులు వేయడం, మట్టితో నమూనాలు తయారుచేయడం, కుండలను తయారుచేయడం, రంగవల్లులు తీర్చిదిద్దడం, తోలుబొమ్మలు మరియు వివిధరకాల మాస్కులు (తొడుగులు) తయారుచేయడం, చేతిపనులు, ఫోటోగ్రఫీ తదితర అంశాలు ఉంటాయి. ప్రదర్శనాకళలు అనగా సంగీతము, నృత్యము, తోలుబొమ్మలాట, రంగస్థలం, కథలను చెప్పడం వంటి అంశాలు ఉంటాయి. ఈ స్థాయిలో పిల్లలు నేర్చుకొనే వారి ఇతర సబ్జెక్టులకు సంబంధించిన విషయం, భావనలు ఇందులో పొందుపరచబడి ఉంటాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు అభ్యసనా విధానాన్ని మూల్యాంకనం చేయాలేకాని అంతిమంగా సాధించిన ఫలితాన్ని కాదని గ్రహించాలి. కళాత్మక విద్య అనునది భావనాతక స్వభావం కలది కాబట్టి విద్యార్థి భావనలకు నిర్దిష్టమైన సరిహద్దులను ఉంచరాదు. ఏదేని ఒక వస్తువుపట్ల గాని విషయంపట్లగాని వారికి గల భావనలకు అవధులనేవి లేకుండా చేయాలి.

ఉపాధ్యాయుల వెసులుబాటు కొరకు కృత్యాధార క్యాలండరు రెండు భాగములుగా చేయబడింది. అవి ఎ) దృశ్యకళ మరియు బి) ప్రదర్శనాకళ. ప్రాథమిక స్థాయి కళావిద్య పాఠ్యప్రణాళిక, జాతీయ విద్యాప్రణాళికా చట్రము, 2005 వారు నిర్దేశించిన ప్రకారము రూపకల్పన గావించబడినది.

**పార్టు A :** దృశ్యకళా విద్య ఈ ప్రాథమిక స్థాయిలో పిల్లలకు ప్రాథమిక విషయాలను పరిచయంచేసేదిగా ఉంటుంది. అవి

1. వారి పరిసరరాలలోని వస్తువుల రూపము, ఆకారము, మరియు పరిమాణము.
2. సామాన్యవస్తువులు/పూవులు/పండ్లు/కూరగాయల/జంతువులు మరియు మనుష్యుల పేర్లు, రంగులు
3. వివిధ రకాల ఉపరితలములు అనగా మెత్తగా, మృదువుగా, గట్టిగా గరకుగా మొదలైనవి.
4. 2D మరియు 3D వస్తువుల కూర్పును నేర్చుకొనుట, రంగులు మరియు రూపములను సృజనాత్మకంగా ఉపయోగించుట, 3- వస్తువులను సంస్థాపన చేయగలగడం, ప్రకృతి దృశ్యాలు/సముద్రతీర దృశ్యాలను గీయడం, కాలాలు, క్రీడలు, ఉద్యానవనాలు, పరిస్థితులు, నమూనాలను అమర్చుట, అల్లికలను తయారుచేయుట ఆధారముగా మొదలైనవి కూర్చుట.
5. 2D – మరియు 3D – పద్ధతులను కావలసిన సామగ్రిని, పరికరములను మరియు పద్ధతులను అన్వేషించుట, అనగా, చిత్రలేఖనము, రంగులు వేయడం, ముద్రణ, కొల్లాజ్ తయారీ, పోస్టర్ తయారీ, కాగితపు నమూనాలు, మట్టితో నమూనాలు, కుండల తయారీ, ప్రాంతీయ చేతిపనులు ఈ వస్తువులను తయారు చేయుట, మాస్కుల తయారీ మొదలైనవి.
6. కళాకృతులను, వాటి స్వభావములను అభినందించడం.

## I - III తరగతులు :

పద్ధతులు మరియు కావలసిన సామగ్రి : ఈ దశలో 'గమనించడం', 'అన్వేషించడం' అను విషయముల మీద ఎక్కువ దృష్టి పెట్టవలసిన అవసరం ఉన్నది. అంతిమ ఫలితం ఏమైనప్పటికీ, 'అభ్యసనా పద్ధతిని' మాత్రమే పరిగణనలోనికి తీసుకోవాలి. ఇంటివద్ద మరియు సులభంగా లభ్యమయ్యే వనరులను మాత్రమే కళావిద్యకు సూచించాలి. ఈ వయసు పిల్లలు వారికి లభించే సామగ్రి, వస్తువులతో ప్రయోగాలు చేయడమంటే ఎంతో ఆనందిస్తారు. వారు తయారుచేసిన దానిపై వారినే వివరించమని అవకాశం ఇస్తే, పిల్లలు దానిని ఎక్కువ ఇష్టపడతారని పరిశోధనలు తెలుపుతున్నాయి. కాబట్టి, పిల్లలు ఆ పనితనం యొక్క గొప్పతనాన్ని, అనుభావాన్ని వారే చెప్పగలిగే అవకాశం ఇవ్వాలి మరియు వారిని అభినందిస్తూ ఉండాలి. పిల్లల కళాత్మక అభివృద్ధిని మూల్యాంకనం చేయుటకుగాను, వారు తయారుచేసిన వాటిని పోర్టుఫోలియో రూపములో భద్రపరచమని వారిని ప్రోత్సహించవలెను.

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
| --- | --- | --- |
| **విద్యార్థి**<br>• తన పరిసరాలలోని వస్తువుల యొక్క వివిధ ఆకారములను మరియు పరిమాణములను చిత్రించి రంగులు వేస్తాడు.<br>• పండ్లు,కూరగాయలు,పెట్టెలు, ఇళ్ళు, జంతువులు మొదలైనవి వాని వివిధ ఆకారముల మట్టి నమూనాలు తయారు చేయగలడు.<br>• వివిధ రకములైన ఉపరితలములను గుర్తించి, వాని పేర్లని తెలుప గలుగుతాడు<br>• పరిశీలన, అన్వేషణ వంటినైపుణ్యాలను అభివృద్ధి పరచుకొని తన పరిసరాల పట్ల స్పృహను కలిగి ఉంటారు.<br>• పరిసరాలను శుభ్రంగా ఉంచాలనే బాధ్యతను తీసుకుంటారు.<br>• 2D మరియు 3D ఆకారములలో వస్తువులను అమర్చగలగుతారు.<br>• నేను, నా కుటుంబము, నా పాఠశాల, మా ఆటస్థలం వంటి అంశాల గురించి చిత్రాలను గీయడం/రంగులు వేయడం.<br>• వారి వయసుకు సరిపోయే పద్ధతులను నేర్చుకొంటారు. అవి : చేతి అచ్చులు/ బొటన వేలి ముద్రణ, ఊదుతూ వేసే చిత్రాలు, బ్లాక్ ముద్రణ, కత్తిరించి-అతికించడం, ఊలు, నూలు వంటి వాటితో బొమ్మలు చేయడం, మట్టి నమూనాలు చేయడం. | **వారము 5**<br>**కృత్యము 1 :**<br>• దళసరి కార్డుషీట్‌తో 'వ్యూఫైండర్' తయారు చేయుట<br>• **పద్ధతి :** దళసరి కాగితము/ కార్డు లేదా పాత నోటుపుస్తకము యొక్క కవరు గాని తీసుకోండి. దాని మధ్యభాగములో 5 సెం.మీ × 3 సెం.మీ. కొలతలతో దీర్ఘచతురస్రాకారములో కత్తిరించండి. దాని నుండి చూస్తూ మీ గది/ ఇల్లు /తోట, పరిసరాలు గమనించి, ప్రశంసిస్తూ కొన్ని వాక్యములు వ్రాయండి. దానిని స్కెచ్ రూపములో ఫైలులో భద్రపరచండి.<br>• స్మార్ట్‌ఫోన్ కలవారు దానిలోని వ్యూఫైండర్ ద్వారా ఫోటోలు తీసి జాగ్రత్తపరచండి.<br>**వారము 6**<br>**కృత్యము 2 :**<br>• సామాన్య ఇతివృత్తాలు అనగా నేను, నా కుటుంబము, మా పాఠశాల, మా పార్కు, మొదలైనవి ఆధారంగా చిత్రాలను గీసి, రంగులు అద్దుట.<br>**వారము 7**<br>**కృత్యము 3 :**<br>• పత్రములు, పూవులు, ఇసుక, గవ్వలు, రంగురంగుల గులకరాళ్ళతో మీ గది ముందుగాని లేని మీ ఇంటి ముందుగాని రంగవల్లిని తీర్చి దిద్దండి<br>**వారము 8**<br>**కృత్యము 4 :**<br>• నా ఇల్లు, నా కిష్టమైన వృక్షాలు, సూర్యుడు, నక్షత్రాలతో కూడిన రాతిరి ఆకాశము మొదలగు అంశాల నేపథ్యంతో, కత్తిరించి-అతికించే పద్ధతిలో సృజనాత్మకంగా దృశ్యాలనుగాని వస్తువులను గాని తయారుచేయండి. | • ఇంటిసామాగ్రి, పెంపుడు జంతువులు, మనుష్యులు, మొక్కలు, వృక్షాల యొక్క బొమ్మలు/సహజమైనవి.<br>• డ్రాయింగు పుస్తకము/నోటు పుస్తకము<br>• ముందుగానే ఇంటివద్ద తయారు చేసుకొన్న మట్టి లేదా కుమ్మరి వాని నుండి తెచ్చుకోవడం<br>• స్క్రాప్ పుస్తకము కొరకు పుస్తకము వాడేసిన నోటు పుస్తకము లేదా కాగితములు<br>• రంగు సుద్ద ముక్కలు<br>• బొగ్గుముక్కలు<br>• ఇంటివద్ద లభించే ఆకులు, పూలు, పొదలు మొదలగు వాటి నుండి స్వయంగా రంగులు తయారు చేయడం.<br>• పాత మ్యాగజైన్‌లు/వార్తాపత్రికలు.<br>• ఇంటివద్దనే తయారు చేసుకున్న జిగురు (మైదా)<br>• యూట్యూబ్ వీడియోలు వీక్షించడానికి స్మార్ట్ ఫోన్‌లు మరియు కంప్యూటర్‌లు (సౌలభ్యం ఉంటేనే)<br>• నీవు తయారు చేసిన కళాకృతులను పాఠశాల వెబ్‌సైట్‌నందుకాని, యుట్యూబ్ నందుగాని అప్‌లోడ్ చేయుటకు స్మార్ట్‌ఫోన్ ఎక్కువ ఉపయోగకరము. దాని ద్వారా మీ ఉపాధ్యాయులు కూడా షేర్ చేయవచ్చు.<br>• అందరూ కలసి వీక్షించే కొన్ని T.V ఛానళ్ళు అవి డిస్కవరీ, యానిమల్ ప్లానెట్ మొదలగునవి సిఫార్సు చేయవచ్చు. |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| | (కాగితములను చిన్నచిన్న ముక్కలుగా చేసి వారికి నచ్చిన ఆకారములోగాని, వస్తువుగాగాని పేర్చడం అనేది పిల్లలకు చాలా ఇష్టమైన ప్రక్రియ). ఇంటిలో చిన్నాపెద్దా అందరూ కలిసి ఈ పనిలో పాల్గొంటే ఎంతో ఆనందించవచ్చు. ఇంటిలోని పాత మ్యాగజైనులు రంగులతో మందముగా ఉంటాయి. కాబట్టి వాటిని ఉపయోగించుకోవచ్చు.<br>**వారము 9**<br>**కృత్యము 5 :**<br>• రంగులలో ముంచిన దారాలతో డ్రాయింగు పుస్తకము / కాగితముపై వివిధ అల్లికలను తయారుచేయుట.<br>• **సూచనలు :** 15 అంగుళములు పొడవు ఉన్న దృఢమైన నూలు దారము తీసుకొని ఒక అంచువైపు పట్టుకొని ఏదేని నీ కిష్టమైన రంగులో ముంచండి. A-4 కాగితము తీసుకొని, మధ్యలోకి పట్టుకొని, రంగులో ముంచిన దారాన్ని ఆమడతలో ఉంచి చుట్టినట్లుగా పెట్టండి. ఇపుడు కాగితమును మడిచి గట్టిగా అదిమి, దారము పొడిగా ఉండే రెండవవైపునుండి బయటకు లాగండి.<br>• అద్భుతంగా కాగితము మధ్యగీత ఆధారంగా అటు, ఇటు సౌష్టవ ఆకారములో వివిధ అల్లికలు ఏర్పడతాయి.<br>• 'దర్పణ ప్రతిబింబాలు', 'సౌష్టవాకార' భావనలను ఈ కృత్యము ద్వారా వివరించవచ్చు. | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| | **వారము 10**<br>**కృత్యము 6 :**<br>ı నీ ముఖమును పోలిన మాస్కును (తొడుగు) మందపాటి కాగితముతో తయారుచేయుట. రంగులు, ఊలుదారాల ముక్కలు, దారాలు, వస్త్ర పేలికలు మొదలైనవి ఉపయోగించి అలంకరించుట.<br>ı ఈ నైపుణ్యసాధన కొరకు పాత వార్తా పత్రికలను గాని లేదా ఒకవైపు వాడిన కాగితములను గాని వాడవచ్చు.<br>ı మాస్కుల తయారీకి కావలసిన ప్రాథమిక నైపుణ్యాలను ఉపాధ్యాయులు ముందుగా వారికి ప్రదర్శించి నేర్పాలి.<br>అవి<br>1. మాస్కు, సౌష్టవ ఆకారములో ఉంటుంది కాబట్టి మధ్యకు మడచిన కాగితముతో సమభాగాలుగా చేసి కృత్యము ప్రారంభించ వచ్చు.<br>2. మధ్యలైను ఆధారము చేసికొని కళ్ళు, ముక్కు మరియు నోరు భాగాలను చిత్రించుకోవాలి.<br>3. కళ్ళకొరకు గుర్తించిన భాగమును కత్తిరించండి.<br>4. రంగులు వేసి, అతికించిగాని/దేని పైనా గ్రుచ్చికాని పెట్టి నీకు నచ్చిన విధముగా నీ మాస్కును అలంకరించుకోవచ్చు.<br>5. తయారుచేసిన మాస్కును కళ్ళు కనిపించునట్లు పెట్టుకొని రెండువైపుల అంచులలో రెండు దృఢమైన దారమును గాని, ఎలాస్టిక్ బ్యాండ్‌గాని ఉపయోగించి మీ ముఖముపై తగిలించుకోండి.<br>ı ఇపుడు నీకు ఒక క్రొత్త ముఖము వచ్చింది. సంతోషంగా లేదా విచారముగా కనిపించే మాస్కులను కూడా ఈ విధముగా చేయవచ్చు.<br>**నోట్ :** ఇంటిలోని పెద్దవారు మరియు తల్లిదండ్రులు, పిల్లలు ఈ కృత్యము చేయునపుడు కత్తెరతో చేయు పనులలో సహాయము చేయవలెను. | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| | **వారము 11**<br>**కృత్యము 7 :**<br>ı నీకు ఇష్టమైన జంతువును పోలిన మాస్కును మందపాటి కాగితముతో తయారుచేయండి.<br>ı రంగులు, ఊలు దారాలు, దారాలు, పాత బట్టలు, బట్టల ముక్కలు, కళ్ళు కొరకు బొత్తాములు మొదలైనవి ఉపయోగించవచ్చు.<br>ı నైపుణ్యా సాధన కొరకు పాత వార్తా పత్రికలు గాని లేదా వాడేసిన కాగితములను గాని వాడవచ్చు.<br>ı తయారుచేసే పద్ధతి ఒకటే అయినప్పటికీ, ప్రత్యేకముగా జంతువుల మాస్కుల తయారీకి ఎంతో సాధన అవసరము.<br>**వారము 12**<br>**కృత్యము 8 :**<br>ı నీ గదిలో నీవు తయారుచేసిన మాస్కును కళాత్మకంగా ప్రదర్శించు.<br>ı నీవు తయారుచేసిన మాస్కుకన్నా రెండింతల పెద్దదైన మాస్కును తీసుకొని, రంగుబేధముకల కాగితము షీటుపై ఆతికించండి. దానిపై నీ మాస్కును పెట్టి అతికించడం లేదా టేపు వేయడంగాని చేయండి. దాని ఆధారంగా క్రిందకు కాళ్ళు, చేతులు శరీరభాగములు గీయండి. అంచులు గీసి దానిని మీ గది గోడపై ప్రదర్శించండి.<br>ı దీనిని ఫోటో రూపములోగాని లేదా స్కెచ్ రూపములోగాని తీసుకొని ఫైలులో భద్రపరచండి. | |

## IV - V తరగతులు :

పద్ధతులు మరియు కావలసిన సామాగ్రి. ఈ వయసు పిల్లలు ఈ పాటికే కొన్ని మెళుకువలను, కళావిద్యకు సంబంధించిన పదజాలమును తెలిసికొని ఉంటారు. కావున ఇక అన్వేషించడం, ప్రయోగము చేయడం, సృష్టించడం మరియు ప్రదర్శించడం అను అంశాలపై ఎక్కువ దృష్టి పెట్టాలి. జయాపజయాలు, అంతిమ ఫలితాలపై సంబంధం లేకుండా స్వేచ్ఛగా ప్రయోగాలు చేసి ప్రదర్శించే అవకాశం పిల్లలకు కల్పించాలి. కళాకృతులను తయారుచేయడానికి అవసరమైన సామగ్రిని ప్రాంతీయంగాను మరియు సౌలభ్యంగాను లభించేవి సూచించాలి.

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • తాను చూచే వస్తువులలో జ్యామితి ఆకారాలను గుర్తిస్తాడు.<br>**అవి :** వస్తు సామగ్రి, కట్టడములు, విగ్రహాలు, మొక్కలు మరియు వృక్షాలు<br>• తన కిష్టమైన వస్తువులను చిత్రీకరించి, వానికి సరిపోయే రంగులు వేస్తాడు.<br>• నా గురించి, నా కుటుంబము, మా పాఠశాల, మా పార్కు మొదలగు విషయాల నేపథ్యాలను తెలుసుకొని చిత్రాలు గీసి రంగులు వేస్తాడు.<br>• గౌణ రంగుల పేర్లను తెలుసుకుంటాడు.<br>• గౌణ రంగుల నుండి వచ్చే ఇతర షేడ్‌లతో చార్టును తయారుచేస్తాడు. | **వారము 5**<br>**కృత్యము 1 :**<br>• సాధారణంగా వారు చూచే/ కనుగొన్న వస్తువులు నమూనాలు, తయారు చేయడం అనగా ఫర్నిచరు, ప్రయాణసాధనాలు, జంతువులు, మరియు పక్షులు, పండ్లు, కూరగాయలు మొదలగు వాని మట్టి నమూనాలు తయారు చేయండి.<br>• తయారుచేసిన అన్ని నమూనాలను వీడియోగా తీసి నీ స్నేహితులకు, ఉపాధ్యాయులకు పంపించండి.<br>**వారము 6**<br>**కృత్యము 2 :**<br>• స్పాంజి, దారము, గులకరాళ్ళు, మేకు–తలభాగము, ఆకులు మొదలైనవి ఉపయోగించి బోర్డరు డిజైన్లు బ్లాకు ముద్రణగా వేయండి.<br>• మెత్తని చెక్క లేకా కూరగాయల వ్యర్థాలు/పండ్ల తొక్కలు మొదలైనవి ఉపయోగించి నీ స్వంత ఆలోచనతో డిజైన్లు వేయండి.<br>• నీవు చేసిన కళాత్మక ప్రదర్శనను వీడియోగాని/ ఫోటోగాని తీసి ఉపాధ్యాయులకు/కుటుంబ సభ్యులకు, స్నేహితులకు పంపించండి. | • డ్రాయింగు పుస్తకము/ నోటు పుస్తకము, చార్టు మొదలైనవి.<br>• సూచనలు కొరకు ప్రాంతీయ కుడ్యచిత్రాల, రంగోలీలు ఉన్న బొమ్మలు.<br>• ఇంటివద్ద ముందుగానే మట్టి నమూనాల మట్టిని తయారు చేసుకొనుట.<br>• వాడేసిన నోటు పుస్తకము/చార్టులు స్క్రాప్ పుస్తకమునకై వాడవచ్చు.<br>• ఇళ్ళ వద్ద లభించే ఆకులు, పూలు, రంగులు తయారు చేయుట.<br>• బ్రాండెడ్ రంగుల కంటే స్థానికంగా దొరికే రంగులకు ప్రాధాన్యమివ్వాలి. |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • తన గది, తమ ఇల్లు, సరిహద్దు గోడలు మొదలగు వానిని 2D మరియు 3D చిత్రములతో అందంగా తీర్చిదిద్దుతాడు.<br>• గృహ వినియోగ వస్తువులు, చెక్క, నూలు, ఉన్ని, సిల్కు మొదలైనవి వాని ఉపరితలములను గుర్తించి, ప్రశంసిస్తాడు.<br>• బొటనవేలు ముద్రణ, బ్లాక్ ముద్రణ, ఊదు-ముద్రణలతో వివిధ అల్లికలు సృష్టించగలడు. | **వారము 7**<br>**కృత్యము 3 :**<br>• సజలీకరించబడిన రంగులు / సిరాను పేపరుపై బొట్టు-బొట్టుగా వేసి, అన్నివైపుల నుండి స్ట్రాతో ఊదండి.<br>(ఈ పనిచేయునపుడు పిల్లవాడు తాను ఊహించ లేని దృశ్యాలను కాగితముపై చూచి, తన సృజనాత్మ కతకు తానే ముగ్ధుడై, అవధులు లేని ఆనందాన్ని పొందుతాడు. ఈ కృత్యము చేయుట వలన మన ఊపిరితిత్తులకు వ్యాయామము చేసినట్లవుతుంది.) | • పాత చార్టులు మ్యాగజైన్‌లు లేదా వార్తా పత్రికలు |
| • ఉన్ని, కాటన్, లేదా వస్త్ర పేలికలను లోపల కూర్చి. చేసే బొమ్మలను తయారు చేయగలడు.<br>• చుట్టడం, రాయితో నొక్కడం, గ్రుచ్చడం వంటి పద్ధతులు ఉపయోగించి మట్టి నమూనాలు తయారు చేస్తాడు. | **వారము 8**<br>**కృత్యము 4 :**<br>• జానపద పద్ధతులతో పక్షులను, జంతువులు, పండ్లు, కూరగాయలు మొదలైనవి లోపలి కూరి, నింపి చేసే బొమ్మలను తయారుచేయుట | • జిగురు, స్పాంజి వివిధ రకములైన బట్ట ముక్కలు ఇసుక, ఊలు, ఈకలు, కుండలు చేసే మట్టి మొదలైనవి. |
| • పరిశీలించడం, అన్వేషించడం, ప్రయోగాలు చేయడం, సమస్యా సాధనలు వంటి నైపుణ్యాలను ప్రదర్శిస్తాడు. | **వారము 9**<br>**కృత్యము 5 :**<br>• 'జల సంరక్షణ', 'చెట్లను రక్షించుట-పర్యావరణాన్ని కాపాడుట', 'నా నోరు, ముక్కు, కళ్ళను తాకేముందు, నేను నా చేతులను శుభ్రం చేసుకుంటాను' 'నేను నా దేశమును ప్రేమిస్తున్నాను' 'నేను పెద్దలను గౌరవిస్తాను', మొదలగు సామాన్య అంశాల నేపాథ్యాలను కూర్చుకుంటూ, ప్రకటనా పత్రము (పోస్టరు) ను తయారు చేయండి.<br>ఉపాధ్యాయులు/తల్లిదండ్రులు తమ పిల్లలకు దృశ్యమునకు, పోస్టరునకు గల తేడాను, పోస్టరు యొక్క లక్షణములను వివరించాలి. అవి పోస్టరు<br>1. శీర్షిక (కాప్షన్), సందేశము ఉండాలి.<br>2. శీర్షిక ప్రత్యేకముగా ఉండి, చూడగానే చదివే విధముగా ఉండాలి. | • స్మార్ట్‌ఫోన్ మరియు కంప్యూటర్ సౌలభ్యం ఉన్న యెడల "కళాకృతుల తయారీ, ప్రదర్శనలు రికార్డు చేయవచ్చు. U-tube, NROER, NCERT నందు లింకులు, వీడియోలు వీక్షించడానికి సహాయపడతాయి.<br>• స్మార్ట్ ఫోన్‌తో రికార్డుచేసి పాఠశాల వెబ్‌సైట్, U-tube నందు అప్‌లోడ్ చేసి మీ ఉపాధ్యాయులకు పంపించవచ్చు.<br>• అందరూ కలసి వీక్షించే ఛానళ్ళను సిఫార్సు చేయవచ్చు.<br>**అవి :** డిస్కవరీ, యానిమల్ ప్లానెట్ మొదలైనవి. |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • తన పరిసరాల శుభ్రత పట్ల పూర్తి అవగాహన, స్పృహ కలిగి ఉండి వాటిని సుందరంగా తీర్చిదిద్దే బాధ్యతను స్వీకరిస్తాడు.<br>• సామాజిక అంశాలపై మాట్లాడటం, వ్యక్తిగత, సామాజిక విలువలు పాటించుటకై సాధన మొదలుపెడతాడు. | 3. క్యాప్షన్‌కు సరిపోయే బొమ్మలు/వివరణలు ఉండాలి. వీటికోసం కేవలము 3 రంగులను మాత్రమే ఉపయోగించమని చెప్పాలి.<br>పోస్టరు రంగుల సౌలభ్యం లేనప్పుడు, కలములు, పెన్సిళ్ళతోనో, మరియు ఇతర రంగులతోనో వేయమని చెప్పండి.<br>**వారము 10**<br>**కృత్యము 6 :**<br>• ఆకులు, పూలు, ఇసుక, గవ్వలు, రంగురంగుల గులకరాళ్ళు మొదలైనవి ఉపయోగించి మీ ఇంటి ముందు రంగవల్లులను వేయండి. వాటిని ఫోటో/స్కెచ్‌గా తీసుకొని పోర్టుఫోలియో కొరకై భద్రపరచండి.<br>**వారము 11**<br>**కృత్యము 7 :**<br>• నీ ముఖానికి సరిపోయేట్లు మందపాటి కాగితముతో మాస్కు తయారుచేయండి.<br>• రంగులు, ఊలు ముక్కలు, దారము, పాత వస్త్రాలుతో, జుత్తు అమరిక, కళ్ళు మొదలైనవి నీకు నచ్చిన విధముగా తయారుచేయండి.<br>• నైపుణ్య సాధనకై పాత వార్తా పత్రికలు లేదా ఒకవైపు వాడిన కాగితములు ఉపయోగించవచ్చు.<br>• మాస్కులు సౌష్టవ ఆకారములో ఉంటాయి కాబట్టి కాగితమును రెండు సమ భాగాలుగా మధ్యలోకి మడిచి, తద్వారా ఏర్పడిన మధ్యగీత ఆధారముగా మొదలుపెట్టండి.<br>1. మధ్యగీతను ఆధారముగా చేసుకొని కళ్ళు, ముక్కు, నోరు భాగాలను గీయండి.<br>2. కళ్ళకు కావలసిన భాగములో కత్తిరించండి.<br>3. రంగులు వేసి, నీకు నచ్చిన విధముగ దానిని అలంకరించుకోండి. | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| | 4. దృఢంగా ఉండే దారముతో లేదా ఎలాస్టిక్ బాండ్‌తో రెండు అంచుల నుండి కట్టుకొని మీ ముఖముపై తగిలించుకోండి.<br>ఇప్పుడు మీకు ఒక క్రొత్తముఖము వచ్చేసింది. మీకు కావాలనుకుంటే ఆ ముఖములు తొడుగులు సంతోషము, కోపము, విచారము అను భావనలు వ్యక్తపరచునట్లుగా కూడా తయారుచేసుకోవచ్చు. | |
| | **వారము 12** | |
| | **కృత్యము 8 :**<br>ı మందపాటి కాగితమును ఉపయోగించి నీకిష్టమైన ఏదేని ఒక జంతువు యొక్క మాస్కును తయారు చేయండి. రంగులు, ఊలుదారాలు, దారము, పాత వస్త్రాలు లేదా కత్తిరించిన బట్టముక్కలు, కళ్ళు కొరకు బొత్తాములు ఉపయోగించండి.<br>ı నైపుణ్యాసాధనకై పాత వార్తాపత్రికలు లేదా వాడేసిన కాగితములు వాడండి మాస్కు తయారీ విధానము ఒకటే అయినా ఒక ప్రత్యేక జంతువు ఎంచుకొని చేయునపుడు, దానిని పోలి ఉండే విధముగా తొడుగు తయారు చేయవలెనన్న ఎంతో సాధన అవసరం. పక్షుల మాస్కులు తయారీకి కూడా ఎంతో సాధన అవసరం.<br>ı కార్టూన్ పాత్రలకు మాస్కులు తయారు చేయడం అంటే పిల్లలు బహు ఆసక్తి చూపుతారు. ఏమైనా, మాస్కుల తయారీకి ముందు దానిని చిత్రముగా గీసి చెయ్యాలి.<br>ı 'పది చిన్న జంతువులు' అను వీడియోను తయారీకి ముందు తరువాత వీక్షించండి. పాటలు పాడుతూ అభినయించండి.<br>**https://nroer.gov.in/55ab34ff81fccb4 f1d806025/file/5e834dbb16b5c278403bf13** | |

## పార్టు బి : ప్రదర్శన కళలు

ప్రదర్శన కళలలో. సంగీతము, నృత్యము మరియు రంగస్థలము అను అంశాలను కలిగి ఉంటాయి. ఇవి పిల్లల మనస్సుకు హత్తుకొనేవిగా పరిగణింపబడతాయి. ఇవి సహజంగానే పిల్లలకు,ఎక్కువ ప్రయత్నం లేకుండానే చేయగలిగేవిగా ఉంటాయి. ప్రదర్శనా కళలు పిల్లలకు పరిపూర్ణ భావవ్యక్తీకరణకు అవకాశం ఇస్తాయి. వారి మనస్సు, శరీరము కూడా జ్ఞాన, మానసిక, ప్రభావిత ప్రదేశాలలో ఒకేసారి నిమగ్నమవుతాయి. వివిధ రకాల ధ్వనులు, కదలికలు, లయబద్ధము వంటివి పిల్లవానికి పరిచయం చేయాలి. తన పరిసరాలలో సహజంగా వినిపించే ధ్వనులు, మనుష్యులు చేసే ధ్వనులు, రణగొణధ్వనులు, మృదుమధురమైన సంగీతము రెంటినీ ఆలకించి వాటి మధ్య ఉన్న అంతరాన్ని గ్రహించాలి. సహజ సంగీతము, సృష్టించిన సంగీతము రెండింటినీ ప్రశంసించగలిగే అభిరుచిని పెంపొందించాలి. ప్రాంతీయ లేదా జానపద ప్రదర్శనా కళల పట్ల ఆసక్తిని పెంచుకొని, వారు కూడా పాల్గొనవలెనని ఉవ్విళ్ళూరుతారు. “2–8 సం॥ ల మధ్య వయసు గల పిల్లలు బాగా సులభంగా బహుభాషలు నేర్చుకొనే సామర్థ్యం కలిగివుంటారు. ఈ సామర్థ్యము సామాజికపరంగా చాలా ముఖ్యమైనది. కావున మనము తప్పనిసరిగా దీనిని పిల్లలలో పెంపొందించడానికి దోహదం చేయాలి.” అని NEP 2020 ముసాయిదాలో చెప్పబడింది.

### తరగతులు I - III :

**పద్ధతులు మరియు సామాగ్రి :** ప్రదర్శనాకళ అభ్యసనకుగాను ఈ స్థాయిలో గమనించడం మరియు అన్వేషించడం అను వాటిపై మనం దృష్టి పెట్టాలి. శబ్దము, లయ, శరీర కదలికలు, ప్రదర్శించడం, కళను అభినందించడం వంటి అంశాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వవలసి ఉంటుంది. ప్రదర్శన ఇవ్వడము లేదా చేయడం కన్నా అభ్యసనా పద్ధతి ముఖ్యమైనది. ప్రాంతీయంగా మరియు స్థానికంగా లభించే పరికరాలు, మేకప్ సామాగ్రి, దుస్తులు, వస్తుసామాగ్రి మొదలైనవి శ్రేష్ఠముగా భావించాలి. ఈ వయసు పిల్లలు వారికి లభించే వివిధ రకల సామాగ్రితో ప్రయోగాలు చేయడంలో ఎక్కువ ఆనందిస్తారు.

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| **విద్యార్థి** | **వారము 5** | • జానపద కళలు, వివిధ సంగీత వాద్యాలు వాయించే కళాకారుల కార్యక్రమాల వీడియోలను చూపడం. |
| • తన పరిసరాలలో వినిపించే శబ్దములను జాగ్రత్తగా వింటాడు. | **కృత్యము 1 :**<br>• ఎన్నికచేసిన సంగీత కళాకారుల సంగీతాన్ని వాయిద్య సంగీతము, గాత్ర సంగీతముగా రికార్డు చేసినవి వినగలిగే అవకాశాన్ని కల్పించాలి. వాట్సాప్ గ్రూపుల ద్వారా పంపబడినవి/దూరదర్శన్ భారతి ద్వారా ఇటువంటి సంగీతమును వినవచ్చు. | |
| | **వారము 6** | |
| • శృతి లయబద్ధంగా పద్యాలు పాడతాడు.<br>• వివిధ ధ్వనులు, ముఖహావభావాల ద్వారా కథలను ప్రభావవంతంగా చెప్పగలుగుతారు. | **కృత్యము 2 :**<br>• వివిధ శబ్దాలను మరియు కదలికలను ఉపయోగిస్తూ నాటకీయంగా ఏదేని ఒక సంఘటన గాని కథనుగాని చెప్పమనాలి. (పాఠ్యపుస్తకములోని కథలను తీసుకోవచ్చు). | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • వివిధ పాత్రల అభినయం.<br>**ఉదా :** ఉపాధ్యాయుడు, రక్షక భటుడు, వైద్యుడు, తల్లి, తండ్రి, తాత, తండ్రి, తాత–అమ్మమ్మలు, వస్తువులు అమ్ముకొనేవారు మొ॥<br>• ఇంట్లోని పెద్దవారు పాడుకొనే భక్తి సంగీతాన్ని పాడుతారు/పఠిస్తారు.<br>• లయబద్ధంగా సంగీతానికి అనుగుణంగా కాళ్ళు, చేతులు, ముఖములో భావ వ్యక్తీకరణ చేస్తూ నాట్యము చేస్తారు.<br>• స్థానికంగా ఉండే ప్రసిద్ధ సంగీత పరికరాలను గుర్తిస్తారు. | • పరిస్థితులు బట్టి భావయుక్తంగా సరైన హావభావాలతో డైలాగాలు చెప్పించవచ్చు.<br>• **ఉదాహరణ :** "సింహము చాలా కోపముగా ఉన్నది. కాని ఎలుక భయపడ్డది."<br>"కుక్క, ఆ పిల్లి పట్ల దయగానే ఉంది కాని పిల్లి ఇంకనూ భయపడుతోంది." మొదలైనవి. | • ఎన్నిక చేయబడిన వస్తువులు, పక్షులు, జంతువుల యొక్క ప్రముఖుల సంగీత ఆడియో/వీడియో దృశ్యాలు ప్రముఖులు<br>• ధ్వనులను అనుకరిస్తూ చూపే ప్రత్యేక వ్యక్తీకరణలు చేసే వీడియోలు<br>• వివిధ సంగీత వాద్యపరికరాల ఆడియో/వీడియోలు<br>• దుస్తులు, మేకప్ సామాగ్రి, మాస్కులు, హెడ్‌గేర్ మొదలైనవి సులభంగా లభించేవి.<br>• ఎన్నికచేసిన/నిర్ణయించిన శరీర కదలికలు మరియు ముఖ భావ వ్యక్తీకరణలు చూపే వీడియోలు<br>**ఉదా :** https://www.youtube.com/watch?v=bk-o3JGo88w |
| | **వారము 7** | |
| | **కృత్యము 3 :**<br>• రోబో వలె నాట్యము చేయుట/ తోలుబొమ్మవలె ఆడుట నృత్యము చేయుటకు ముందు వార్మ్అప్ కృత్యముగా పిల్లలను వారి శరీరము, క్రమక్రమంగా అనగా శరీరము, కాళ్ళు, చేతులు, భుజములు, తల మరియు మెడ భాగములను కదుపుతూ ఉంచమని చెప్పాలి. కాళ్ళు, కాలివేళ్ళు, పాదములు, నడుము భాగములు కూడా కదిలిస్తూ ఉండాలి.<br>• వార్మప్ కృత్యము తరువాత ఇచ్చిన సందర్భాను సారముగా తోలుబొమ్మలవలె అభినయాలు చేయగలుగుతారు. అవి "కుర్చీ నుండి లేచుట", లయబద్ధంగా అడుగులు వేస్తూ తలుపు వద్దకు వెళ్ళుట," ఎగిరే గాలిపటంలాంటి గేయాలకు అభినయం వంటివి ప్రదర్శిస్తారు. | |
| | **వారము 8** | |
| • వివిధ భాషలు/ యాసలలో ఉండే జానపద గేయాలను గుర్తిస్తారు. (చుట్టు ప్రక్కలనుండి లేదా ఎలక్ట్రానిక్ మీడియ ద్వారా)<br>• వారికి లభ్యమయ్యే సామాన్య సంగీత పరికరాలను ఉపయోగిస్తారు.<br>• శరీర వివిధ భాగాలు అనగా నడుము, భుజాలు, వెూకాళ్ళు కాలివేళ్ళను కదిలించడం చేస్తారు. | **కృత్యము 3 :**<br>• వివిధ కళాకారులు/సంగీత పరికరాలుకు చెందిన ఆడియో/వీడియో క్లిప్పింగ్‌లను వినుట /చూచుట.<br>**అవి :** డోలు, ఢోలక్, మువ్వలు, వేణువు, తబలా, సితార, హార్మోనియమ్ మొదలైనవి.<br>• వంటపాత్రలు లేదా వెదురుబద్దలు, లోహగొట్టాలతోను వచ్చే మృదువైన సంగీతమును వారు ప్రయత్నంతో సృష్టిస్తారు మరియు రికార్డు చేస్తారు. | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • పద్యాలు పాడటము, పాఠశాల ప్రార్థన/ దేశభక్తి గీతాలను పాడుటకు ఆసక్తి చూపుతారు.<br>• వివిధ నృత్యకదలికలందు శరీర నియంత్రణను ప్రదర్శిస్తారు.<br>• టి.వి. యూట్యూబ్ వీడియోలందు చూచిన ప్రదర్శనలు అనగా సంగీతము, నృత్యము, తోలుబొమ్మ లాటలను అభినందించడం నేర్చుకుంటారు. వారు కూడా ఉత్తేజితులవుతారు. ప్రేరేపింపబడుతారు. | • జాతీయగీతమును వినుట మరియు ప్రాతఃకాలమున చేసే ప్రార్థనలు వినుట/ఆడియో రికార్డులను వాట్సాప్‌ల ద్వారా లభించేవి అవి :<br>మంత్రోచ్ఛారణ, స్తోత్రాలు, షాబాద్ మొదలైనవి వీని ద్వారా సరియైన ఉచ్చారణ మెళుకువులను తెలుసుకుంటారు.<br>• వారు చూచిన ప్రదర్శనలపై మాట్లాడగలుగుతారు. | |
| | **వారము 9** | |
| | **కృత్యము 5 :**<br>• ఖాళీప్రదేశాలు/బహిరంగ ప్రదేశాలలో స్వేచ్ఛగా శరీర భాగాలను కదిలిస్తూ సాధనచేస్తారు. ఇవి వారికి ఆహ్లాదాన్నిస్తాయి. **అవి :** సంగీతంతోపాటుగా నృత్యము చేయుట, మబ్బులవలె తేలిపోవుట, సీతాకోకచిలుకవలె తిరుగుట, గుండ్రంగా తిరుగుట, చేతులను ఊపుట మొదలైనవి.<br>• ఆకాశంలో ఎగిరే పక్షులను గమనిస్తూ, వాటిని అనుకరిస్తారు. పువ్వులు చుట్టూ తిరిగే సీతాకోకచిలుక, గాలిలో బాటుగా ఊగే వృక్షాలను అనుకరిస్తారు.<br>• నిర్దేశించబడిన టి.వి. డాక్యుమెంటరీలు/పక్షులు, జంతువులు మరియు ప్రకృతి మీద ఉండే కార్యక్రమాలను వీక్షించడం, ఇంటి వద్ద ఉండే పిల్లలకు ఉపయోగకరముగా ఉంటుంది. పాఠశాల వారు సిఫార్సు చేసిన కార్యక్రమాలను వీక్షిస్తారు. | |
| | **వారము 10** | |
| | **కృత్యము 6 :**<br>• ఆటలు : .... సైగల ఆటలు (డమ్-కరాడ్స్) కుటుంబసభ్యులలో ఆడవచ్చు. ఇది ఎంతో ఆనందానిచ్చే ఆట. కొన్ని పరిస్థితులు, పాత్రధారణ, మన సహాయకులు, జంతువుల పేర్లు, పక్షుల పేర్లు మొదలైనవి. | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| | ı పిల్లలు, తల్లిదండ్రులు/పెద్దవారు ఒక్కొక్కరుగా పాల్గొని ఈ ఆట ఆడవచ్చు.<br>ı సమాచారమిచ్చుట అనే భావనతో కూడా ఈ ఆట ఆడవచ్చు<br>**ఉదా :** నాకు ఆకలిగా ఉన్నది, నాకు తినాలని ఉన్నది, నేను నా పళ్ళను శుభ్రం చేసుకుంటున్నాను, నేను స్నానం చేస్తున్నాను మొదలైన సంజ్ఞల ద్వారా చెప్పడం<br>**వారము 11**<br>**కృత్యము 7 :**<br>ı వారి సొంత ప్రదర్శనల వీడియోలను వీక్షించుట<br>ı కుటుంబ సభ్యులతో కలసి చూడగలగే టి.వి. కార్యక్రమములపై చర్చించుట. సంగీత, నాట్య సంబంధిత కార్యక్రమములపై స్వేచ్ఛగా మాట్లాడటం ద్వారా వారి భావవ్యక్తీకరణ నైపుణ్యము మెరుగవుతుంది. ఇది పిల్లల ఆలోచనా ధోరణిపై మంచి ప్రభావాన్ని కలిగిస్తుంది.<br>**వారము 12**<br>**కృత్యము 8 :**<br>ı వివిధ భాషలకు చెందిన/యాసలకు చెందిన పాటలను వింటారు. ఏదేని ఒక పాటను ఎన్నుకొని దాని భావన, అర్థము, శృతి గ్రహించడానికి ప్రయత్నిస్తారు. | https://www. youtube.com/watch?v=JKmL-uwAJwU<br>https://www.youtube.com/watch?v=WdRXezT5dNM&t=7s<br>వీడియోలు/పాటల క్లిపింగ్‌లు వివిధ భాషలకు చెందినవి.<br>https://www.youtube.com/watch?v=q_lf971orZM<br>https://www.youtube.com/watch?v=yn0sYks_pCA<br>https://www.youtube.com/watch?v=ME31Xf2Rez8 |

**IV - V తరగతులు :**

పద్ధతులు కావలసిన సామాగ్రి : క్రింది తరగతులు మాదిరిగానీ ఈ స్థాయిలో కూడా ప్రదర్శనా కళలో అభ్యసనాపద్ధతి పద్ధతి అను అంశమే దృష్టిసారించవలసిన విషయం. వారు మాదిరిగానే వీరికి శృతి, లయ, శరీర కదలికలు, ప్రదర్శన/ప్రదర్శించడం మరియు కళను అభినందించడంతో పాటుగా "అవకాశం కల్పించడం" అనునది క్రొత్తగా జోడించవలసిన అంశము.అంతిమంగా ఇచ్చే ప్రదర్శన/ప్రదర్శించడం కంటే అభ్యసనా పద్ధతికే ఎక్కువ ప్రాముఖ్యత ఇవ్వాలి. భావనలు, సంగీత పరికరాలు, అలంకరణ సామాగ్రి, దుస్తులు, వస్తు సామాగ్రి (రంగస్థల సామాగ్రి) మొదలైనవి ప్రాంతీయంగా మరియు స్థానికంగా లభించే వాటిని ఎన్నుకోవాలి. పిల్లలు వారికి సులభముగా లభ్యమయ్యే వస్తువులు మరియు ఇతర పరికరములతో ప్రయోగము చేయడమంటే ఎక్కువ ఆసక్తి కలిగివుంటారు. వారే స్వతంగా సంగీత వాద్యపరికరాలు, స్వంతంగా పద్యాలు వ్రాయడం, దుస్తులను డిజైన్ చేసుకోవడం మొదలైనవి చేసుకోవడానికి, సేకరించడానికి ఇష్టపడతారు. కావున వారి సృజనాత్మకత సామర్థ్యాన్ని మరింత పెంపుకు దోహదపడే వాతావరణాన్ని కల్పించాలి.

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • వివిధ సంగీత వాయిద్యపరికరముల శబ్ధములను వినుటను ఇష్టపడతారు. **అవి :** కంజీర, గజ్జెలు, సారంగి, షన్నాయి మొదలైనవి.<br>• వివిధ ఇతివృత్తాలపై స్వంతంగా కొన్ని వాక్యములు పద్యములు వ్రాసుకొని శృతిని జోడించి పాడుకుంటారు.<br>• తాళబద్ధంగా భావవ్యక్తీకరణతో పద్యాలు పాడుతారు.<br>• వివిధ రాష్ట్రాలుకు చెందిన ప్రాంతీయ సంగీతము/జానపద సంగీతాన్ని గుర్తించుతారు మరియు ఇష్టపడతారు.<br>• ప్రభావవంతంగా ఉండుటకై ముఖ కవళికలు ద్వారా భావవ్యక్తీకరణ చేస్తూ వివిధ ధ్వనులను జోడించి కథలను చెపుతారు. | **వారము 5**<br>**కృత్యము 1 :**<br>• పాఠ్యపుస్తకముల ద్వారాగాని లేదా వారు గమనించిన ప్రముఖ వ్యక్తుల గురించిగాని ప్రచురించబడిన/ స్వంతంగా రాసుకున్న పాటలను/పద్యాలను పాడుతారు.<br>• 'తాళబద్ధముగా' అనునది ఈ ప్రదర్శన కళలో అత్యంత ప్రాముఖ్యతకలది. కావున చప్పట్లు, నేలపై కాలితో తాటిస్తూ. పిల్లలను ప్రోత్సహించాలి.<br>• అభ్యసనా సాధనకై ఏవేని సులభంగా లభించే వాయిద్య పరికరాలతో తాళము వేస్తూ/ కీబోర్డు వాయిస్తూ, ఢోలక్, దాండియా, ధాలి మొదలైనవి పరిచయం చేయాలి.<br>**వారము 6**<br>**కృత్యము 2 :**<br>• ప్రముఖ కళాకారుల ఆడియో రికార్డింగులను సేకరించి, వినమని నిర్దేశించండి. ప్రాంతీయ/ జాతీయ/అంతర్జాతీయ కళాకారులు, సంగీతము, రంగస్థలము మరియు తోలుబొమ్మలాట రంగాలలో ఇచ్చిన ప్రదర్శనలకు ఎక్కువ ప్రాధాన్యమునిచ్చి ఆలకించమనండి. | • యానిమల్ ప్లానెట్, డిస్కవరీ, యూట్యూబ్ నందు నిర్దేశిత అంశములు వీక్షించుట<br>• పక్షులు, జంతువులు మరియు వస్తువుల శబ్దములపై ఆడియో/వీడియో క్లిప్పింగ్‌లు<br>• సంగీతము, నృత్యము, రంగస్థలము, రంగాలలో, ప్రసిద్ధి చెందిన చిత్రకారులు, శిల్పకళాకారులు, మొ॥గు తోలుబొమ్మలాట, జాతీయ నాయకులు మొదలగు వారి వీడియో క్లిప్పింగ్‌లు<br>https://www.youtube.com/watch?v=iVLXnAMAVyQ |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • ప్రముఖ వ్యక్తులు మరియు ప్రసిద్ధి చెందిన గొప్ప వ్యక్తిత్వము గల వారి పాత్రలు పోషిస్తారు.<br>**ఉదాహరణకు :** ఉపాధ్యాయులు, పోలీసువారు, వైద్యులు, తాత అమ్మమ్మలు, రైతు, మహాత్మగాంధి, రాజకీయ నాయకులు, శాస్త్రవేత్తలు మొదలగువారు.<br>• ప్రాంతీయ సంగీత పరికరాలను గుర్తించి వాటి గురించి (డాక్యుమెంట్స్ తయారుచేస్తారు.)<br>• స్వతంగా హస్త ముద్రలను సాధన చేస్తారు. చేతులు, నడుము, భుజములు, కాళ్ళు, కాలివేళ్ళు కదిలించగలుగుతారు.<br>• పాత్రలను అభినయించునపుడు ఆత్మ విశ్వాసముతో పాల్గొంటారు. | • వాట్సాప్‌ల ద్వారా లింకులను సేకరించి, పంపండి అవి :<br>https://www.youtube.comwatch?v=52WQwTyaNRUhttps://www.youtube.com/watch?v=2Ub98vlXPcghttps:/www.youtube.com/watch?v=Ru7IWs-QbZkhttps://www.youtube.com/watch?v=Pyhpm4 wQPPs<br>**వారము 7**<br>**కృత్యము 3 :**<br>• ప్రాంతీయ వాద్యపరికరాల చిత్రాలను చూచి ఒక్కొక్క దానిని గూర్చి 5 పంక్తులలో వ్రాయండి.<br>• పిల్లలు వారే స్వయంగా సంగీత పరికరాలను సృష్టించే విధంగా ప్రేరణ ఇవ్వండి. వాటిని తయారు చేయునపుడు, ఉపయోగిస్తున్నపుడు వచ్చే ధ్వనులను రికార్డు చేయండి.<br>• వేణువు, తబలా, సితార, హార్మోనియమ్, గిటార్ మొదలైన సంగీత పరికరాల ఆడియో/వీడియోలను వీక్షించమని/వినమని ప్రోత్సహించండి.<br>**వారము 8**<br>**కృత్యము 4 :**<br>• ప్రత్యేక సందర్భాలలో/పండుగలలో ప్రదర్శించబడిన ప్రాంతీయ నృత్యాలు/డ్రామాల చిత్రాలు సేకరించండి. వానిమీద 10 పంక్తులలో మీకు కలిగిన ఉద్దేశాలను, అభిప్రాయాలను కళాదృష్టితో వ్రాయండి.<br>• ఇంటర్నెట్ ద్వారా ఈ రకమైన నృత్యములు/నాటికలుకు సబంధించిన పూర్తి సమాచారము సేకరించే విధంగా వారిని ప్రోత్సహించండి. | • వివిధ సంగీత పరికరముల ఆడియో/వీడియో క్లిప్పింగులు<br>• సులభంగా లభ్యమయ్యే దుస్తులు, అలంకరణ సామగ్రి, హెడ్‌గేర్ మరియు మాస్కులు<br>• నిర్దేశిత ప్రాంతీయ నృత్యాలు, శరీర కదలికలు, ముఖములోని భావవ్యక్తీకరణలు, నవరసాలకు సంబంధించిన వీడియో క్లిప్పింగ్‌లు. |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • పద్యాలు, పాఠశాల ప్రార్థనా గీతములు, దేశభక్తి గీతములను జానపద గేయములను ఆసక్తిగా పాడుతారు.<br>• శరీర బరువును నియంత్రించుకుంటారు. శరీర భంగిమలతో దర్పంగా నడుస్తారు.<br>• బహిరంగ ప్రదేశమైనా, కొద్ది ఆవరణలోనైనా శరీరాన్ని ఎలా కదిలించుకోవాలో అర్థం చేసుకుంటారు.<br>• టి.వి./యూట్యూబ్ నుండి కుటుంబ సభ్యుల స్నేహితుల ప్రదర్శనలను తిలకించి, వాటిని అభినందించడం నేర్చుకుంటారు. సంగీతము, నృత్యము తోలుబొమ్మలాట ప్రదర్శన మొదలైనవి తిలకించి, తిరిగి వారికి వారి అభిప్రాయాలను తెలుపుతారు. | **వారము 9**<br>**కృత్యము 5 :**<br>• పిల్లలను వారికిష్టమైన ఏదేని ఒక ప్రాంతీయ నృత్యాన్ని ఎంచుకొని సాధన చేయమనండి. దానిని ప్రతులుగా వ్రాసి, సాధన చేసిన నృత్యమును వీడియో తీసి నీ స్నేహితులకు/ఉపాధ్యాయులకు పంపండి.<br>**వారము 10**<br>**కృత్యము 6 :**<br>• ప్రాతఃకాలమునందు వచ్చే జాతీయగీతము, ప్రార్థనలు వింటారు (వాట్సాప్ ద్వారా పంపించుకోవచ్చు), తద్వారా వారి ఉచ్ఛారణలను సరిచూచుకుంటారు.<br>• సంగీత సాధనలో ముఖ్యమైన ఏడు సంగీత స్వరాల (గుర్తులు) స, రి, గ, మ, ప, ద, ని అను సప్త స్వరాలను గుర్తించి, వాయిద్య పరికరములపై వాటిని సాధన చేయండి. వాద్య సంగీతము/గాత్ర సంగీత సాధనకై క్రింది లింకులు ఉపయోగించుకోండి.<br>https://www.youtube.com/watch? v=M30 yFc1keQ4https://youtu.be J4FtfJ VNAZc<br>**వారము 11**<br>**కృత్యము 7 :**<br>• మానసికోల్లాసముతో, స్వేచ్ఛగా బహిరంగ ఆవరణలలో శరీరభంగిమలను, కదలికలను సాధన చేయండి. అవి : సంగీతమునకు సరిపోవు శరీర కదలికలు, మబ్బులవలె తేలిపోవుట, కాళ్ళు చేతులను లయబద్ధంగా ఊపుట, సీతాకోక చిలుకవోలె గుండ్రంగా తిరుగుట, జింకవలె గెంతులు వేయుట, నెమలి వలె నడుచుట మొదలైనవి.<br>• ఇవే కదలికలను గదిలో, కొద్దిపాటి ప్రదేశములో సాధన చేసి రెండింటికీ గల తేడాలను, అనుభూతులను చెప్పండి. | |

| అభ్యసన ఫలితాలు | సూచించబడిన కృత్యాలు | వనరులు |
|---|---|---|
| • పద్యాలు, పాఠశాల ప్రార్థనా గీతములు, దేశభక్తి గీతములను జానపద గేయములను ఆసక్తిగా పాడుతారు.<br>• శరీర బరువును నియంత్రించుకుంటారు. శరీర భంగిమలతో దర్పంగా నడుస్తారు.<br>• బహిరంగ ప్రదేశమైనా, కొద్ది ఆవరణలోనైనా శరీరాన్ని ఎలా కదిలించుకోవాలో అర్థం చేసుకుంటారు.<br>• టి.వి./యూట్యూబ్ నుండి కుటుంబ సభ్యుల స్నేహితుల ప్రదర్శనలను తిలకించి, వాటిని అభినందించడం నేర్చుకుంటారు. సంగీతము, నృత్యము తోలుబొమ్మలాటలు ప్రదర్శన మొదలైనవి తిలకించి, తిరిగి వారికి వారి అభిప్రాయాలను తెలుపుతారు. | • అభ్యసనము మరియు సాధన కొరకు సరియైన సంగీతపు వేళవింపు అవసరము. చక్కటి సంగీతమును జోడించి, వారి సాధనకు తోడ్పాటు నివ్వండి.<br>**వారము 12**<br>**కృత్యము 8 :**<br>• ఆటలు-డంచ్‌కరడ్స్ (సంజ్ఞల ఆట) వంటి ఆటల ద్వారా ఆనందసహిత అభ్యసన సాధ్యపడుతుంది. కుటుంబ సభ్యులతో కలసి ఈ ఆట ఆడండి. సామాజిక అంశాలు, జాతీయ స్థాయి ప్రముఖ వ్యక్తులు, జంతువులు, పక్షులు మొదలైనవి వాని నేపథ్యంతో ఆడవచ్చు.<br>• ఇంటిలోని తల్లిదండ్రులు/పెద్దవారుతో కలసి పిల్లలు ఆడుకోవచ్చు. వంతులవారీగా ఒక్కొక్కరు ఆడుతూ ఆనందించవచ్చు.<br>• మనకుండే భావావేశాలు (నవరసాలను) ఈ పద్ధతిలో వ్యక్తీకరించవచ్చు. అవి : నేను చాలా సంతోషముగా ఉన్నాను. నేను విచారముగా ఉన్నాను. నా పెంపుడు జంతువులంటే నాకెంతో ఇష్టం. నా పట్ల మా అమ్మ ఎంతో దయార్ద్ర హృదయురాలై ఉంటుంది. అపరిశుభ్ర పరిసరాలంటే నాకసహ్యం. శుభ్రపరచటం అంటే ఇష్టం మొదలగునవి.<br>• మీ ప్రదర్శనల వీడియోలను వీక్షించి, స్వయం మూల్యాంకనం చేసుకోండి.<br>• కుటుంబసభ్యులు మరియు ఉపాధ్యాయులు నిర్దేశించిన టి.వి. కార్యక్రమాలు (సంగీతము, నృత్యమునకు సంబంధించినవి) వీక్షించండి. వివిధ ప్రదర్శనలపై వారికి కలిగే అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచే అవకాశం ఇచ్చి, వారిని ప్రోత్సహించండి. | |

### ప్రాథమిక దశ - ఆరోగ్య-వ్యాయామ విద్య : (పిల్లలు ఆరోగ్యంగా, ధృడంగా ఉండే సమయం)

ముందు సూచించిన కృత్యాలను పిల్లలు కొనసాగిస్తారు. పిల్లల సమగ్రాభివృద్ధికి దోహదపడే విధంగా ఈ కృత్యాలు దైనందిన కార్యక్రమాలలో అంతర్భాగమై ఉండాలి. పిల్లలను ప్రతిరోజు 30-40 ని॥ పాటు శారీరక మరియు యోగాసనా కృత్యాలవంటి యందు నిమగ్నులను చేయడం వల్ల వారు ఈ లాక్‌డౌన్ సమయంలో కూడా ఆరోగ్యంగా, చురుకుగా ఉంటారు. పిల్లలు వారి శారీరక పెరుగుదలను అర్థం చేసుకోవడం, భావావేశపరంగాను, మానసికముగాను ధృడముగా ఉండుటకు దోహదపడే కృత్యాలు ఈ వ్యాయామవిద్యలో పొందుపరచబడ్డాయి.

**లక్ష్యాలు**

**విద్యార్థికి సహాయపడేవి :**

- నియంత్రణ, సమతుల్యతల సమన్వయంతో ముందుకు శరీరమును కదిలించగలడు.
- తన పరిసరప్రాంతాలు, వస్తువుల పట్ల స్పృహ కలిగి అందుకు తగినట్లుగా ఆత్మవిశ్వాసములో కదలగలడు.
- ఆరోగ్యముగా ఉండటము ఎంత ముఖ్యమో తెలుసుకుంటాడు.
- వారు ఎక్కువగా చురుకుగా ఉన్నప్పుడు, వారి శరీరములో కలుగుతున్న మార్పులను గుర్తించగలగుతారు.
- శ్రేష్ఠమైన చలన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొనుటకుగాను వివిధ వస్తువులను మరియు పరికరాలను ఉపయోగిస్తారు.
- సురక్షితంగా, నియంత్రణతో పరికరాలను ఉపయోగించగలుగుతాడు.
- తన చుట్టూ ఉండే ప్రపంచం గూర్చి అన్వేషించి, క్రొత్త విషయాలు నేర్చుకుంటారు.
- విలువలను, నైపుణ్యాలను పిల్లలలో పెంచేందుకు దోహదపడాలి. వారి అభివృద్ధికి కృషిచేయాలి.

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| **విద్యార్థి**<br>విద్యార్థి శరీరానికి సరియైన భంగిమ ఎంత అవసరమో తెలుసు కుంటాడు.<br>- భంగిమలోని లోపాలవల్ల కలిగే నష్టాల నుండి బయటపడగలుతాడు.<br><br>- ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు అలవరచుకుంటాడు. తాను తెలిసి కొన్నవి ప్రదర్శించి చూపుతాడు.<br>- శుభ్రత కొరకు ఉపయోగించే చీపురు మరియు చెత్తను ఎత్తే చేట ఎలా ఉపయోగించాలో తెలుసు కుంటారు. చెత్తను ఊడ్చి ఎలా జాగ్రత్తగా చెత్తబుట్టలో వేయాలో నేర్చుకుంటారు. | - ఆరోగ్య-వ్యాయమవిద్య NCERT వారి Source Book on Assessment for for clam I -V. http://www.ncert.nic.in/publication/Miscellaneous/pdf_files/health-nphysical-1-4.pdf<br>- "పరిశుభ్రతవైపు సిమ్మీ ప్రయాణము" http://www.ncert.nic.in/publication/Miscellaneous/pdf_files/sjtc101pdf<br>- "చిన్నపిల్లలు ప్రయాణం" http://www.ncert.nic.in/departments/nie/dee/publication/pdf/young_children.pdfhttp://www.ncert.nic.in/departments/nie/dee/publication/pdf/young_children.pdf | **కృత్యము 1 :**<br>- గొలుసుకట్టు ఆట తల్లిదండ్రులు/ఉపాధ్యాయులు ఈ ఆట గురించి వివరించి ప్రదర్శించి చూపుతారు ఇంటిలోని వారందరూ ఈ ఆటలో పాల్గొంటే ఈ లాక్‌డౌన్ సమయంలో పిల్లలకు ఎక్కువ సరదాను ఇస్తుంది.<br>- ఆడేవారందరిలో ఒకరు, ఈ ఆట మొదలుపెట్టాలి. అది ఎవరన్నది 'పంటలు' వేసుకొని గాని, అంకెలు లెక్కబెట్టిగాని నిర్ణయించాలి. (దొంగ, పోలీసు మాదిరి) ఆట మొదలుపెట్టిన వారు మరొకరుని అంటుకొనే ప్రయత్నంతో వెంబడించాలి. మిగతావారు వారికి దొరకకుండా తిరుగుతూ ఉండాలి. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| l నాడులు, మరియు కండరముల సమన్వయము కొరకు కృత్యాలు చేస్తారు. అవి జాగింగ్, పరిగెత్తుట, ఎగురుతూ వెళ్ళుట, శరీరాన్ని గుండ్రంగా దొర్లించుట మొదలైనవి.<br>l ఇల్లు మరియు పాఠశాల వద్ద పాటించవలసిన వ్యక్తిగత పరిశుభ్రత, శుభ్రతలను గూర్చి వివరిస్తారు మరియు చర్చిస్తారు.<br>l వ్యక్తిగత పరిశుభ్రత అలవాట్లను గూర్చి వారి అనుభవాలను ఇతరులతో పంచుకుంటారు.<br>l పోరాట పటిమా నైపుణ్యాలను ప్రదర్శిస్తారు.<br>l ఋతుధర్మముల ప్రకారము లభించే ఆహారపదార్థాలు (sea-sonal food) సీజనల్ ఆహారం స్థానికంగా లభించే భారతీయ ఆహార పదార్థాల గురించి ప్రశంసిస్తారు.<br>l శరీర ధృడత్వాన్ని పెంచుకొని వివిధ రకాల కార్యక్రమాలలో పాల్గొంటారు. | | l మొదలుపెట్టిన వ్యక్తి ఎవరినైనా అంటుకుంటే, వెంటనే ఆ వ్యక్తి తన చేతులను మొదటి వ్యక్తితో కలిసి, మళ్ళీ మిగతావారికోసం వెంబడిస్తారు.<br>l మరల ఎవరినైనా ముట్టుకుంటే వారు కూడా వీరితో చేతులు కలిపి గొలుసులాగా ఏర్పడి మరల మిగతావారిని వెంబడించాలి. క్రొత్తగా వచ్చిన వారందరూ చివరన కలుస్తూ ఉండాలి. ఒకరిచేతులు ఒకరు పట్టుకొని ఉండాలి.<br>l ఈ గొలుసు తెగిపోకుండా చేతులు పట్టుకొనే ఉండాలి.<br>l ఇక ఎవరైతే ఆఖరున వీరకి దొరకకుండా ఉంటారో వారు మరల క్రొత్త ఆటను ప్రారంభిస్తారు.<br>l సమయము, ఆసక్తి ఉంటే ఈ గొలుసుకట్టు ఆటను మరల మరల ఆడూతూ ఉండండి.<br>**కృత్యము 2 : 'నా ప్రతిమ'**<br>l విద్యార్థిని అద్దం ముందు నిలబడి వారి ప్రతిబింబమును జాగ్రత్తగా పరిశీలించమని చెప్పండి.<br>l అద్దంలో వారి ఆకారమును చూస్తూ దారి శరీర భాగాలు, కళ్ళు, ముక్కు నోరు, చేతులు పెదవులు మొదలైనవి శరీరభాగాల ధర్మాలను వివరించమని వారిని ప్రోత్సహించండి.<br>l 5వ తరగతి విద్యార్థి అయిన యెడల తను బొమ్మను గీయమని అడగండి.<br>l మానవుని శరీరము-భాగాలు అను చిత్రమును గీయమని అడగండి.<br>**కృత్యము 3 : శరీరము – కదలిక (చలనము)**<br>l ఏవేని సరదాగా ఉండే ఆటలను పిల్లలతో కలిసి ఆడండి.<br>1. తిన్నని గీత మీద నడవడం.<br>2. వృత్తాలలోనూ, జిగ్‌జాగ్‌గాను పరిగెత్తుట<br>3. దుముకడం, గెంతడం, ఎగరడం<br>4. గెంతుట, దూకడం, స్కిప్పింగ్ (తాడు ఆట)<br>l శరీర చలనములను చూపే చిత్రాలను తల్లిదండ్రులు సేకరించి, పిల్లలకు చూపించండి.<br>**కృత్యము 4 : సరియైన శరీర భంగిమలు**<br>l సరియైన శరీర భంగిమలను ప్రదర్శించి చూపండి. చార్టు మీద ఉండే చిత్రాలను చూపండి – నిలబడటం, కూర్చొనే భంగిమ, నడిచే భంగిమ, నిద్రపోయే భంగిమ మొదలైనవి. |

<table>
<tr><th>అభ్యసన ఫలితాలు</th><th>వనరులు</th><th>సూచించబడిన కృత్యాలు</th></tr>
<tr><td></td><td></td><td>
• చిత్రాలను గమనిస్తూ వానిపై చర్చించండి.<br>
క్రింది ప్రశ్నల గూర్చి కూలంకషంగా చర్చించండి.<br>
• కొన్ని చిత్రాలను చూడండి.<br>
<br>
చిత్రము 1 : కూర్చునేప్పుడు భంగిమ<br>
<br>
చిత్రము 2 : నిలబడేప్పుడు భంగిమ<br>
<br>
చిత్రము 3 : రాసేప్పుడు భంగిమ<br>
<br>
చిత్రము 3 : చదివేప్పుడు భంగిమ<br>
• పిల్లవానిని ఈ క్రింది ప్రశ్నలకు జవాబులివ్వమని చెప్పండి.<br>
1. 1వ చిత్రములో ఏమున్నది ?<br>
2. చిత్రములో ఏది సరియైన భంగిమ అనుకుంటున్నారు ?<br>
3. ఇది సరియైన నిల్చునే భంగిమ అని ఎలా చెప్పగలవు?<br>
4. సరియైన కూర్చొనే భంగిమను నీవు ప్రదర్శించగలవా?<br>
2, 3 మరియు చిత్రాలను కూడా ఇటువంటి ప్రశ్నలను తయారుచేసి అడగండి<br>
• పిల్లలు ఈ క్రింద తెలిసిన పనులు చేయుటకు ప్రేరేపించండి.<br>
• వివిధ భంగిమలను పరిశీలించండి. (కూర్చొనే భంగిమ, నిల్చునే భంగిమ, చదువుకుంటున్న భంగిమ, నడుస్తున్న భంగిమ) మీ ఇంటిలోని వారి భంగిమలను నిశితంగా పరిశీలించి, వాటిని గూర్చి చర్చించండి.<br>
• పై చిత్రములను గూర్చి మరల చర్చించండి.<br>
• వారికేమైనా సందేహాలున్న నివృత్తి చేయండి.<br>
• తల్లిదండ్రులు సరియైన భంగిమలను గూర్చి పిల్లలకు వివరించాలి.<br>
• పిల్లలు సహజంగా పెద్దవారిని అనుకరిస్తారు (కూర్చొనడం, నిలబడటం, నడవటం, పరిగెత్తడం మొదలైనవి) కాబట్టి సరైనవి నేర్పండి.<br>
కృత్యము 5 : శరీరానికి-ఆటపరికరములకు ఉన్న సంబంధం.<br>
• బంతి, బ్యాటు, రాకెట్ వంటి ఆటపరికరాలను వారికి చూపించండి.<br>
• ఇంటిలో లభ్యమయ్యే ఇతర ఆటవస్తువులు-షటిల్ కాక్స్ లాంటివి వారికి పరిచయం చేయండి.<br>
• వాటితో ఆడమని ప్రోత్సహించండి.
</td></tr>
</table>

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | • క్రింది చిత్రాన్ని చూపండి. ఏ ఆట వస్తువుతో ఆడుతున్నారో గమనించమనండి. ఆడుతున్నప్పుడు శరీరములో ఏ భాగాలు ఎక్కువగా ఉపయోగిస్తున్నామో పరిశీలించమనండి. వారు ఆడిన తరువాత ఎలా ఫీల్ అవుతారో చెప్పమనండి.<br><br>**కృత్యము 6 : సమన్వయమును పెంచుకొనుట**<br>• క్రింద చూపబడిన పనులు మొదట తల్లిదండ్రులు చేసి చూపండి. తరువాత పిల్లలను ఆడమనండి.<br>**కృత్యము 7 : దృఢత్వాన్ని, సంతులాన్ని పెంపొందించుకొనుట.**<br>• లాగుట–నెట్టుట (పుల్ ఆండ్ పుష్) అనునవి పిల్లలకు తర్ఫీదు నిచ్చునపుడు తల్లిదండ్రులు మొదట నెమ్మదిగా వారికి ఆనందానిచ్చే చిన్న చిన్న పనులతో ప్రారంభించాలి. క్రమక్రమంగా వారి శరీర ధారుఢ్యాన్ని బట్టి, కఠినతనము పెంచుకుంటూ సాధన చేయించాలి.<br>1. చేయి లాగుట–నెట్టుట<br>2. వెనక్కిలాగటం–నెట్టడం<br>3. గోడ మీద చేతులు పెట్టడం<br>4. చేతులు అటూ ఇటూ ఊపడం<br>5. తిన్నగా చాచడం, మెలియపెట్టడం<br>6. ఎత్తడం<br><br><br>• క్రింద ఇచ్చిన ప్రశ్నలపై పిల్లలను ప్రతిస్పందించమనండి. వారి జవాబులను వ్రాయమనండి లేదా చెప్పమనండి.<br>1. మనము వ్యాయామము ఎందుకు చేయాలి ?<br>2. ఎంత వేగముగా మనము పరుగెత్తగలము ?<br>3. ఎంత దూరము నీవు విసరగలవు ?<br>4. ముడుచుకొని, గుండ్రంగా దొర్లునపుడు మన శరీర సమతుల్యతను కాపాడగలమా ? |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
| --- | --- | --- |
| | | **కృత్యము 7 (బి) : ధృడత్వాన్ని, సమతుల్యతను పెంపొందించుకొనుట**<br>• సంతులనము పెంపొందించుటకు తల్లిదండ్రులు, సహాయపడాలి. వారు తమ పిల్లలతో దగ్గరుండి చేయించాలి. ఎలాచేయాలో క్రింది చిత్రము తెలుపుతుంది.<br>• నేలపై బ్యాలన్స్‌బీమ్‌ను ఉంచండి.<br>• పిల్లలు ప్రమాదవశాత్తు పడిపోయిన దెబ్బతగలకుండా కార్పెట్‌గాని, పరుపుగాని ఉంచండి.<br>• బ్యాలన్స్ బీమ్ మీద నడువమని చెప్పండి.<br>• నడిచేటప్పుడు లయబద్ధంగా ఉండే సంగీతాన్ని జోడించండి.<br>• బీమ్‌పై నడుచునప్పుడు పిల్లలు చేతులు పైకి, క్రిందకు పక్షివలె కాని లేదా వారే శరీరము వారికి నచ్చిన విధముగా బ్యాలన్స్ చేసుకోమనండి.<br>• కొంత సాధన తరువాత పిల్లవానిని బీమ్‌పై నడుచునప్పుడు చేతిలో ఏదేని వస్తువును గాని లేదా ప్లాస్టిక్ గిన్నె వంటి వాటిని ఉంచుకోమని చెప్పండి.<br><br>• మరికొంత సాధన తరువాత బీమ్‌పై నడుచునప్పుడు రెండు చేతులలోను ఏదేని వస్తువులు ఉంచుకునేటట్లు ప్రోత్సహించండి. పిల్లలు చాలా ఆసక్తిగా, ఛాలెంజ్‌లా భావించి చేయగలుగుతారు.<br>**కృత్యము 7 (సి) : ధృడత్వాన్ని, సంతులనము పెంచుకొనుట**<br>• బంతి, తాళ్ళు మొదలైనవి వానితో ఆడుతూ, ఎక్కువగా కదులుతూ ఉండండి.<br>• ఆహారము తినేముందు, తిన్న తరువాతి చేతులను శుభ్రపరచుకొనే పద్ధతిని ప్రదర్శించి చూపండి.<br>• మరుగుదొడ్లను ఉపయోగించిన తరువాత చేతులు శుభ్రం చేసుకొనే అలవాటును సాధన చేయమనండి.<br>• క్రింది చిత్రము చూపుతూ ఇంటివద్ద సాధన చేయమనండి. గోడపైకి బంతి విసురుతూ, క్రిందపడకుండా ఎన్నిసార్లు వేయగలగారో చెప్పమనండి. తోబుట్టువులను చేర్చుకొని వంతుల వారీగా ఆడమని చెప్పండి. ఎన్నిసార్లు క్రిందపడినదో చెప్పమనండి.<br> |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | **కృత్యము 8 : ఎగరడము – నేర్చుకొవడం.**<br><br><br>- జ్యామితి ఆకారములను గుర్తుపట్టడం.<br>- ఒక వృత్తాకారములో పిల్లవానిని నిలబడమనండి. తల్లిదండ్రులు వానికి కొద్ది దూరంలో వివిధ జ్యామితి ఆకారములు గల వస్తువులను గాని, ఆకారములో ఉండే బొమ్మలు గాని వెదజల్లండి ఆకారములను నేలపై గీయడం గాని/కాగితముపై బొమ్మ వేయడం కాని చెయ్యవచ్చు. కాగితము ఉపయోగించునట్లయితే టేపుతో ఎగురకుండా అతికించండి. ఇపుడు వారు ఒక ఆకారము పేరు చెప్పగానే పిల్లవాడు వెంటనే ఆ ఆకారము వద్దకు గెంతుతూ వెళ్ళాలి. వెంటనే మరొకటి, మరొకటి ఆకారముల పేర్లు చెపుతూ ఉంటే పిల్లవాడు వాని వద్దకు గెంతాలి. ఇలా వారు ఆకారముల పేర్లు చెప్పడం ఆపేవరకు ఆటను కొనసాగించవచ్చు.<br>- పిల్లలను ఆకారములను గుర్తించమని అడగండి. ఈ విధముగా వస్తువుల ఆకారముల వద్దకు గెంతుతూ, ఉరుకుతూ వెళ్ళుట వలన శరీర ధృడత్వము మరియు శరీర సమతుల్యతను పెంపొందించుకోవచ్చు. వాటితో పాటుగా జ్యామితి ఆకారములను గుర్తిస్తారు.<br>**కృత్యము 9 : సముచితముగా తినడం మరియు మంచి ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవడం.**<br>- చిత్రమును పరిశీలించి, అందు తల్లి మరియు కూతురు మధ్య జరుగుతున్న సంఘటనను చెప్పమనండి. దానిని ఒక కథ మాదిరి చెప్పవచ్చు.<br><br>- పిల్లవానికి చెప్పడం పూర్తయిన తరువాత, తల్లిదండ్రులు మరికొన్ని ప్రశ్నలు కథమీదనే అడగండి. అతని ప్రతిస్పందనలు గమనించండి. కొన్ని మాదిరి ప్రశ్నలు క్రింద ఇవ్వబడ్డాయి.<br>1. చిత్రములో తల్లి ఎందుకు కోపముగా ఉన్నదో చెప్పగలవా ?<br>2. చిత్రములోని బాలిక ఏం తినటానికి ప్రయత్నిస్తున్నది ? |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | 3. ---------------------------------------------------<br>4. ---------------------------------------------------<br>**కృత్యము 10 : ఆరోగ్యకరమైన అలవాట్లు.**<br>• ఆరోగ్యకరమైన అలవాట్లు తెలిపే చార్టును గోడపై తగిలించండి. ఇంటిలోని పెద్దవారిని, పిల్లలను వానిని పరిశీలించమనండి. వాటిలో వారు ఏమేమి అమలు చేస్తున్నారో దాని వద్ద ఒక 'నక్షత్రము' మార్కు గీయండి. వారంలో ఏమేమి. అలట్లు అమలు పరచుతారో వానివద్ద పెట్టండి.<br>• ఉదాహరణకు క్రింద ఒక చార్టు ఇవ్వబడింది. పరిశీలించండి. క్యాలండర్‌ను కూడా ఉపయోగించవచ్చు.<br>• కుటుంబ సభ్యులను పరిశుభ్రత అలవాట్లు. దాని ప్రాముఖ్యతలను గురించి అడగండి.<br>• పై చార్టును మరలా చూపించి ఎవరు ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించడం లేదో అడగండి.<br>• పిల్లలు వారు మెరుగుపరచుకోవాలనుకునే మూడు ఆరోగ్యకరమైన పరిశుభ్రత అలవాట్లను తయారుచేయమని అడగండి.<br>**కృత్యము 11 : ఆహారం మరియు వినోదం**<br><br>• చిత్రంలోని మొత్తం కూరగాయలు<br>• కూరగాయల రంగులు రాయండి.<br>• నీకు ఇష్టమైన కూరగాయల పేర్లు<br>• వివిధ రంగులలో ఉండే అన్ని రకాల కూరగాయలను తినడానికీ, ఆరోగ్యానికీ గల సంబంధం.<br>• ఈ లాక్‌డౌన్ సమయంలో మీ అనుభవాలు రాయండి.<br>• అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనంలో ఏం తీసుకున్నారు?<br>• ఇప్పటి ఆహారానికీ, నీవు బడికి వెళ్ళినపుడు తీసుకున్న ఆహారానికి భేదాలు ఏమిటి ?<br>• భోజనం తయారు చేసేటప్పుడు మీ తల్లికి సహాయం చేసే కుటుంబ సభ్యుల పేర్లు తెలపండి.<br>• ఆహారాన్ని తయారు చేయడంలో, పాత్రలు శుభ్రపరచడంలో మీరు మీ తల్లికి సహాయం చేస్తున్నారా ?<br>• మీ సమాధానం అవును అయితే నీవు చేసే పనుల జాబితా తయారుచేయి.<br>• మీరు ఇంకా కొన్ని పనులు చేయగలరా. ఇప్పుడే చేయడం ప్రారంభించండి. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | (see below) |

**కృత్యము 12 : ఆహారం మరియు వినోదం. ఖాళీలు పూరించండి.**

- ఆనందంగా జరుపుకునే పండుగ రోజులలోని ప్రత్యేక ఆహార పదార్థం .........
- మనం ఆహారాన్ని ఎందుకు తీసుకుంటామంటే ................
- మీ ప్రాంతంలో స్థానికంగా లభించే కూరగాయలు ...............
- ప్రతిరోజు నేను తినే పదార్థాలు................
- మనం ఆహారాన్ని వృథా చేయకూడదు ఎందుకంటే .............
- మనం ఆహారం తీసుకోవడానికి ముందు, తరువాత చేతులు కడుక్కోవాలి ఎందుకంటే ..................
- నేను ఆహారాన్ని ఇతరులతో పంచుకోవడం ఒక అందమైన అనుభూతి ఎందుకంటే .................

**కృత్యము 13 : పిల్లల భద్రత**

- మీ పిల్లలను వారి అన్న/అక్క/తోటివారు/స్నేహితులు ఎవరైనా, ఎపుడైనా బెదిరించారా. మీరు ఎవరినైనా బెదిరించారా. అత్యవసర పరిస్థితిలో ఏం చేస్తావు. ఎవరిని సహాయం కోసం ఎవరిని సంప్రదిస్తావు అని అడగండి.
- అత్యవసర పరిస్థితిలో సహాయం కోసం ఎవరి దగ్గరకు/ఎక్కడకు వెళ్ళాలి
  1. ఇంటి వద్ద
  2. పాఠశాల సమయంలో
  3. అనారోగ్యం లేదా గాయాలయినపుడు
  4. పాఠశాల బస్సులో

  చర్చ అనంతరం పిల్లవాడు భద్రతావలయం తయారుచేయుటలో సహాయపడండి.
- భద్రతా వలయం అంటే ఏమిటి ?

  భద్రతా వలయంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పెద్దలు, బంధువులు, స్నేహితులు, సలహాదారులు, మార్గదర్శకులు, ఆరోగ్యనిపుణులు లేదా ప్రభుత్వంతో సహా పోలీసు, ఇతర ప్రభుత్వేతర సంస్థలు ఉంటాయి. ఈ భద్రతావలయం వ్యక్తికి ఇతర సవాళ్ళను ఎదుర్కొనే సమయంలో (ఉదా : లైంగిక వేధింపు, వివక్ష, బెదిరింపు మొదలైనవి) సమర్థవంతంగా సహాయపడుతుంది.
- పిల్లలందరూ భద్రతా వలయంలో ఎవరెవరు ఉంటారో తెలుసుకుని ఉండాలి. సమాచారం, సలహా, మద్దతు లేదా రహస్య భావనను/సంఘటనను పంచుకోవడానికి వారిని ఎలా సంప్రదించాలో తెలుసుకుని ఉండాలి.
- కృత్యంలో భాగంగా సహాయం కోసం వలయంలోని ఎవరిని అడుగుతారో విద్యార్థిని రాయమనండి.

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | • తల్లిదండ్రులు భద్రతావలయం తయారుచేయుటలో పిల్లలకు సహాయం అందించవచ్చు.<br>• గాయం అయినపుడు, అనారోగ్యంగా ఉన్నప్పుడు ఉపాధ్యాయులకు తెలియచేయుట (తరగతి గది/ఆటస్థలం)<br>• గాయం అయినపుడు, అనారోగ్యంగా ఉన్నప్పుడు పెద్దలకు నివేదించుట.<br>• సమర్థవంతంగా సమాచారం అందించడం అనేది ముఖ్యమైన నైపుణ్యం అని పిల్లలకు తెలియచేయాలి. ఇది సానుకూల, భాధ్యతాయుత జీవనంలో ఉపయోగపడుతుంది.<br>**కృత్యము 14 : విలువల అభివృద్ధి**<br>పిల్లలను స్పందించమనండి.<br>• మిమ్మలి ఇంట్లో ఎవరు చూసుకుంటారు ?<br>• మీ కుటుంబంలో మీకు ఎంత ముఖ్యమైనది ?<br>• మీ కుటుంబం ఎవరెవరు ఉన్నారు ?<br>• మీ కుటుంబంలో మీకు ఎలా మద్ధతునిస్తుంది ?<br>• ప్రతి ఒక్కరూ తోటివారినీ, పెద్దవారినీ, ఎందుకు గౌరవించాలి ?<br>• దివ్యాంగులకు నీవు ఎలా సహాయం చెస్తావు ? నీవు జీవితంలో ఏ విషయాలకు భయపడతావు ?<br>• మీరు మీ భయాలను ఎలా ఎదుర్కొంటారు ?<br>• క్రీడాకారుల, గొప్ప నాయకుల జీవిత చరిత్రలు చదవమని చెప్పండి. వారికి కథలు చదివి వినిపించి వారితో చర్చించండి.<br>**కృత్యము 15 : ఇంటిలో భద్రత**<br>మనం సురక్షితంగా ఉండాలంటే ఏం చేయవచ్చు.<br>• అగ్ని, విద్యుత్,<br>• టపాసులు, నీరు<br>• జంతువులు, కీటకాలు<br>• కాటు, పదునైన వస్తువులు<br>• పురుగుమందులు<br>స్వంతంగా చేయండి. పిల్లలకు పదేపదే ఈ క్రింది విషయాలు చెప్పండి.<br>• పిల్లలను యంత్రాలు, వాహనాలకు దూరంగా ఉంచండి.<br>• బస్సు, మినిబస్సు, పాఠశాల వాన్‌లో ప్రయాణించేటపుడు ఇవి పాటించమని పిల్లలకు చెప్పండి. |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | 1. ఎల్లప్పుడూ సీట్‌బెల్ట్ ధరించండి.<br>2. డ్రైవర్ దృష్టి మరల్చవద్దు.<br>3. అనుమతి లేకుండా వాహనం దిగవద్దు<br>4. వాహనాలను నియంత్రించే పరికరాలను తాకవద్దు.<br>• పురుగుమందులు, శుభ్రపరచే ద్రావణాలు వంటి వాటిని కంటెయినర్లలో ఉంచి, సురక్షిత ప్రదేశాలలో ఉంచండి.<br>• ప్రమాదకరమైన రసాయనాలకు దూరంగా ఉండండి.<br>• అన్ని గేట్లు మరియు తలుపులు భద్రంగా ఉండాలి.<br>• నెట్లు, గ్రిల్స్, బారికేడ్లు, తాళ్ళు ఎప్పటికపుడు సరిచూసుకోవాలి.<br>• పిల్లలు నీటి దగ్గర ఉన్నప్పుడు వారిని పర్యవేక్షించాలి.<br>• పిల్లలకు భద్రత గురించి నేర్పిస్తూ వారు సురక్షితంగా ఉండడానికి ప్రోత్సహించండి. (పిట్టగోడల నుండి దూరంగా ఉంచండి.)<br>**కృత్యము 16 : రహదారి భద్రత.**<br>ఈ క్రింది విషయాలు చార్ట్‌పై సిద్ధం చేయాలి.<br>• మనం రహదారిని ఎలా దాటాలి ?<br>• రహదారిపై ట్రాఫిక్ ఎలా నియంత్రించబడుతుంది.<br>• రహదారి నియమాలు<br>• రహదారిని దాటడానికి అవసరమైన వారికి సహాయం చేయడం.<br>• చిత్రాన్ని చదివిన తర్వాత చర్చ నిర్వహించాలి. కింది చిత్రాన్ని చూపించండి. చిత్రాన్ని నిన్ను ఆరోగ్యంగా ఉంచడానికి కింది వానిలో లేని ఆహార పదార్థం ఏది తెలుపమనండి.<br>• కింది పనులు చేయుటకు నీవు గమనించిన వస్తువుల పేర్లు రాయండి.<br>• ఇంటిని శుభ్రం చేయుటకు<br>• పళ్ళు శుభ్రపరచుటకు<br>• శరీరాన్ని శుభ్రపరచుటకు<br>• చేతులు శుభ్రం చేసుకొనుటకు |

| అభ్యసన ఫలితాలు | వనరులు | సూచించబడిన కృత్యాలు |
|---|---|---|
| | | **కృత్యము 17 : లెక్కించుట మరియు ఆడుకొనుట.**<br>• ఈ క్రింది ఇవ్వబడిన చిత్రంతో అతను/ఆమె ఏమి చేయగలడో అడగండి. ఉదాహరణకు ఈ కింది కృత్యాలు చేయవచ్చు.<br>• చిత్రంలో ఇవ్వబడిన వస్తువులను లెక్కించండి.<br>• ఈ వస్తువుల ఉపయోగాలు<br>• వారు ఆడుకొనుటకు ఉపయోగించే వస్తువులను గుర్తించండి.<br>• నీ ఇంటిలో ఏదైనా క్రీడా వస్తువులు ఉన్నాయో, లేదో తెలుసుకోండి<br><br>• మీరు వాటిని ఉపయోగిస్తున్నారా! లేకపోతే వాటిని తీసి ఆడండి లేక ఉపయోగించండి.<br>• వేర్వేరు ఆటలకు సంబంధించిన తమ స్నేహితులతో బడిలో కలిసి ఆడుకున్న ఆటలకు సంబంధించిన అంశాలను గీయమని విద్యార్థులను అడగండి. |